ఆదివారం
గత వారం పత్రికల్లో వచ్చిన వ్యాసాల్లో
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
13-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 313, పేజీలు : 16 వెల : 6.50

## పాక్‌సైనిక స్థావరంపై ఆత్మాహుతి దాడి: 23 మంది మృతి
5లో

## సిఇసి, ఇసిల పోదాలు యథాతథం

# ఫైబర్‌నెట్ కేసు చంద్రబాబు బెయిల్ పిటిషన్ విచారణ జనవరి 17కు వాయిదా



**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో నిందితునిగా ఉన్న ఏపీ విపక్షనేత ముందస్తు బెయిల్ పిటిషన్‌ను భారత అత్యున్నత న్యాయస్దానం(సుప్రీంకోర్టు) ధర్మాసనం మంగళవారం విచారించింది. అనంతర తదుపరి విచారణను జనవరి17కు వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి చంద్రబాబు ఎటువంటి వ్యాఖ్యలు చేయకూడదని మరో పర్యాయం ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశాలకు విరుద్దంగా చంద్రబాబు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఐడీ తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్ళారు. అయితే నిబంధనలకు విరుద్దంగా ప్రెస్‌మీట్‌లు పెట్టి సీఐడీ అధికారులు చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన తరపు న్యాయవాదులు ధర్మాసనానికి తెలిపారు. ఈ విషయంలో చంద్రబాబు,సిఐడీ సమన్వ యంతో వ్యవహరించాలన్నారు. సీఐడీకుడా పరిధులు నిర్దేశించుకోవాలన్నారు. చంద్రబాబు గతంలో ఇచ్చిన కోర్టు ఉత్తర్వులు పాటించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరు పక్షాలు ఈకేసులో పూర్తి సమన్వయంతో ఉండటం మంచిదన్నారు. ≫2

## ఐఆర్‌ఆర్ కేసుపై నేడు విచారణ
2లో

# రాష్ట్రంలో మరో 5 వైద్య కళాశాలలు

## వైద్యవిద్య అభివృద్ధికి రూ.8,480 కోట్లు
## అందుబాటులోకి 2,550 ఎంబిబిఎస్ సీట్లు
## అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల ఆధునీకరణ: సిఎం జగన్



**విజయవాడ డిసెంబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్యవిద్యారంగ అభివృద్ధికి రూ. 8,480 కోట్లు వ్యయం చేస్తోందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. జిల్లాకు ఒక కొత్త వైద్యకళాశాల చొప్పున ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. వైద్య విద్యకు సంబందించి ఆయన ఉన్నత స్దాయి అధికార యంత్రాంగానికి పలు ప్రాధాన్యతంశాలపై వివరణాత్మక ఆదేశాలు ఇచ్చారు. నూతనంగా ఏర్పాటయ్యే కళాశాలల ద్వారా రాష్ట్రంలో వైద్యవిద్యలో 2,550 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వస్తాయి. నిర్దేశించుకున్న మొత్తం 17 వైద్యకళాశాలల్లో ఇప్పటికి అయిదు కళాశాలల నిర్మాణం పూర్తి చేసుకుని, ఈ విద్యా సంవత్సరం అంటే 2023-24 నుంచి అయిదు మెడికల్ కాలేజీల్లో బోధన ఆరంభమైంది. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో 2024-25 విద్యాసంవత్సరం నుంచి మరో 850 వైద్యసీట్లును అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకోవాలి. నూతన వైద్యకళాశాల ద్వారా ఇప్పటికి 750 ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందుబాటులోకి తీసుకుని రావడం మనకు కీలక లక్ష్యం. మన విద్యార్ధులకు వైద్యవిద్యావకాశాలు పెంచేలా ఏకంగా 17 కళాశాలలను అందుబాటులోకి తీసుకుని రావడం సాహసమే అవుతుంది. అయినా ఈ విషయంలో మన అడుగులు ముందుకు పడతాయని సీఎం జగన్ అధికారులకు ఇచ్చిన ఆదేశాల్లో వివరించారు. ఈ విద్యాసంవత్సరం అయిదు చోట్ల వైద్యవిధాన పరిషత్ ఆస్పత్రులను బోధనాస్పత్రులుగా మార్చడంతో పాటుగా పాడేరు. పులివెందుల, ఆదోని, మార్కాపురం, మదనపల్లె వైద్య కళాశాలలు అందుబాటులోకి వస్తాయి. ప్రతి వైద్యకళాశాలకు 222, బోధనాస్పత్రికి 484 చొప్పున 3530పోస్టులను మంజూరు చేసారు. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి కావొచ్చింది. వసతుల కల్పనను జరుగుతోంది. నూతనంగా రానున్న వైద్య కళాశాల ఒక్కింటిలో 150 చొప్పున 750 సీట్ల కోసం నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)కు దరఖాస్తు చేసినట్లు సీఎం జగన్ తెలిపారు. మనం వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించే ఐదు కొత్త కళాశాలలకు సంబంధించి అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఇప్పటికే ఐదు చోట్ల అసిస్టెంట్, అసోషియేట్ ప్రొపెసర్, ప్రొపెసర్లు, ఇతర పోస్టులభర్తీ ప్రక్రియ చేపట్టామన్నారు. కళాశాలలు, బోధనాస్పత్రుల్లో ఎన్ఎంసీ నిబంధనల కనుగుణంగా ఏపీఎంఎస్ఐడీసీ వనరులు సమకురుస్తోతంది. ఇదే సమయంలో అనంతపురం వైద్యకళాశాలలో 50, నెల్లూరు, శ్రీకాకుళం వైద్య కళాశాలల్లో ఒక్కో చోట 25 చొప్పున ఎంబీబీఎస్ సీట్ల పెంపునకు దరఖాస్తుచేసినట్లు వివరించారు. ప్రస్తుతం అనంతపురంలో ≫2

# ప్రతి రైతును ఆదుకుంటాం

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల మిచౌంగ్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారికి సకాలంలో పంటనష్ట పరిహారాన్ని అందిస్తామన్నారు. వచ్చే సంక్రాంతి నాటికి రైతులకు ఇన్‌పుట్ సబ్సీడి ఇస్తామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో దెబ్బతిన్న పంటల ఎన్యూమరేషన్ జరుగుతుందన్నారు. ఈ నెల 18వరకు ఈ నెల 26వ తేదీన అవి పరిశీలించి జిల్లా కలెక్టర్లు తుది జాబితా ప్రకటిస్తారని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో ఇటీవల తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలు, రంగుమారిన ధాన్యం కొనుగోలుపై సీఎం జగన్ సమీక్షను నిర్వహించారు. మంత్రి జోగి రమేష్, కృష్ణా జిల్లా ఎంఎల్ఏలు కొడాలి వెంకటేశ్వరరర రావు(నాని), పేర్ని వెంకట్రామయ్య(నాని), వల్లభనేని వంశీ, సింహాద్రి రమేష్, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన తుఫాను వలన కలిగిన పంట నష్టం గురించి మాగాణి, మిర్చి, పత్తి వంటి వాణి జ్యపంటలకు కలిగిన నష్టాన్ని వివరించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ ఈ విషయంలో రైతులెవ్వరు ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. ప్రభుత్వం వారిని అన్ని విధాలుగా ఆదుకుంటుందన్న భరోసాను ప్రజాప్రతినిధులు నేరుగా వారి వద్దకు వెళ్లి కల్పించాలన్నారు. ప్రతి గింజను కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం కొనుగోలు



మంగళవారం కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఎంఎల్ఏలతో పంటనష్టంపై సమీక్షిస్తున్న సిఎం జగన్

## ధాన్యం కొనుగోళ్లు సరళతరం
## బాధిత రైతులకు సంక్రాంతిలోగా పరిహారం
## సమీక్షలో సిఎం జగన్

ఈ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఈ నెల19 నుంచి 22 వరకు సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల్లో జాబితాలు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ నెల 23నుంచి 25 వరకు రైతులు జాబితాలను నరిశీలించి సవరణలను, అభ్యంతరాలను అధికారులకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ సి, హారికిరణ్, పౌరసరఫరాలశాఖ ఎండీ వీరపాండియ్యన్, కమిషనర్ అరుణ్‌కుమార్, సంబంధిత శాఖల ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వారంతా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో చేస్తుందన్నారు. ఈ విషయాన్ని రైతులకు చెప్పండన్నారు. ధాన్యం కొనుగోఒలు విషయంలో పూర్తి లిబరల్‌గా ఉండాలన్నారు. కొన్ని నిబంధనలను సడలించి రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపే బాధ్యతను ≫2



## గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తికి జైలు
## కోర్టు ధిక్కార కేసు

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు మున్సిపల్ కమీషనర్ కీర్తికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జైలు శిక్ష విధించింది. కార్పోరేషన్ పరిధిలోని యడవల్లి వారి సత్రాన్ని అక్రమంగా ఆక్రమించుకొని ఎటువంటి లీజ్ చెల్లించకుండా స్కూల్‌ను నడుపుతున్నారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు పిటిషనర్‌లకు రూ. 25లక్షలు చెల్లించాలని మున్సిపల్ కమిషనరేట్‌ను ఆదేశించింది. ఈ ఆదేశాలను అమలు చేయడంలో గుంటూరు నగరపాలక సంస్థ తగిన రీతిలో స్పందించలేదని పిటిషనర్ ≫2

# రాష్ట్ర ప్రజలు మార్పునకు సిద్ధంగా ఉన్నారు..
## శ్రీపెరంబదూర్‌లో చంద్రబాబు

**అమరావతి,డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మంగళవారం రాత్రి శ్రీపెరంబదూర్ లోనిశ్రీరామానుజార్ ఆలయాన్ని సందర్శించి ళనాడులో తనకు లభించిన ఘన స్వాగతంపై చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. తాను కష్టంలో ఉన్న సమయంలో ప్రజలు ఇచ్చిన మద్దతు మర్చిపోలేను అనిపేర్కొనానరు.



మంగళవారం రాత్రి శ్రీపెరంబదూర్ శ్రీరామానుజార్ ఆలయాన్ని సందర్శించిన చంద్రబాబుకు జ్ఞాపిక అందజేసిన చిత్రం

ప్రత్యేకపూజలు చేశారు. సమానత్వంకోసం పాటుపడిన శ్రీరామానుజులవరి జన్మస్థలానికి రావటం తన అదృష్టం అని అన్నారు. అందరికీ మంచి జరగాలని తాను ప్రార్థించినట్టు తెలిపారు. తమి ధర్మాన్ని రక్షించుకునేందుకు తెలుగుజాతి కోసం ముందుండి పనిచేస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. ఎపి ప్రజలు మార్పు తేవాలనే విషయంలో స్పష్టతతో ఉన్నారని, 5యేళ్ల ≫2



మంగళవారం అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర కరవు బృందం

# పంటనష్టం ఎంతెంత?
## అనంతపురంలో కేంద్ర కరవు బృందం పర్యటన
## మూడు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి
## పంకజ్ యాదవ్ నేతృత్వంలో పరిశీలన

**అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో :** కేంద్ర కరువు బృందం మంగళవారం ఉమ్మడి అనంతపురంజిల్లాలో పర్యటించింది. పంకజ్ యాదవ్ నేతృత్వంలో కేంద్ర కరువు బృందం మంగళవారం ఉదయం అనంతపురంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమైంది. పలు రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నేతలతో సూచనలు సలహాలు స్వీకరించింది. కేంద్ర కరువు బృంద కరువు పరిస్థితులపై జిల్లా కలెక్టర్ గౌతమి ఆధ్వర్యంలో అధికారులు బృందంతో వివరాలు తెలుసుకుంది. మధ్యాహ్నం తర్వాత ఒక బృందం గుత్తి, పామిడి మండలాల్లో పంట పొలాలు చూడడంతోపాటు రైతులతో మాట్లాడింది. మరో కేంద్ర బృందం అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటించింది. రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట 75 వీరాపురం గ్రామాల పొలాల్లో మంగళవారం సాయంత్రం కరువు పరిస్థితులను పరిశీలించేందుకు కేంద్ర బృందంసభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటిం ≫2

# 3 నెలలు ఆగండి..టిడిపి వస్తుంది
## మీకు అండగా ఉంటాం: యువగళం పాదయాత్రలో మహిళలతో లోకేష్ ముఖాముఖి



మంగళవారం చినదొడ్డిగల్లులో జరిగిన సభలో మహిళలతో ముఖాముఖి మాట్లాడుతున్న లోకేష్

**నక్కపల్లి,డిసెంబర్12,ప్రభాతవార్త:** మూడు నెలలు ఓపిక పడితే మహిళల కన్నీరు తుడిచే ప్రభుత్వం, ఆదుకునే ప్రభుత్వం, మనందరి ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని, అప్పటి వరకు ఓపిక పట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ మహిళలకు పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మద్యాహ్నం చినదొడ్డిగల్లు వద్ద టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా సమావేశంలో మాట్లాడుతూ, మహిళలను గౌరవ వించే ఏకైక ప్రభుత్వం చంద్రబాబు పని చేసినప్పుడని, వారికోసం ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలను ప్రవేశపెట్టారని, వంట చేసుకునే టప్పుడు ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశ్యంతో గ్యాస్ కనెక్షన్‌లు ఆనాడు అందించిన ఘనత చంద్రబాబుకే దక్కిందని, ప్రస్తుత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని, సంపూర్ణ మద్యపాన నిషేదం అన్నారు. 45 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్ అన్నారు. ఏదీ సాధ్యం కాలేదని, సైకో జగన్ చెప్పింది చేయడని, మద్యం షాపులు అడుగడుగుకి ఏర్పాటుచేశారని, ఆ కల్తీమద్యం తాగి ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారని విమర్శించారు. ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మఒడి వర్తిస్తుందని చెప్పి అమలులోకి వచ్చేసరికి కట్ చేశారని, సుమారు 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దుచేసిన ఘనత జగన్‌కే దక్కిందని, కరెంటు ఛార్జీలు పెంచారు. నిత్యవసర ధరలు పెంచారు, ఈ పరిస్థితుల్లో మీరు ఎంత నలిగిపోతున్నారో గమనించామని, మీ కష్టాలను టీడీపీ, జనసేన చూసిందని, మీ కష్టాల తీర్చి కన్నీళ్లను తుడిచే బాధ్యత తీసుకుంటామని, నిత్యావసర వస్తువులు అదుపులోకి తీసు కువస్తామని, పెట్రోల్, డీజిల్ సబ్సిడీ వర్తించే విధంగా ప్రయ త్నిస్తామని అన్నారు. టీడీపీ -జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే 100 రోజుల్లో సంవత్సరానికి మహిళలకు 1800 అందజేస్తామని, ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు ఇస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం కల్పిస్తామని, అమ్మఒడి ద్వారా ఎంత మంది పిల్లలుంటే అంతమందికి వర్తించే విధంగా ప్రయత్నిస్తామని అన్నారు. మాయమాటలు చెప్పే వారిని నమ్మవద్దని, మనమే కాదు సైకో జగన్ తల్లిని, చెల్లినే నమ్మలేదని, అంటే ఎటువంటి వ్యక్తో అర్థంచేసుకోవాలని అన్నారు. రాజకీయాల్లోకి మా తల్లి ఏనాడు రాలేదని, ప్రమాణ స్వీకారాల్లోకి తప్ప, ఎక్కడా కనపించలేదని, అటువంటిది సైకోజగన్ శాసనసభ సాక్షిగా నా తల్లిని, నా భార్యను అవమానించారని, రానున్న కాలంలో ఇటువంటి వ్యక్తులకు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజల కోసం పోరాడే వ్యక్తులను జైలుకు పంపడానికి కుట్రలు చేశా రని 53రోజులు జైలోపెట్టి ఆనందం పొందాడే తప్ప, ఏమీ పీకలేకపోయారన్నారు. మహిళల పట్ల గౌరవంలేని వైకాపా నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ≫2

## 15న కేబినెట్ సమావేశం
2లో



## రాజస్థాన్ కొత్త సిఎంగా భజన్‌లాల్ శర్మ
## డిప్యూటీలుగా దియాకుమారి, ప్రేమ్‌చంద్ బైర్వా

**జైపూర్,డిసెంబరు 12:** హిందీ బెల్ట్‌లో భారతీయ జనతాపార్టీ కొత్తముఖాలను దించుతోంది. ఉన్నతస్థాయి పదవుల్లో బిజెపిలోని కొత్తముఖాలను దించడంద్వారా ప్రయోగాలు చేస్తోందనే చెప్పాలి. రాజస్థాన్‌లో కూడా అదే జరిగింది. కొత్తముఖ్యమంత్రిగా మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన భజన్ లాల్ శర్మను ఎంపిక చేసింది. సంగ్నేర్ నుంచి ఎన్నికయిన భజన్‌లాల్ శర్మకు భరత్‌పూర్ నియోజకవర్గ టికెట్ ఇవ్వడానికి తొలుత నిరాకరించింది. ఉన్నతస్థాయి వర్గాల నేతలకు ఈ నియోజకవర్గంలో ఎన్నికవడం కష్టంగా భావించిన బిజెపి హైకమాండ్ ఈసారి సంగ్నేర్ నుంచి నిలిపింది. ఛత్తీస్‌ఘర్ కొత్త ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ కూడా రాష్ట్ర బిజెపిచీఫ్ గాను, కేంద్ర సహాయమంత్రిగాను, బిజెపి జాతీయ కమిటీ సభ్యుడిగాను ఎన్నికయ్యారు. ఆయన్ను సీఎంగా ఎంపికచేసారు. అలాగే మధ్యప్రదేశ్‌లో సీఎంగా ఎంపికచేసిన వ్యక్తి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేబినెట్‌లో ≫2

13-12Pg2exHMNWJQEo/p:Layout 1 1/1/02 7:43 AM Page 1





మంగళవారం పార్లమెంటు వద్ద సహచర ఎంపీలతో రాహుల్ గాంధీ

## పంటనష్టం ఎంతెంత?

≫ చారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ పంకజ్ యాదవ్ నేతృత్వంలోని పది మందితో కూడిన ఈ బృందం జిల్లాలోని పలు ప్రాంతాలలో మూడు బృందాలుగా విడిపోయి నేరుగా రైతలతో మాట్లాడి ఆముదము, కంది, ఉలవ వేరుశనగ పంటల సాగు, దిగుబడి తదితర అంశాలపై ముఖాముఃగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ పర్యటనలో రెండో బృందం ప్రతి నిధులు పి.దేవేంద్రరావు, డా.ప్రదీప్ కుమార్, అంజుబసేరా కళ్యాణదుర్గం అలాగే రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండల 75 వీరాపురం గ్రామ రైతులతో మాట్లాడుతూ.. వ్యవసాయ పంటలపై ఆరా తీశారు. అనంతరం ఆయా ప్రాంతాలలో అధికారుల ద్వారా కరువు పరిస్థితులకు సంబంధించిన సమగ్ర విషయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో భారీ వర్షాల కారణంగా ఈ ప్రాంతాలలో సంభవించిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందం పర్యటించింది. అలాగే పశు సంరక్షణ, ఉపాధి కూలీల పనులు పంట సాగు పరిస్థితులు తదితర విషయాలకు స్థానిక అధికారులతోపాటు రైతులతో నేరుగా ఈ బృందం సభ్యులు మాట్లాడుతూ పంట నష్టానికి జరిగిన కారణాలను సంబంధితి రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటి వరకు వందల హెక్టార్లలో వర్షాభావ పరిస్థితుల ద్వారా పంట దిగుబడి తగ్గిందని రైతులు, వ్యవసాక శాఖ అధికారులు పరిశృలన బృందానికి తెలిపారు. కళ్యాణదుర్గం మండలంలోని లక్ష్మికాంతమ్మ అనే మహిళా, ఎర్రిస్వామి అనే రైతుల పొలం సర్వే నెంబర్ 476లో మూడు ఎకరాల్లో వేసిన కంది పంట వివరాలను కరువు బృందం సభ్యులు వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 3 ఏళ్లగా కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు కరువు బృందం సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ ్యయగా సరైన వర్షాలు పడకపోవడంతో పంటసాగుకు చాలా నష్టం వచ్చిందని కుటుంబ పోషణ భారమైందని రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వాల ద్వారా తమను ఆదుకోవాలని విజ ఒప్తి చేశారు. అనంతరం అక్కడే మరో మూడు ఎకరాల్లో ఉన్న ఉలవపంటను క్షేత్రస్థాయి బృం దం పరిశీలించి, అలాగే కరువుపై వివిధ అంశాల గురించి ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను పరిశృలన బృందం తిలకించింది. ఈ సంద ర్భంగా చాకరి గ్రామాన్ని చెందిన బసవరాజు, మ హిళా రైతు వన్నూరమ్మ, మదిగల్లు గ్రామానికి చెందిన రైతు వన్నూరుస్వామి, రైతు యోగేష్ కుమార్ తదితరులు బృంద సభ్యులతో మాట్లా డుతూ వేలాది రూపాయలు పంట పెట్టుబడి పెట్టినప్పటికీ పంట చేతికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసి ఇంట్లో ఉన్న నగలు తదితర వాటిని పంట దిగుబడి కోసం అమ్మి పంట రాలేకపోయినందున అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. అనంతరం బృందం ప్రతినిధి పి.దేవేంద్రరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇటీవల జరిగిన వర్షాల వల్ల కరువు మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో తమ బృందం క్షేత్రస్థాయి పర్యట నకు వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆయా మండలాల్లో రైతులకు సంబంధించిన నష్టాలను తెలుసుకొని వాస్తవ విషయాలను గుర్తించి రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వాలకు నివేదికను సమర్పించడం జరుగు తుందని తెలిపారు.

## రాష్ట్రంలో మరో 5 వైద్య కళాశాలలు

≫ 150, శ్రీకాకుళంలో 175,నెల్లూరులో 175 సీట్లున్నాయి.ఒక్కో చోట 200 ఎంబీబీఎస్ సీట్లకు అనుగుణంగా బోధనాస్పత్రుల్లో పడకలు,వైద్యులు,సిబ్బంది ఇతర వనరులున్నాయి. దీంతో 200సీట్లుకు అనుగుణంగా బోధనాస్పత్రుల్లో పడకలు,వైదు ్యలు,సిబ్బంది ఇతర వనరులన్నాయి.దీంతో 200 సీట్లును ఒక్కో కళాశాలల్లో ఉండే విధంగా ఎన్ఎంసీకి దరఖాస్తు చేసాం,నూతన వైద్య కళాశాలతో పాటు, అనంతపురం,శ్రీకాకుళం,నెల్లూరు,నెల్లూరు కళాశాలల్లో ఎన్ఎంసీ బృందం త్వరలో ఇన్‌స్పెక్షన్‌కు రానుంది.వైద్యసేవలు,వ్యాధుల నియంత్రణ విషయంలో వైద్యాధికారులు,సహాయక సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారుతిరుపతి తరహాలోనే చిన్న పిల్లల కోసం అత్యాధునిక ఆస్పత్రిని విజయవాడ- గుంటూరు, విశాఖపట్టణంలోఏర్పాటు చేయాలన్నారు. ప్రకాశం జిల్లాలో కుడా కిడ్ని రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సాఆర్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు.ఆరోగ్యశ్రీలో వైద్యం చేయించుకున్న రోగికి,వైద్యులు సూచించినంత కాలం రోజుకు రూ.225 చొప్పున,నెలకు రూ.అయిదు వేలు గరిష్టంగా ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు.గతంలో ఎవ్వ రికైనా చేయి విరిగితే భయం ఉండేదన్నారు. ఇప్పుడా భయం లేదన్నారు.జగనన్న మాతో ఉన్నాడు, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరాలో సాయం అందు తుందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందన్నారు. తొమ్మిది రకాల దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారికి నెలకు రూ.మూడు నుంచి రూ.10వేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. కుష్టు రోగులకు నెలకు రూ.మూడు వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. బోదకాలు, పక్షవాతం, గుండె ఆపరేషన్, కిడ్ని మార్పిడి, తలసేమియా,డయాలసిస్ రోగులు, హీమోఫీలియా బాధితులకు నెలకు రూ.అయిదు వేలనుంచి రూ.10వేలు ఫించను వాలంటీర్ల ద్వారా పంపిస్తున్నామన్నామని తెలిపారు. ఇక రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యసే వలు మెరుగుపరుస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సీఎం జగన్ అన్నారు.అవి నాసిరకంగా ఉండేవన్నారు,అప్పట్లో 230 రకాల మందులు నాసి రకానికి ఉండేవన్నారు.అయితే గుడ్ మానుఫాక్చరింగ్ ప్రాక్టీస్ ప్రపంచఆరోగ్యసంస్థ ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందుబాటులో ఉంచామన్నారు.నాకేకాదు,ప్రధాని స్థానంలో ఉన్నవారు సైతం ప్రభుత్వాస్పత్రికివస్తే మంచి మందులు దొరుకుతాయని గర్వంగా చెబుతానన్నారు.

## గుంటూరు మున్సిపల్ కమిషనర్ కీర్తికి జైలు

≫ ఇటీవల ఆరోపించారు.ఈ క్రమంలో మున్సిపల్ కమీషనర్ న్యాయస్ధానం ఆదేశాలను పాటించడం లేదంటూ పిటిషనర్ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా పిటిషనర్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ వ్యాజ్యంపై ఏపీ హైకోర్టు విచారణను చేపట్టింది. న్యాయస్దానం గతంలో ఇచ్చిన తీర్పును అమలు చేయకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేసింది. ఈ అంశంపై ఏపీ హైకోర్టు మంగళవారం విచారణ ముగించింది, మున్సిపల్ కమిషనర్ కీర్తి కోర్టును ధిక్కరించినట్లు అభిప్రాయపడింది.ఆమెకు ఒక నెల రోజుల జైలు శిక్ష, రూ.రెండు వేల జరిమానా విధించింది.ఆమె వచ్చే ఏడాది జనవరి2న ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ వద్ద లొంగిపోవాలని ఆదేశించింది. ఈ తీర్పుపై హైకోర్టును గుంటూరు మున్సి పల్ కమిషనర్ కీర్తి తరపున ప్రభుత్వ న్యాయవాదులు పునఃపరిశీలించనున్నట్లు సమాచారం.

## ప్రతి రైతును ఆదుకుంటాం

≫ అధికారులు తీసుకుంటారన్నారు.రైతు భరోసా కేంద్రాల వారిగా ఈ కొనుగోళ్ళు జరుగుతాయన్నారు.ఏ రైతుకు నష్టం జరుగదన్నారు.వారికి సంతృప్త స్ధాయిలో పంట సబ్సీడీతో పాటు,అవసరమైన అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు, మొత్తం అన్ని జిల్లాల్లోను దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించే దిశలో అధికారులను ఆదేశించామన్నారు.వర్షాల్లో ఇతరత్రా దెబ్బతిన్న కుటుంబాలకు ఇప్పటికే అధికార యంత్రాంగం ప్రభుత్వపరమైన సహాయం అందించిందన్నారు. నిత్యావసర సరుకులను,బియ్యం అందించిందన్నారు.రైతులకు ప్రభుత్వం ఎటువంటి పరిస్ధితుల్లోనైనా అండగా ఉంటుందన్నారు.మన ప్రభుత్వం మన ఆర్ధిక వ్యవస్ధకు అత్యంత ప్రధాన అదరవుగా వ్యవసాయాన్ని భావిస్తోందని సీఎం జగన్ వివరించారు.



మంగళవారం లక్నోలో ట్రిబుల్ ఐటి స్నాతకోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము, సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

## 15న కేబినెట్ సమావేశం

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాష్ట్ర మంత్రిమండలి సమావేశం ఈ నెల 15వ తేదిన జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర కెఎస్ జవహర్‌రెడ్డి ప్రకటించారు. మంత్రి మండలి సమావేశం వాస్తవానికి బుధవారం ఈ నెల 14న జరుగాలి ్స ఉంది.అయితే ఈ నెల15వ తేదికి వాయిదాపడింది.ఈ క్రమంలో అన్ని ప్రభుత్వశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు మంత్రివర్గ సమావేశంలో ఉంచే ప్రతిపాదనలను ఈ నెల 13వ తేది సాయంత్రం నాలుగు గంటల్లోపు సమర్పించాల్సి ఉంది.జరుగబోయే మంత్రివర్గ సమావేశంలో ప్రభుత్వం కొత్తగా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారాంశంపై మరో కార్యక్రమాన్ని ఈ సమావేశంలో సీఎం జగన్మోహనరెడ్డి అమలులోకి తీసుకుని వచ్చే అంశాన్ని ప్రస్తావించి తేది ఖరారు చేస్తారంటున్నారు.ఏపీ సచివాలయంలోని మంత్రివర్గం బేటీ జరిగే చాంబర్‌లోనే సీఎం జగన్ అధ్ యక్షతన క్యాబినేట్ జరుగుతుంది

## జనవరి17కు వాయిదా

≫ న్యాయస్దానాన్ని గౌరవించాల్సి న బాధ్యతను గుర్తించాలని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఏ అంశాన్ని వివాదం చేయ వద్దని ఉభయపక్షాలకు సూచించింది.చంద్రబాబు ప్రభుత్వంపై ఆరోపణలు చేసి ఉంటే ఆ రికార్డులు న్యాయస్దానానికి సమర్పించాలని సీఐడీ తరపు న్యాయవాదిని ఆదేశించింది. చంద్రబాబు సు ప్రీంలో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెలువరించిన తరువాతనే బెయిల్ పిటిషన్‌పై విచారిస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది.చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీరు ్పను సుప్రీం కోర్టు రిజర్వు చేసింది.

## ఐఆర్ఆర్ కేసుపై నేడు విచారణ

**విజయవాడ, డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై విచారణను ఈ నెల13కు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది,మంగళవారం విచారణ చేపట్టింది.ఈ విచారణ సందర్భంగా ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో పలు అక్రమాలు జరిగాయని సీఐడీ తరపున వ్యాధించిన అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ హైకోర్టుకు తెలిపారు.ఈ కేసులో క్విడ్‌ప్రోకో జరిగిందనటానికి స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. భారీ స్ధాయిలో ముడుపులు చేతులు మారాయని ఏజీ శ్రీరామ్ తెలిపారు.సీఐడీ తరపున వాదనలు విన్న అనంతరం హైకోర్టు ధర్మాసనం తదుపరి విచారణ రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.ఐఆర్ఆర్ కేసులో స్వలాభం కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు,మాజీ పురపాలక శాఖా మంత్రి పి.నారాయణలతో సహా పలువురు నిందితులుగా ఉన్నారు.ఉండవల్లి కట్టపై లింగమనేని రమేష్ ఐఆర్ఆర్‌లో లబ్ది చేకూర్చినందున చంద్రబాబుకు తన అతిధి గృహాన్ని ఉచితంగా అందించారని సీఐడీ అభియోగం.ఈ ఇంట్లోచంద్రబాబు అద్దెకు ఉంటున్నట్లు నమ్మించేప్రయత్నాలు చేసారనే విమర్శలున్నాయి.

| SINGAM KUIL GREEN TUESDAY<br>DrawDate on:12/12/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:217 | DAY - KUIL SERIES Dr No:217 |
| 1st Prize Rs.100000/- 354624 | 1st Prize Rs.100000/- 189769 |
| 2nd Prize Rs.7000/- 12286 | 2nd Prize Rs.7000/- 32798 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17481 20066 28167 28893 34975 | 01983 12932 19341 33094 43758 |
| 39590 45356 47334 55143 83615 | 50214 65158 83884 90180 97424 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0600 0646 2725 3330 7176 7766 7769 | 1916 2163 2709 3459 4309 4688 4870 |
| 8163 8657 9051 | 8318 8522 9632 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0242 0408 1226 1317 4659 4706 5379 | 0265 1634 2827 3525 3596 4748 5567 |
| 6137 7902 9840 | 7797 9529 9563 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1372 2915 4545 5876 7490 8530 | 0373 1959 3099 4756 6557 7713 9230 |
| 0004 1444 2977 4640 6044 7663 8761 | 0443 1998 3168 4801 6645 7824 9279 |
| 0005 1565 3231 4652 6143 7684 8823 | 0454 2125 3171 4814 6660 7954 9390 |
| 0046 1569 3276 4654 6228 7930 8851 | 0558 2126 3252 4936 6717 8009 9449 |
| 0279 1618 3484 4711 6269 8011 9002 | 0890 2177 3425 5219 6827 8018 9474 |
| 0286 1672 3555 4783 6459 8062 9130 | 1011 2191 3458 5301 6928 8219 9475 |
| 0492 1701 3753 4904 6772 8064 9133 | 1043 2222 3863 5579 7023 8222 9519 |
| 0667 1964 4025 4937 6892 8156 9597 | 1394 2278 4026 5623 7094 8258 9646 |
| 0811 2002 4073 5316 6902 8224 9891 | 1414 2433 4059 5754 7250 8287 9651 |
| 0843 2073 4076 5317 7054 8335 9935 | 1505 2509 4087 5873 7321 8341 9874 |
| 0874 2356 4251 5417 7104 8339 | 1533 2697 4173 5996 7356 8470 |
| 0937 2452 4275 5479 7120 8417 | 1672 2726 4195 6106 7544 8682 |
| 0956 2612 4327 5674 7142 8422 | 1727 2775 4214 6252 7545 8941 |
| 1116 2786 4411 5770 7275 8462 | 1748 2995 4332 6452 7572 9076 |
| 1155 2839 4445 5793 7365 8515 | 1886 3043 4679 6523 7668 9092 |

| ROSA DEAR SUPER TUESDAY<br>DrawDate on:12/12/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:217 | DAY - DEAR SERIES Dr No:217 |
| 1st Prize Rs.100000/- 735872 | 1st Prize Rs.100000/- 487449 |
| 2nd Prize Rs.7000/- 24588 | 2nd Prize Rs.7000/- 40634 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05219 14067 15591 19666 20398 | 05505 32740 36395 42066 45288 |
| 23579 33113 38446 46157 89573 | 45565 58465 71187 80175 98279 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0674 3295 3915 4979 5381 6831 7281 | 2214 2449 3026 3573 4655 6244 7048 |
| 7327 8145 9410 | 9688 9693 9962 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0447 2155 2222 2581 2952 4318 5744 | 0194 2207 4153 4701 5631 6357 7804 |
| 6971 9369 9697 | 7825 8350 9352 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0068 1386 3030 4440 5866 6999 9027 | 0206 1659 3241 4611 6157 7840 9119 |
| 0154 1411 3068 4481 5901 7073 9067 | 0224 1702 3273 4727 6295 7960 9172 |
| 0427 2008 3090 4518 6066 7357 9219 | 0231 1848 3282 4750 6394 8150 9394 |
| 0518 2072 3336 4797 6089 7812 9235 | 0498 1904 3319 4768 6591 8208 9395 |
| 0521 2139 3389 4812 6145 7829 9382 | 0564 2035 3327 4853 6922 8299 9440 |
| 0524 2175 3514 4848 6514 7892 9392 | 0649 2175 3371 4951 6929 8343 9516 |
| 0540 2270 3942 4907 6519 8266 9646 | 0714 2345 3415 5098 7037 8471 9647 |
| 0636 2319 3943 5148 6564 8344 9790 | 0889 2360 3763 5121 7218 8545 9764 |
| 0709 2479 4042 5165 6678 8346 9819 | 0954 2363 3948 5293 7253 8674 9853 |
| 0862 2531 4093 5168 6682 8502 9841 | 0994 2571 3985 5446 7447 8790 9884 |
| 0932 2644 4102 5346 6741 8506 | 1009 2631 4141 5457 7508 8989 |
| 1090 2832 4246 5517 6810 8664 | 1363 2781 4298 5460 7659 9026 |
| 1231 2846 4294 5522 6921 8833 | 1388 2912 4380 5491 7724 9099 |
| 1311 2981 4319 5576 6965 8969 | 1391 2996 4435 5538 7766 9104 |
| 1375 2994 4413 5659 6982 9005 | 1618 3076 4509 5722 7787 9109 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY<br>DrawDate on:12/12/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:217 | DAY - VAIRAM SERIES Dr No:76 |
| 1st Prize Rs.100000/- 836382 | 1st Prize Rs.50000/- 638380 |
| 2nd Prize Rs.7000/- 17875 | 2nd Prize Rs.7000/- 39617 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07574 14119 18467 33401 44742 | 19944 46327 47400 49885 79609 |
| 50909 66496 67041 69975 87558 | 85419 85913 89703 89964 91625 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0255 0990 1239 2563 2876 2961 4457 | 2826 4828 5568 5579 5784 5786 6579 |
| 5984 7550 9367 | 9227 9457 9631 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1212 1800 2638 3636 7154 8434 8463 | 1608 1991 3799 3912 4025 4296 4981 |
| 9012 9911 9943 | 5022 7791 9985 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 2084 2750 4528 5742 6922 8433 | 0061 1273 2368 4424 6134 7466 9019 |
| 0164 2087 2772 4588 5766 7004 8543 | 0281 1320 2485 4494 6154 7596 9197 |
| 0224 2130 2831 4751 5772 7181 8689 | 0412 1370 2586 4558 6231 7628 9225 |
| 0725 2155 2914 4752 5851 7366 8724 | 0482 1497 2595 4921 6283 7667 9291 |
| 0861 2218 2969 4774 5901 7392 9044 | 0564 1710 2883 4945 6479 7697 9307 |
| 0875 2361 3245 4832 6139 7415 9450 | 0665 1749 3087 5073 6523 7726 9456 |
| 1100 2430 3533 4916 6177 7424 9495 | 0780 1875 3132 5210 6568 7776 9835 |
| 1218 2439 3662 4996 6256 7432 9595 | 0864 1922 3135 5283 6719 7932 9858 |
| 1242 2532 3666 5139 6272 7459 9657 | 1149 1977 3225 5298 6775 8059 9883 |
| 1385 2551 3870 5187 6401 7477 9757 | 1155 2008 3409 5438 6876 8251 9957 |
| 1517 2609 4124 5261 6479 7888 | 1201 2150 3450 5543 6900 8263 |
| 1639 2618 4195 5326 6556 7963 | 1220 2151 3721 5662 6962 8354 |
| 1683 2699 4394 5594 6680 8284 | 1239 2212 3766 5898 7192 8421 |
| 1910 2701 4420 5693 6767 8330 | 1257 2327 4024 6051 7368 8746 |
| 1962 2737 4485 5737 6896 8415 | 1261 2349 4259 6129 7401 8818 |

| NALLANERAM MANI CHANCE TUESDAY<br>DrawDate on:12/12/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:217 | DAY - MANI SERIES Dr No:76 |
| 1st Prize Rs.50000/- 225322 | 1st Prize Rs.50000/- 527623 |
| 2nd Prize Rs.7000/- 84352 | 2nd Prize Rs.7000/- 36454 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12458 13272 21572 64773 65249 | 17194 47045 54462 63231 71427 |
| 70400 72885 75632 81386 86492 | 74818 77555 84853 87290 92917 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3712 5031 6062 7236 7586 7801 8480 | 0927 1816 2422 2837 3069 3227 5757 |
| 8676 8836 9759 | 7541 9662 9826 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0027 0154 4039 4144 4329 4981 7245 | 0213 0351 1151 2037 3763 4482 5022 |
| 7544 7665 9224 | 5866 7116 9847 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1567 3188 4240 6044 7422 8785 | 0049 1263 2224 4152 5255 7301 9344 |
| 0073 1807 3245 4587 6114 7435 8810 | 0092 1412 2322 4237 5478 7409 9364 |
| 0084 1892 3313 4789 6141 7451 8833 | 0116 1631 2520 4290 5532 7429 9441 |
| 0086 1925 3434 4837 6363 7556 9013 | 0146 1648 2804 4433 5998 7864 9573 |
| 0221 2068 3632 4952 6400 7752 9364 | 0170 1695 2807 4498 6480 8062 9577 |
| 0276 2095 3753 5080 6606 7910 9386 | 0396 1746 2842 4579 6532 8136 9774 |
| 0421 2128 3777 5265 6676 7938 9444 | 0471 1867 2895 4647 6624 8232 9795 |
| 0425 2138 3921 5268 6763 8081 9571 | 0505 1898 3013 4676 6830 8272 9838 |
| 0599 2281 4007 5526 6815 8279 9582 | 0749 1921 3328 4686 6934 8478 9896 |
| 0676 2848 4018 5671 6816 8403 9963 | 0912 1943 3470 4752 7028 8841 9952 |
| 0916 2920 4023 5784 6828 8409 | 0924 1946 3490 4790 7075 8966 |
| 0994 3002 4050 5842 6917 8426 | 0985 1978 3557 4813 7101 9015 |
| 1207 3020 4071 5864 7161 8457 | 1028 2097 3948 5027 7243 9160 |
| 1450 3062 4138 5884 7255 8476 | 1101 2108 3952 5029 7244 9314 |
| 1458 3108 4196 5919 7342 8546 | 1234 2175 4098 5050 7273 9330 |

| KUMARAN VISHNU MOON TUESDAY<br>DrawDate on:12/12/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:217 | DAY - VISHNU SERIES Dr No:217 |
| 1st Prize Rs.50000/- 963528 | 1st Prize Rs.50000/- 548260 |
| 2nd Prize Rs.7000/- 42117 | 2nd Prize Rs.7000/- 36659 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11565 11872 28227 41771 56946 | 06960 15913 17446 19182 36400 |
| 57875 61647 73679 80937 88517 | 69344 79374 79962 82018 90363 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1456 1556 5814 8042 8068 8447 9140 | 1584 1668 2882 3556 4636 5370 5414 |
| 9442 9609 9724 | 5715 5736 7255 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0628 2235 3014 4391 4514 6562 7500 | 0956 1862 2578 2846 3382 4820 6110 |
| 7587 8485 9373 | 6131 6288 9022 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0132 1154 2382 3615 5540 7014 8703 | 0004 1850 3440 4618 5844 7886 9008 |
| 0146 1171 2406 3636 5646 7152 8770 | 0166 1867 3526 4624 5883 8033 9103 |
| 0218 1314 2416 3912 5990 7183 8785 | 0187 1911 3587 4648 6098 8087 9178 |
| 0225 1324 2677 3928 6236 7208 9136 | 0335 1916 3738 4688 6117 8099 9327 |
| 0234 1343 2787 4186 6336 7248 9317 | 0395 1968 3803 4695 6362 8121 9463 |
| 0319 1552 2918 4276 6340 7380 9600 | 0502 1973 3863 4699 6492 8158 9479 |
| 0370 1608 2935 4369 6481 7596 9644 | 0871 2244 4033 4700 6618 8161 9727 |
| 0664 1627 3034 4510 6487 7737 9668 | 0882 2361 4091 4966 6665 8178 9791 |
| 0753 1746 3071 4542 6504 7856 9721 | 0889 2511 4209 5061 6838 8292 9987 |
| 0761 1869 3245 4594 6512 7865 9967 | 0927 2586 4342 5092 6850 8341 9995 |
| 0771 1891 3252 4595 6576 7915 | 0951 2598 4418 5134 7031 8379 |
| 0984 1904 3305 4818 6875 8280 | 1283 2899 4466 5323 7223 8473 |
| 1015 2199 3369 5253 6953 8477 | 1404 3064 4470 5503 7315 8578 |
| 1048 2238 3401 5281 6994 8519 | 1757 3117 4511 5598 7405 8612 |
| 1073 2289 3476 5368 6999 8678 | 1781 3175 4590 5651 7489 8927 |

| SWARNALAXMI LION CORAL TUESDAY<br>DrawDate on:12/12/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:217 | DAY - LION SERIES Dr No:76 |
| 1st Prize Rs.50000/- 728940 | 1st Prize Rs.50000/- 527349 |
| 2nd Prize Rs.7000/- 41726 | 2nd Prize Rs.7000/- 84218 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17776 28474 39648 41200 52330 | 16473 27942 38546 49156 51128 |
| 52767 63590 74374 85903 96704 | 62120 73204 84766 95181 95876 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1208 3628 4736 5373 5630 6183 7951 | 2918 3016 3297 5183 5998 7253 7664 |
| 9040 9699 9966 | 8651 8686 9885 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0444 1391 1634 2054 2609 2780 4511 | 0810 1015 4271 4742 5054 6405 7226 |
| 6203 7211 9790 | 7665 8387 8928 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0141 0996 2492 3908 4948 7079 8423 | 0067 1552 3438 4788 6302 7746 9340 |
| 0291 1030 2664 3961 5095 7149 8728 | 0103 1723 3694 4861 6344 7771 9376 |
| 0293 1219 2721 4008 5179 7195 9035 | 0142 1736 3885 4991 6415 8078 9472 |
| 0359 1221 2917 4132 5542 7203 9043 | 0154 1762 3895 5044 6468 8129 9532 |
| 0540 1305 2927 4143 5566 7656 9171 | 0278 1992 3977 5378 6675 8187 9653 |
| 0617 1306 2931 4160 5621 7731 9341 | 0373 2127 4187 5413 6707 8308 9837 |
| 0694 1402 3292 4297 5629 7817 9584 | 0695 2183 4234 5522 6773 8337 9857 |
| 0719 1439 3498 4307 5740 7861 9656 | 0740 2403 4332 5528 6954 8504 9874 |
| 0722 1448 3513 4333 6008 7952 9799 | 0807 2474 4358 5637 7077 8529 9973 |
| 0803 1653 3573 4379 6133 7976 9863 | 0912 2746 4373 5666 7095 8535 9994 |
| 0837 1750 3649 4463 6638 8050 | 0946 2911 4585 5701 7312 8631 |
| 0906 1752 3689 4499 6697 8070 | 1114 2928 4593 5851 7357 8767 |
| 0926 1867 3820 4514 6904 8136 | 1138 3032 4628 5928 7377 8774 |
| 0933 2182 3837 4537 6969 8145 | 1210 3352 4668 6076 7390 9055 |
| 0982 2286 3895 4837 7002 8421 | 1348 3364 4764 6212 7687 9304 |

## రాష్ట్ర ప్రజలు మార్పునకు సిద్ధంగా ఉన్నారు..

≫ పాటు రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసుకోవాలంటే సమర్థవంతమైన నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని కాపాడుకుంటామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం రాత్రి చెన్నై విమానాశ్రయం వద్ద స్థానిక ప్రజలు అభిమానులు చంద్రబాబుకు పెద్దఎత్తున స్వాగతం పలికారు.

## 3 నెలలు ఆగండి.. టిడిపి వస్తుంది

≫ మహిళలకు 45 సంవత్స రాలు దాటితే ఫించన్ ఇస్తామని చెప్పిన జగన్‌కు బుర్ర తిరిగేలా ఎందుకు ఇవ్వలేదో అడగండని అన్నారు. అనంతరం సభలో ఎస్.రాయవరం మండలానికి చెందిన మాలతి, గుండుపల్లి సూర్యకాంతం, హేమలత, రమణమ్మ, సత్యవేణి, తదితరులు మాట్లాడుతూ, స్వయం ఉపాధి లేకుండా ఈ ప్రభుత్వం చేసిందని, చదుకొని ఉద్యోగాలు లేక బతుకుతున్నామని, పెరిగిన నిత్యవసర ధరలతో ఇబ్బందులు పడుతున్నామని ఒకరు చెప్పగా, తన భర్త చనిపోయి మంజూరైన చంద్రన్న భీమాను లేకుండా చేశారని, ఎలా బ్రతుకుతానని అని చెప్పగా, టీడీపీ కార్యకర్తననే ఆలోచనతో డ్వాక్రా సంఘంలో ఉన్న ఉద్యోగాన్ని తొలగించారని, పిల్లలకు ఫీజురియింబర్స్ మెంట్ వర్తించకుండా చేశారని మరో మహిళ ఆవేదన వ్యక్తం చేయగా, రేషన్ బియ్యం సక్రమంగా ఇవ్వడం లేదని, ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయని, నిత్యవసర వస్తువులు పెరిగిపోయాయని చెప్పగా, త్రాగునీటికి చాలా ఇబ్బందులు పడుతున్నామని మరోమహిళ చెప్పారు. నక్కపల్లి మండలం వెదుర్లపాలెనికి చెందిన ఆశ్వని మాట్లాడుతూ, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, దిశ యాప్ వల్ల ఉప యోగం లేదని చెప్పగా, పాయకరావుపేట మం డలం శ్రీరాంపురానికి చెందిన సరళ జాబ్ క్యాలెం డర్ అన్నారు, డిఎస్సీ అన్నారు, జాబులేదు - జాబు క్యాలెండర్ లేదు, ఉద్యోగాలకు అవకాశం లేకుండా ఈప్రభుత్వంచేసిందని మొరపెట్టారు. మరో మాకవరపాలెం తామరానికి చెందిన పెదపల్లి లక్ష్మి తన కుమారుడిని హత్యచేసి కేసు మాఫీచేయాలని చూస్తున్నారని, ఆ కుమారుడుపైనే నా కుటుంబం ఆధారపడి ఉండేదని కన్నీరు మున్నీరుగా విలపించింది. బంగారమ్మపేటకు చెందిన చవ్వాకుల వెంకటలక్ష్మి తనకు ఫించన్ చాలడం లేదని, వీల్‌చైర్ ్స ఇస్తానన్నారు ఈ ప్రభుత్వం ఇవ్వలేదని లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెరిగిన నిత్యవసర ధరలు తగ్గాలన్నా, పెట్రోల్, డీజిల్ సబ్సిడీ వర్తించాలన్న, ఉద్యోగాలు రావాలన్న, పరిశ్రమలు రావాలన్న, మహిళలకు ఉన్నచట్టాలు అమలు కావాలన్న, ఫీజురియంబర్స్మెంట్ వర్తించాలన్న, డ్వాక్రా సంఘాలు బలోపేతం కావాలన్న, చంద్రన్న భీమా 5 లక్షలు నుండి 10 లక్షలు రావాలన్న, పన్నుల భారం తగ్గాలన్న, గ్రామీణ ప్రాంతాలకు స్వచ్ఛమైన త్రాగునీరు రావాలన్న మూడు నెలలు ఆగితే మన ప్రభుత్వం వస్తుంది, 100 రోజుల్లో అన్నీ అమలు చేస్తామని, అందుకోసం ఒక్కో మహిళ ఒక్కో శక్తిగా తయారై, టీడీపీ - జనసేన కలయిక ప్రభుత్వం వచ్చేటట్లు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. హత్యకు గురైన కుమారుడు కుటుంబానికి న్యాయం జరిగేందుకు కృషిచేస్తానని, కేసు దర్యాప్తు జరిగేటట్లు మాట్లాడుతానని, హత్యకు పాల్పడిన వారిని జైలుకు పంపేంత వరకు నిద్రపోనని ఆతల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుమార్తె పెళ్లికి టీడీపీ అండగా ఉంటుందని, పార్టీనుంచి 2 లక్షల రూపాయలు అందజేస్తామని చెప్పారు. ఆయన తోపాటు ఈ మహిళా సదసు ్సలో మాజీ ఎమ్మెల్యే వజంగి కాంతమ్మ, ఆడారి మంజు, రమణమ్మ, రమాకుమారి, ఆకేటి శాంతి, ఎస్.రాయవరం మహిళా మండలి అధ్యక్షురాలు లక్ష్మీ తదితరులు ఉన్నారు.

## భజన్‌లాల్ శర్మ

≫ మంత్రిగా పనిచేసినవారే. మూడుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న మోహన్ యాదవ్‌ను మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా నియమించారు. ఇక రాజస్థాన్‌పరంగాచూస్తే కొత్తగా సీఎం పోస్టుకు ఎంపికచేసి భజన్‌లాల్‌శర్మతోపాటు ఇద్దరు డిప్యూటి సిఎంలు కూడా ఉంటారు. ప్రజల రాకుమారి దియాకుమారి, సీనియర్ నాయకుడు ప్రేమ్‌చంద్ బైర్వాలు డిప్యూటిసిఎంలుగా అధిష్టానం ఎంపికచేసింది. రాజస్థాన్‌లో సుదీర్ఘకాలం సీఎంగా పనిచేసిన నాయకురాలిగా ఇప్పటివరకూ వసుంధరరాజే సింధియా ఉన్నారు. ఆమె వరుసగా మూడు సార్లు ముఖ్యమంత్రిగా కొనసాగారు. అలాగే భజన్‌లాల్‌శర్మ కూడాపార్టీనే అంటిపెట్టుకుని సుదీర్ఘకాలం పనిచేసారు. 56 ఏళ్ల శర్మ ముందు ఎబివిపితో ఉన్నారు. ఆంఎస్ఎస్‌తో ఎక్కువ అనుబంధం ఉంది. నిరాడంబరంగా అంతగా బయటికి ప్రచారం లేని వ్యక్తిగా భజన్‌లాల్‌శర్మకు పేరుంది. రాష్ట్రప్రధాన కార్యదర్శినుంచి వచ్చిన ఆయనకు సంస్థాగత నిర్మాణంలో మంచి పట్టుఉంది. వసుంధరలా కాకుండా టాప్ నాయకత్వంతో నిత్యం టచ్‌లో ఉంటారు. రాజస్థాన్‌కు బ్రాహ్మణ సామాజికవర్గం నుంచి ఎంపిక చేయడమే మంచిదని భావించిన హైకమాండ్ అటు రాజ్‌పుత్‌లను, జాట్‌లను కూడా గౌరవించినట్లవుతుందని భావించింది. ఈ రెండు వర్గాలనుంచి ఎవరిని ఎంపికచేసినా రానున్న ఎన్నికల్లో ప్రభావం పడుతుందనే తటస్థంగా ఉన్న బ్రాహ్మణ వర్గాన్ని ఎంపికచేసింది. అయితే వసుంధరరాజే ఈ రెండు వర్గాలకు ఆమోదనీయమే ఎందుకంటే ఆమె పాతరాజావారి సామ్రాజ్యం నుంచి వచ్చింది. ఒక రాజ్‌పుత్ జాట్ కుటుంబంలో వివాహం చేసు కోవడంతో ఆమెపట్ల రెండు వర్గాలు కూడా సుముఖంగానే ఉంటాయి. హిందీ హార్ట్‌ల్యాండ్ రాష్ట్రాల్లో బిజెపి ఇపుడు కులాల సమీకరణాలను బిజెపి పరిగణనలోనికి తీసుకుంటున్నది. వసుంధరరాజే స్వయంగా రాజస్థాన్ సీఎం అభ్యర్థి పేరును ప్రతిపాదించారు. ఆయన పేరును కిరోరి లాల్ మీనా, మదన్ దిలావర్, జావర్‌సింగ్‌లు సమర్థించారు.

### వారం - వర్జ్యం

తేది : 13-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, కార్తీకమాసం, దక్షిణాయనం, శరదృతువు, శుక్లపక్షం
మార్గశిర శు॥ పాడ్యమి రా.3.09, జ్యేష్ఠ ఉ.11.05, వర్జ్యం లేదు. దు.ఉ.11.39-12.23
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

### వార్తాఫలం

**మేషం:** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రాయబారాలనుసాగిస్తారు.

**వృషభం:** వివాదాస్పదమైన అంశాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**మిథునం:** సౌందర్య సాధక చిట్కాలను పాటిస్తారు. రహస్య వ్యూహాలను అమలు పరుస్తారు.

**కర్కాటకం:** మనో ప్రశాంతతను కలిగి ఉంటారు. మీ పైనున్న గుడ్‌విల్‌ను ఋజువు చేసుకోగలుగుతారు.

**సింహం:** ఉన్నత విద్యా అవకాశాలు కలిసి వస్తాయి. పంచాయితీలు లాభించవు.

**కన్య:** సంతానాన్ని క్రమశిక్షణా యుతమైన బాటలో నడిపించడానికి ప్రయత్నాలు సాగిస్తారు.

**తుల:** ప్రయోజనం ఆశించి మీరు చేసే అన్ని పనులలోను లబ్ది కలుగుతుంది. వాహన యోగం.

**వృశ్చికం:** కుటుంబంలో ఇతరుల మితిమీరిన జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు. వస్తులాభం.

**ధనుస్సు:** కఠినమైన పనులను కూడా నిర్వహించగలుగుతారు. సేవా కార్యక్రమాలలోపాల్గొంటారు.

**మకరం:** వాహనాలు నడిపేటప్పుడు మెలకువలు అవసరం. ఆరోగ్యం సాధారణం.

**కుంభం:** ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. చిన్నపాటి విందు కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం:** గృహం కొనుగోలు యత్నాలు ముమ్మరం చేయాలని భావిస్తారు. ఋణాలను చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# పోలీసులపై అధికారపార్టీ నేతల దాడులు

## - కారకులపై చట్టపరమైన చర్యలు తీసుకోండి

## - డిజిపికి టిడిపి నేత వర్ల రామయ్య లేఖ

**అమరావతి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపా నాయకులు పోలీసులపై దాడికి పాల్పడుతున్నారంటూ రాష్ట్ర టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన డిజిపికి లేఖ రాశారు. రాష్ట్రంలో అధికారపార్టీనేతలు పోలీసులపై దాడులకు పాల్పడుతున్నారనే సంఘటనలు ఒక మాజీ పోలీసు అధికారిగా తనకు బాధ కలుగుతోందన్నారు. పోలీసులపై దాడులు జరగటం రాష్ట్రంలో శాంతిభద్రతలు నశించాయనటానికి నిదర్శనమన్నారు. కడపలో అనిల్‌కుమార్ అనే పోలీసు అధికారిపై స్థానిక వైకాపా నాయకులు విచక్షణారహితంగా దాడికి పాల్పడటం దుర్మార్గం అన్నారు. అనిల్‌కుమార్ భార్య న్యాయం చేయాలంటూ పబ్లిక్‌గా రోదిస్తూ 100కు డయల్‌చేయటం హృదయవిదారకమన్నారు. వైకాపా పాలనలో జరుగుతున్న ఇలాంటి ఘటనలు గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. గతంలో ఇదే కడపలో హైమావతి అనే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇసుక మాఫియాను ప్రశ్నిస్తే ఆమెపై దాడికిపాల్పడ్డారని వర్ల రామయ్య తనలేఖలో పేర్కొన్నారు.



బలవంతంగా ఆమె ఫిర్యాదును వెనక్కుతీసుకునేలా చేశారన్నారు. విశాఖపట్నం జిల్లా మూకవరపాడులో వైకాపా ఎంపి బంధువులు హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డారన్నారు. సత్యసాయిజిల్లా మోటుకుపల్లిలో వైకాపా ఎంపిపి భర్త, వేణుగోపాల్‌రెడ్డిఅనే కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డారన్నారు. ధర్మవరం వైకాపా నాయకులు హిందూపురం పోలీసుస్టేషన్‌లో ఒక మహిళా కానిస్టేబుల్‌పై దాడిచేశారన్నారు.

ఇలా చెప్పుకుంటూ పోతే రాష్ట్రంలో పోలీసులపై అధికారపార్టీ నాయకులు అనేకదాడులకు పాల్పడ్డారన్నారు. అధికారపార్టీకి కొమ్ముకాస్తూ, వైకాపా నేతలను వెనకేసుకొచ్చే పోలీసు సంఘాలు...పోలీసులకు అన్యాయం జరిగినపుడు మాత్రం మాట్లాడటం లేదన్నారు. ఇలాంటి పరిస్థితి దాపురించటానికి కారణం అధికార పార్టీ నాయకులను వెనకేసుకొస్తూ, ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్న కొంతమంది పోలీసు అధికారులే అన్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు వీటిపై స్పందించి ఇలాంటి దుర్మార్గాలను అరికట్టకపోతే రాష్ట్రంలో శాంతిభద్రతలకు పూర్తిగా విఘాతం కలుగుతుందని, పోలీసు అధికారులపై దాడులకు పాల్పడిన అధికార పార్టీ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వర్ల రామయ్య తన లేఖలో పేర్కొన్నారు.



## నేడు తిరుపతికి సిఎం జగన్

### - నూతన వధూవరులకు ఆశీర్వాదం

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని ఓ హోటల్‌లో జరగనున్న శ్రీసిటీ ఎండి రవిసన్నారెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేటి సాయంత్రం తిరుపతికి విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు, సిఎం పర్యటన ఏర్పాట్లులో నిమగ్నమైంది. ముఖ్యమంత్రి నేటి సాయంత్రం 5.50గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి బయలుదేరి 5.30గంటలకు తిరూచానూరు బైపాస్‌లోని హోటల్‌తాజ్‌కు చేరుకుని వివాహ రిసెప్షన్‌కు హాజరవుతారు. తిరిగి సాయంత్రం 6.05గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని గన్నవరం తిరుగు ప్రయాణమవుతారు. ఇందుకోసం తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, డిఆర్ఒ పెంచలకిషోర్, అదనపు ఎస్పీలు, డిఎస్పీలు, సిఐలు ఏర్పాట్లు, భద్రతపై మంగళవారం సాయంత్రం సమీక్షించారు. రేణిగుంట విమానాశ్రయం నుండి తాజ్ హోటల్ వరకు కాన్వాయ్‌ట్రయల్‌రన్ చేపట్టారు.

## రైల్వే కార్మిక సంఘాల ఎన్నికలే లక్ష్యం

### - కొత్త నీరును నింపిన రైల్వే మజ్దూర్ యూనియన్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 12 ప్రభాతవార్త** లోక్‌నాయక్ జయప్రకాష్‌నారాయణ్ స్థాపించిన హింద్ మజ్దూర్ సభ (హెచ్‌ఎంఎస్) రైల్వే అనుబంధ కార్మిక సమాఖ్యలైన అఖిల భారత రైల్వే కార్మిక సమఖ్య/దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్లు జాతీయ స్థాయిలో రైల్వే యాజమాన్యం త్వరలో నిర్వహించనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో వివిధ కారణాలతో ఏర్పడిన సెంట్రల్, డివిజనల్ ఆఫీస్ బేరర్‌లతోపాటు జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుల పదవులను కోఆప్షన సభ్యులుగా నియమించి, ఆయా డివిజన్లలో ఖాళీగా ఉన్న పదవులను భర్తీ చేస్తూ పారిశ్రామిక సంబంధాల విభాగం సీనియర్ అధికార ఉత్తర్వులు జారీ చేశారు. సెంట్రల్ ఆఫీసులో ఖాళీగా ఉన్న రెండు ఎజిఎస్ పదవులకు శ్రీనివాసరెడ్డి, ఆర్‌జి బరాతేలతో భర్తీ చేశారు. సికింద్రాబాద్ డివిజన్‌లో ఖాళీగా ఉన్న డివిజనల్ కోశాధికారిగా నరసింహారెడ్డితోపాటు ఖాళీగా ఉన్న మరో మూడు డివిజనల్ సహాయ కార్యదర్శులుగా రమేష్‌కుమార్, పిఎస్ శ్రీనివాస్, ఎం.నాగలక్ష్మిలను నియమించారు. హైదరాబాద్ డివిజన్‌లో ఉపాధ్యక్షుడిగా వరప్రసాద్, డివిజనల్ కోశాధికారిగా ఎం ఎం బాషా, సహాయ కార్యదర్శిలుగా మజహర్ హుస్సేన్, లక్ష్మణ్‌రావు, శంకరయ్యలను నియమించారు. ఇడిబి డివిజనల్ కార్యదర్శిగా సంజీవయ్యను, జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా గుంతకల్లు డివిజన్ నుంచి మధుసూధనరావు, శ్రీనివాసులు, హైదరాబాద్ డివిజన్ సుధాకర్, లక్ష్మయ్య, సికింద్రాబాద్ నవనీత్‌సింగ్‌లను సర్దుబాటు చేశారు.

## తెలంగాణరాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి వెంకన్న శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలి

### - టిఎస్ ఉపముఖ్యమంత్రి భట్టికి శుభాకాంక్షలు



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా,ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన భట్టి విక్రమార్కకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుకలగాలని పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టిబాబు వేడుకున్నారు. తెలంగాణారాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి కృషి చేసే శక్తిసామర్థ్యాలను భట్టివిక్రమార్కకు అనుగ్రహించాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్న భట్టిని గౌడపేర చిట్టిబాబు మర్యాదపూర్వకంగా తిరుమలలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువ కప్పి స్వామివారి చిత్రపటం బహుకరించారు.

# కేంద్ర సంక్షేమ పథకాలు అర్హులకు అందించాలన్నదే వికసిత్ సంకల్ప్ లక్ష్యం

## - గాలాయగూడెంలో జరిగిన యాత్రలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్



ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయగూడెంలో మంగళవారం జరిగిన వికసిత్ సంకల్పయాత్రలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను సత్కరిస్తున్న జడ్పీ చైర్మన్ పద్మశ్రీ, ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి, కలెక్టర్ వెంకటేష్‌లు

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** భారత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందజేయడంతో పాటు ఆయా పథకాల అమల్లో సంతృప్తి స్థాయిని సాధించడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం మంగళవారం ఏలూరు జిల్లాలోని దెందులూరు మండలం గాలాయగూడెం గ్రామంలో గల శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో జిల్లా అధికార యంత్రాంగం ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొని కేంద్ర సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర డిజిటల్ ప్రచార వాహనాన్ని పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బాయి చౌదరి, గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహ్మద్ దివాన్ మైదీన్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం అవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, సామాజిక భద్రత పథకం, హర్ ఘర్ జల్- జలజీవనన్ మిషన్, ప్రధాన మంత్రి ఆరోగ్య యోజన, ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, కిసాన్ డ్రోన్, పిఎం భారతీయ జన ఔషధ కేంద్రం, సర్వే అండ్ ల్యాండ్ సెటిల్‌మెంట్ స్టాల్, వ్యవసాయ శాఖ, మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ, పోషణ అభియాన్ తదితర స్టాల్స్‌ను రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్ ఫ్లయ్ ద్వారా నానో ఎరువులు, పురుగులు మందులు పంటలపై పిచికారి చేసే విధానాన్ని గవర్నర్‌కు వివరించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రికార్డెడ్ వీడియో సందేశాన్ని ఎల్‌ఇడి స్క్రీన్ ద్వారా ప్రదర్శించగా అందరూ వీక్షించారు. అనంతరం జరిగిన సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్లు పౌరుల అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం వారికి హక్కులను ఇవ్వాలని, ఇది సహజ, సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన చివరి లబ్ధిదారుడికి కూడా అందించాలన్నదే సంకల్ప యాత్ర లక్ష్యమన్నారు. వివిధ రకాల పథకాల క్రింద అర్హులైన ప్రయోజనం పొందని బలహీన వర్గాలను చేరుకోవడానికి సమాచార వ్యాప్తి పథకాల గురించి అవగాహన కల్పించడం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో వారి వ్యక్తిగత అభిప్రాయాలు, అనుభవాలు, భాగస్వామ్యం ద్వారా ఇతరులకు అవగాహన కల్పించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా సంతృప్తి ప్రాతిపదికన భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ఔట్‌రీచ్ కార్యక్రమాలను గవర్నర్ వివరించారు. ఆయుష్మాన్ భారత్ యోజన, ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షలు ఆరోగ్య సంరక్షణ అందించడం, పిఎం ఆవాస్ యోజన, పేదలకు గృహ నిర్మాణ పథకం, జలజీవన్ మిషన్, ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు అందించడం, పిఎం కిసాన్ సమ్మాన్ ద్వారా రైతులకు స్వల్పకాలిక రుణాలు అందించడం, పిఎం పోషన్ అభియాన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం, దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ క్రింద పేదరిక నిర్మూలన కార్యక్రమం, పిఎం ఉజ్వల యోజన-పేద కుటుంబాలకు చెందిన మహిళలకు ఉచిత ఎల్‌పిజి కనెక్షన్లు ఇవ్వడం, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్నయోజన-లబ్ధిదారులకు నెలకు 5 కిలోల ఉచిత ఆహార ధాన్యాలు అందించడం, పిఎం భారతీయ జన ఔషధి పరియోజన-జనరిక్ మందులను చాలా తక్కువ ధరలకు అందించడం, పిఎం స్వామిత్వ-గ్రామాల సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మ్యాపింగ్ తదితర వాటి గురించి వివరించారు. దేశ పౌరుల ప్రయోజనం కోసం, వికసిత్ భారత్ ధార్మికతను సాకారం చేయడానికి, భాగస్వాములు అందరి విస్తృత భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి భారత ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు క్రియాశీల భాగస్వామ్యంతో ప్రభఉత్వ విధానాన్ని అవలంభించడం ద్వారా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రచారాన్ని ప్రారంభించారన్నారు. భారత స్వాతంత్ర్య శతాబ్దిని పురస్కరించుకుని 2047 వరకు కొనసాగుతూ రాబోయే 25 సంవత్సరాలను అమృత్‌కాలమని పిలుస్తామని, అమృత్‌కాల్ సమయంలో తీసుకున్న నిర్ణయాలు మరియు చర్యలు భవిష్యత్ సహస్రాబ్దిపై లోతైన శాశ్వత ప్రభావాన్ని చూపుతాయని పిఎం మోదీ తరచుగా చెప్పారన్నారు.

అమృత్‌కాల్ లక్ష్యం భారతదేశం మరియు భారత పౌరుల శ్రేయస్సు యొక్క కొత్త శిఖరాలను అధిరోహించడమే అన్నారు. అమృత్ కాల్ భారతీయుల జీవితాలను మెరుగుపరచడం మరియు గ్రామాలు, నగరాల మధ్య అభివృద్ధి అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మహిళల నేతృత్వంలో జరగాలన్నది పిఎం మోదీ నిరంతర కృషి అని ఈ దిశలో మరో అడుగు ముందుకు వేసి ప్రధాన మంత్రి మహిళా, కిసాన్ డ్రోన్ కేంద్రాన్ని ప్రారంభించారన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) జీవనోపాధి సహాయం కోసం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేలా డ్రోన్లను అందిస్తుందన్నారు.



# రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాల ఆందోళన

## - కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్

**విజయవాడ,డిసెంబరు12,ప్రభాతవార్తప్రతినిధి** ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానానికి అనుగుణంగా తమ వేతనాలు పెంచాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను మంగళవారం నుంచి చేపట్టారు..తమకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని,గ్రాట్యూటీతో పాట తమ డిమాండలన్నింటిని పరిష్కరించాలని వారు కోరుతున్నారు.తమపై గతంలో కన్నా ఎక్కువ పనిభారం పెంచినప్పటికి,అందుకు తగిన వేతనం ఇవ్వడం లేదని వారు వ్యాఖ్యానించారు.అంగన్‌వాడీ ఉద్యోగినీల సంఘం, సీఐటీయు ఏఐటీయూసి, ఐఎఫ్‌టీయు, టీఎన్‌టీయుల సంఘీభావంతో సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపును ఇచ్చింది.ఈ క్రమంలో వారితో ఉన్నత అధికారయంత్రాంగం చర్చలు జరిపింది.ఇవి విఫలం కావడంతో ముందుగా ప్రకటించినట్లుగానే అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళనకు ఉపక్రమించారు. దాంతో రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యాలయాలు మూతపడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా సీడీపీవో, మండల రెవెన్యూ కార్యాలయాల సమీపంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరహారదీక్షలు చేపట్టారు.విజయవాడ నగరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన ప్రదర్శన జరిపారు.పలు మండల కేంద్రాల్లోను అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన ర్యాలీలు నిర్వహించారు.తమకు ఇచ్చిన ఫోన్లు పనితీరు సరిగ్గాలేదని, వాటిలో జగనన్న ఇచ్చిన యాప్ మాత్రమే ఉంటుందని,అది సరిగ్గా పనిచేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన దాదాపు లక్షమంది అంగన్‌వాడీ, కార్యకర్తలు ఆందోళనలో పాల్గొంటున్నారని సీఐటీయు నాయకురాలు సుప్రజ తెలిపారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ .. విద్యుత్ బకాయిల కేసు

## ఎంపి విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలకు సంబంధించిన కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని, కోర్టు తీర్పు ఆధారంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర విద్యుత్, పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ వెల్లడించారు.రాజ్యసభ సభ్యుడ వి.విజయసాయి రెడ్డి చెప్పారు. రాజ్యసభలో మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జవాబిచ్చారు. విద్యుత్తు బకాయిలు చెల్లింపుపై తెలంగాణకు ఆ రాష్ట్ర హైకోర్టులో అనుకూలంగా వెలువడిన తీర్పును సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్‌పిటిషన్‌ను దాఖలు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 జూన్ 2నుంచి 2017 జూన్ 10 వరకు ఆంధ్ర ప్రదేశ్ జెన్‌కో ద్వారా తెలంగాణ డిస్కంలకు విద్యుత్ సరఫరా చేసింది. ఈ మేరకు తెలంగాణ చెల్లించాల్సిన 6756.92 కోట్ల రూపాయల బకాయిలను 30 రోజుల్లోగా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 92లోబడి కేంద్ర ప్రభుత్వం విద్యుత్ మంత్రిత్వశాఖ 2022 ఆగస్టు 29న ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన 3441.78 కోట్ల రూపాయల అసులతోపాటు 3315.14 కోట్లు లేట్ పేమెంట్ సర్‌ఛార్జీలు రూపంలో చెల్లించాలని కేంద్ర విద్యుత్ శాఖ ఆదేశించామని చెప్పారు. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ 2022 ఆగస్టు 29న ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలపై జారీ చేసిన ఆదేశాలను కొట్టేస్తూ హైకోర్టు 2023 అక్టోబర్ 19న తీర్పు వెలువరించిందని తెలియజేశారు. ఎంబీబీఎస్ విద్యార్థుల కోసం జాతీయ మెడికల్ కమిషన్ కొత్త బోధన ప్రణాళికకు సంబంధించిన మార్గదర్శకాలను ఈ ఏడాది ఆగస్టు 1న జారీ చేసినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు రాజ్యసభలో మంగళవారం ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.


**విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ** (VMRDA)

**పత్రికా ప్రకటన**

**ఆన్‌లైన్ 1167/0073/LP/VMRDA/2023 తేది. 01-12-2023**

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా M/s V S M Golden City, Rep.by its Managing Partner శ్రీ వేశాలపు శ్రీనివాసరావు మరియు ఇతరులు, విజయనగరం జిల్లా మరియు మండలం, పినవేమాలి గ్రామం నందలి సర్వే సంఖ్యలు 169-1, 2, 3 & 170-1, 2, 3 లో ఎకరములు 5.5406 సెంట్లు గల భూమిని లేఔట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం.1167/0073/LP/VMRDA/2023 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.

కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగియున్న యెడల ఈ ప్రకటన జారీచేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.ఎం.ఆర్.డి.ఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, వి.ఎం.ఆర్.డి.ఏ



**భారత్ డైనమిక్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ సంస్థ)
రక్షణ మంత్రిత్వ శాఖ)
గచ్చిబౌలి, హైదరాబాద్-500032

రిఫ : BDL/CC/OT/GT/005/2023-24 తేది: 13.12.2023

ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన

పోటీగా బిడ్డింగ్‌ను ఆహ్వానిస్తూ

| క్ర.సం. | టెండర్ ID | వివరణ | అంచనా రూ.లలో. |
|---|---|---|---|
| 1. | 65590 | EPC పద్ధతి ద్వారా నాలుగు యూజర్ స్థానాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయుట | 647.39 కోట్లు |

తదుపరి వివరాల కొరకు https://bdltenders.abcprocure.com, వెబ్‌సైట్ దయచేసి దర్శించండి, డ్యాష్ బోర్డ్‌పై ఆఫ్ లైన్ టెండర్లు ఎంపిక చేసుకోండి, బిడ్స్‌ను ఆఫ్‌లైన్‌లో మాత్రమే దాఖలు చేయాలి. "ఏ సవరణ అయినా మా ఇ-పోర్టల్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది మరియు వార్తా పత్రికలలో కాదు."

* బిడ్డర్లు BDL వెబ్‌సైట్ http://172.25.1.64/bdldesign/login.php లో ఆన్‌లైన్ విక్రేత రిజిస్ట్రేషన్ కొరకు వ్యాపారాభివృద్ధికి దరఖాస్తు చేసుకోవలసినదిగా అర్థించడమైనది.

అడిషనల్ జనరల్ మేనేజర్ (Corp Comml)



రేఖ నెం.3554/2023 /జి2 తేది. 06.12.2023 — కలక్టర్ వారి కార్యాలయము . విజయనగరం

**ఫారం నెం.VI (ఎ)**

( 2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి )

**ప్రాధమిక ప్రకటన**

ఈ దిగువ సుదహరించిన షెడ్యూలు దాఖల భూములు ప్రజా ప్రయోజనముకై అనగా తారక రామ తీర్థ సాగర రిజర్వాయర్ ప్రాజెక్టు కింద కుడి ప్రధాన కాలువ నిర్మాణము కొరకు (కి.మీ.7.792 నుండి కి.మీ.11.197 వరకు) కావలయునని జిల్లా కలెక్టర్, విజయనగరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం లో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధిచిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసు జారిచేయబడినది.

తారక రామ తీర్థ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్టు, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్ట్ అయినందున భారత ప్రభుత్వం వారు ప్రచురించిన గెజిట్ ఎక్స్ ఆర్డినరీ పార్ట్ II మరియు సెక్షన్ (ii) పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ తే.14.09.2006 ననుసరించి ఇ.ఐ.ఎ.క్లియరెన్స్ అవసరం లేదు. ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియూ లేవు.

పైన.పేర్కొనిన చట్టంలో సెక్షన్-12 క్రింద ఇవ్వబడిన అధికారములు వినియోగించి ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), తోటపల్లి యూనిట్ -3, పార్వతీపురం వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూములు భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టం లోని 11(4) ననుసరించి,ఈ ప్రాధమిక ప్రకటన వెలువడిన తేది నుండి కలెక్టర్/భూసేకరణ అధికారి వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటన లో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు ( క్రయ విక్రయములు ) లేదా ఏ విధమైన లావాదేవీలు జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టం లోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైన అభ్యంతరములు/ ఆక్షేపనలు వున్న యడల సంబంధిచిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేది నుండి 60 ( అరువది) దినములలోగా కలెక్టర్/భూసేకరణ అధికారి వారి ఎదుట అభ్యంతరములు దాఖలు చేసుకొనవచ్చును

**షెడ్యూలు**

జిల్లా :విజయనగరం | మండలం: డెంకాడ | గ్రామం:పెదతాడివాడ

| వ.నెం | సర్వే మరియు సబ్ డివిజన్ నంబర్ నం. | భూ స్వభావం | మొత్తం విస్తీర్ణం ఎ.సెం. | భూ సేకరణ క్రింద ప్రాంతం ఎ.సెం. | భూమితో సంబంధం కలిగి ఉన్న వ్యక్తి పేరు మరియు చిరునామా | | సరి హద్దులు: ఉత్తర | దక్షిణ | తూర్పు | పడమర | చెట్లు మరియు కట్టడములు వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | | 7 | | | | 8 |
| 1 | 187/25ఎ | రై.నంజ | 0.32 | 0.02 | బొడ్డు నారాయణరావు తండ్రి వెంకటేశ్వర్లు | పట్టాదారు | 189/16బి, 25బి | 187/26 | 187/25బి | 188/6.189/25బి | |
| | | | | | గన్ని సత్య శివ వెంకటేశ్ తండ్రి వీర్ వెంకట సత్యనారాయణ వరప్రసాద్ | అనుభవదారు | | | | | |
| 2 | 187/26 | రై.నంజ | 0.08 | 0.08 | పాకలపాటి గున్నయమ్మ భర్త లింగరాజు | పట్టాదారు | 187/25ఎ | 186/1బి | 187/27ఎ | 188/6 | |
| | | | | | గన్ని సత్య శివ వెంకటేశ్ తండ్రి వీర్ వెంకట సత్యనారాయణ వరప్రసాద్ | అనుభవదారు | | | | | |
| 3 | 187/27ఎ | రై.నంజ | 0.15 | 0.02 | చింతపల్లి సూరి తండ్రి అప్పలస్వామి | పట్టాదారు | 187/27బి, 25బి | 186/1బి | 187/27బి | 187/26 | |
| | | | | | గన్ని సత్య శివ వెంకటేశ్ తండ్రి వీర్ వెంకట సత్యనారాయణ వరప్రసాద్ | అనుభవదారు | | | | | |
| 4 | 188/3 | రై.పుంజ | 0.22 | 0.22 | బొడ్డు నారాయణ రావు తండ్రి వెంకటేశ్వర్లు | పట్టాదారు | 189/24, 25బి | 188/4ఎ,5ఎ | 189/25బి | 188/2 | |
| | | | | | గన్ని సత్య శివ వెంకటేశ్ తండ్రి వీర్ వెంకట సత్యనారాయణ వరప్రసాద్ | అనుభవదారు | | | | | |
| 5 | 188/6 | రై.నంజ | 0.20 | 0.20 | బొడ్డు నారాయణ రావు తండ్రి వెంకటేశ్వర్లు | పట్టాదారు | 189/25బి | 188/7ఎ | 186/1బి | 188/5ఎ | |
| | | | | | గన్ని సత్య శివ వెంకటేశ్ తండ్రి వీర్ వెంకట సత్యనారాయణ వరప్రసాద్ | అనుభవదారు | | | | | |
| 6 | 189/16బి | రై.నంజ | 0.15 | 0.03 | సీతరామరాజు, గొట్టిముక్కల నారాయణ రాజు తండ్రి సత్యనారాయణ రాజు | పట్టాదారు | 189/16ఎ | 187/25ఎ | 189/16ఎ | 189/25బి | |
| | | | | | అల్లి కృష్ణ తండ్రి అప్పయ్య , అల్లి బంగారి తండ్రి అప్పయ్య | అనుభవదారు | | | | | |
| 7 | 189/18బి | రై.నంజ | 0.40 | 0.01 | కొనిసి కోర పైడితల్లి తండ్రి అప్పయ్య | పట్టాదారు | 189/18ఎ | 189/25బి | 189/18ఎ | 189/21బి | |
| | | | | | పిన్నింటి నాగభూషణం తండ్రి పైడినాయుడు | అనుభవదారు | | | | | |
| 8 | 235/11బి | రై.నంజ | 0.05 | 0.01 | చెల్లూరి అప్పడు తండ్రి పైడయ్య | పట్టాదారు | 235/13ఎ | 235/12బి | 235/13బి | 235/11ఎ | |
| | | | | | మజ్జి నారాయణరావు | అనుభవదారు | | | | | |
| 9 | 242/1ఎ | రై.నంజ | 1.40 | 0.09 | జంపన సత్యనారాయణ రాజు తండ్రి సత్తి రాజు | పట్టాదారు | 241/2 | 242/1బి | 242/4ఎ | 241/2 | |
| | | | | | జంపాన సత్యనారాయణ రాజు తండ్రి లక్ష్మి నరశింహరాజు | అనుభవదారు | | | | | రాటి-41, కాగు -1 |
| 10 | 242/4ఎ | రై.నంజ | 0.42 | 0.21 | జంపన సత్యనారాయణ రాజు తండ్రి సత్య లక్ష్మి నరశింహరాజు | పట్టాదారు | 241/2 | 242/4బి | 242/5ఎ,7, 8బి | 242/1ఎ | |
| | | | | | జంపాన శివ వర్మ తండ్రి వెంకట రమణమూర్తి రాజు, జంపాన సత్యనరాయణ రాజు తండ్రి లక్ష్మినరసింహ రాజు | అనుభవదారు | | | | | |
| 11 | 310/11ఎ | రై.నంజ | 0.18 | 0.14 | జంపన సూర్యనారాయణ రాజు ,జంపన రామ కృష్ణంరాజు, జంపన సత్యనారాయణ రాజు | పట్టాదారు | 310/8D | 310/10బి | 310/11బి | 308/1బి | |
| | | | | | జంపన నారాయణమ్మ భర్త అప్పలరాజు | అనుభవదారు | | | | | |
| 12 | 305/2 | రై.నంజ | 4.30 | 0.20 | జంపన సూర్యనారాయణ రాజు తండ్రి సత్తిరాజు, జంపనలక్ష్మి నరశింహ రాజు తండ్రి సత్తిరాజు ,జంపన అప్పల నరశింహ రాజు తండ్రి సత్తిరాజు | పట్టాదారు | 306/9బి | 301/22బి, 23,28ఎ | 305/3 | 305/1 | |
| | | | | | తల్లాడ చిన్నప్పడు , జంపాన సత్యనారాయణ రాజు తండ్రి లక్ష్మి నరసింహరాజు , జంపాన శివ వర్మ తండ్రి లేట్ వెంకటరమణమూర్తి రాజు , జంపాన నారాయణమ్మ భర్త లేట్ అప్పలనరశింహం రాజు | అనుభవదారు | | | | | |
| | మొత్తము | | | 1.23 | | | | | | | |

సం/-నాగలక్ష్మి.ఎస్, ఐ.ఏ.యస్ ,
జిల్లా కలెక్టర్, విజయనగరం

వార్త

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు. కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.

-చార్లెస్ డిగాల్

# సుప్రీం తీర్పుతో కేంద్రానికి ఊరట

దేశచరిత్రలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్నవివాదానికి రాజ్యాంగ ధర్మాసనం తెరదించింది. ఎన్నోఏళ్లుగా కొనసాగుతున్న జమ్ముకాశ్మీర్ రాజకీయ అనిశ్చితికి కూడా తెరదించింది. 2019 ఆగస్టు ఐదవ తేదీన పార్లమెంటులో ప్రవేశపెట్టిన 370వ అధికరణం రద్దు రాజ్యాంగ సమ్మతమేనని తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతికి ఉన్న విశేషాధికారాలను ఎవ్వరూ కాదనలేనివని, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా అధికరణం రద్దుచేసే అధికారాలు రాష్ట్రపతికి ఉంటాయని ధర్మాసనం స్పష్టంచేసింది. సహజంగానే ఈ తీర్పుపై జమ్ముకశ్మీర్ రాజకీయ పార్టీల్లో అసంతృప్తి వ్యక్తం అయింది. నేతలు నిరాశపడ్డారు. అయినా కూడా భవిష్యత్తు కాశ్మీర్‌కోసం కేవలం తమ అసంతృప్తిని వ్యక్తంచేయడంతోనే సరిపెట్టుకున్నారు. ప్రభుత్వ విధానాలపై విభిన్న అభిప్రాయాలు వెలువడటం సహజమేనని, కశ్మీర్‌అంశంలో భావోద్వేగాలతో ముడిపడి ఉందని, వీటి తీవ్రత ఎక్కువగానే ఉంటుందని, అందువల్లనే సుప్రీంకోర్టు నిర్ణయం ఎలా ఉంటుందన్న ఆసక్తి అందరికీ ఉత్కంఠగానే కొనసాగింది. ఉగ్రవాదం వేళ్లూనుకోవడం, భద్రతా బలగాలపై దాడులకు మూలం 370వ అధికరణంలో ఉందన్నది జనసంఘ్‌గా ఉన్నప్పటి నుంచి బిజెపి దృఢంగా విశ్వసిస్తోంది. దీనికితోడు పాకిస్థాన్ చైనా సరిహద్దుల సమీపంలో ఉండటంవల్ల కశ్మీర్‌లో జరిగే సంఘటనలన్నీ దేశ పౌరులకు ఆందోళన కలిగిస్తున్నాయి. జమ్ముకశ్మీర్ పాలకుడు హరిసింగ్ ఆప్రాంతాన్ని 1947లో భారత్‌లో విలీనంచేసినప్పుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా 1949 రాజ్యాంగ నిర్ణాయకసభ 370వ అధికరణాన్ని రాజ్యాంగంలో చేర్చింది. ఈ అధికరణం ప్రకారం విదేశీ వ్యవహారాలు, ఆర్థికం, కమ్యూనికేషన్లు, రక్షణ మినహా ఇతర అంశాలు జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఆమోదిస్తే తప్ప ఆరాష్ట్రంలో అమలు అయ్యే వీలులేదు. అయితే దేశభద్రతకు సంబంధించిన అంశం రక్షణరంగంతో ముడిపడి ఉంది. అందువల్లనే రాష్ట్రపతికి అసెంబ్లీ ఆమోదంతో నిమిత్తంలేకుండానే ఆనాడు అంటే ఆగస్టు ఐదున అధికరణం రద్దుకు ఆమోదముద్రవేసారు. ఇక అప్పటినుంచి జమ్ముకాశ్మీర్ రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఏర్పడింది. అసెంబ్లీతోకూడిన జమ్ముకాశ్మీర్‌తోపాటు, లడక్‌ను ప్రత్యేక కేంద్రపాలితప్రాంతంగా కేంద్రం ఆమోదించి అమలులోకి తెచ్చింది. దీనితో అక్కడ సహజసిద్ధంగానే ఉన్న ప్రాంతీయ పార్టీలు ఈ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈచర్య రాజ్యాంగబద్ధం కాదని వాదించాయి. అయినప్పటికీ జమ్ముకాశ్మీర్‌లో అభివృద్ధి, వలస జీవులపై దాడులను అరికట్టాలంటే అసెంబ్లీతోకూడిన కేంద్రపాలితప్రాంతం అవసరమని కేంద్రం భావించింది. కశ్మీర్‌లో పరిస్థితులు చక్కబడితే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన కేంద్రానికి ఇపుడు సుప్రీంకోర్టు తీర్పు కొండంత అండగా నిలిచింది. వచ్చే ఏడాది సెప్టెంబరు నెలాఖరులోపు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. అంతేకాకుండా కశ్మీర్‌లో 2014నుంచి జరిగిన మానవహక్కుల ఉల్లంఘనకు ప్రత్యేక కమిటీని నియమించాలని, ఆ కమిటీ ఆధ్వర్యంలోనే ప్రత్యేక విచారణ జరిపించాలని కూడా ఐదుగురు న్యాయమూర్తుల్లో ఒకరు తీర్పును వెల్లడించారు. జమ్ముకశ్మీర్ అధికరణం రద్దుపై ఏకాభిప్రాయంతోనే ఉన్నప్పటికీ హక్కుల ఉల్లంఘనపై మాత్రం న్యాయమూర్తి భిన్నమైన తీర్పును వెలువరించారు. అందరికీ సమన్యాయం సూత్రాన్ని పాటించారు. మొత్తంగా తీర్పుపై అధికరణాల రద్దుపై మాత్రం ఏకాభిప్రాయంతో న్యాయమూర్తులు ఉండటంవల్ల ఇపుడు జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల సవరణబిల్లు, జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికల నిర్వహణకు కసరత్తులుప్రారంభించేందుకు వెసులుబాటు కలిగింది. ఈ అధికరణం రద్దును సవాల్‌చేస్తూ దాఖలైన మొత్తం 23 పిటిషన్లను సుదీర్ఘకాలం విచారించిన సుప్రీం తీర్పును రిజర్వుచేసి సోమవారం వెలువరించింది. అలాగే తీర్పులో రాష్ట్రాలవారీగా సార్వభౌమత్వం ఉంటుందని భావించలేమని, జమ్ముకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని అభిప్రాయపడ్డారు. ఈకోణంలో చూస్తే జమ్ముకాశ్మీర్‌కు అంతర్గత సార్వభౌమత్వం ఉందనడాన్ని ధర్మాసనం తోసిపుచ్చింది. ఇదే సాకుగా తీసుకుని ఇతర రాష్ట్రాలుసైతం తమకూ అంతర్గత సార్వభౌమత్వం ఉందని వాదించేప్రమాదం ఉందని సిజెఐ అన్నారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మాత్రమే జమ్ముకశ్మీర్‌కు కొన్ని ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించారని, అప్పటి పరిస్థితులు వేరని, ఇపుడు పరిస్థితులు వేగంగా మారుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. కశ్మీర్ విలీన ఒప్పందాన్ని అప్పటి యువరాజు కరణ్ సింగ్ బేషరతుగా ఆమోదించడంతోనే దేశంలో విలీనం అయిందని, ఇక ఇతరరాష్ట్రాలకు భిన్నంగా జమ్ముకశ్మీర్‌కు సార్వభౌమత్వం అనిప్రత్యేకించి ఉండదని ఇతరరాష్ట్రాల చట్టాలే వర్తిస్తాయని అన్నారు. అధికారణం 370 కేవలం తాత్కాలికమేనని, రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుందన్నారు. కేంద్రం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని సవాలు చేయకూడదని, అదిప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు ముప్పుతెస్తుందని న్యాయమూర్తులు అన్నారు. 370 అధికరణం రద్దు సబబేనని చెప్పినప్పటికీ వీలైనంత సత్వరమే జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరించాలని, వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు అక్కడ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీచేయడం చూస్తే ఇటు కేంద్రం, అటు ఎన్నికల సంఘాల గురుతర బాధ్యతలను గుర్తుచేస్తూ హెచ్చరించిందనే చెప్పుకోవచ్చు.

కవి బాధ్యత జాతి గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

కవిత్వాన్ని సృష్టించేటప్పుడు ఉద్భవించే బాధలో ఆనందం ఉంటుంది. ఆ ఆనందం కవికి మాత్రమే తెలుసు.



విలియం కూపర్

## ప్రజావాక్కు



### పథకం అమలులో జాప్యం

కేంద్రప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన పిఎం మిత్ర పథకం ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్‌తెలంగాణ, మహారాష్ట్ర, తమిళ నాడుల్లో ఏడు పార్కులఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించినా అవేవీ కార్యరూపం దాల్చలేదు. దేశంలో 35 లక్షల చేనేత కార్మికులు జీడీపీలో నాలుగు శాతం వాటా కలిగి ఉన్న ఈ రంగంపైన మరింత శ్రద్ధతో పని చేయవలసి ఉంది. అంతేకాదు ఈ పార్కుల ఏర్పాటు ప్రారంభం అయితే దేశం ప్రపంచ టెక్స్‌టైల్ హబ్‌గా మారే అవకాశం ఉన్నది. అంతేకాదు ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 70వేల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి.

-భారత అవినాష్, జనగామ

### అప్పుడే మొదలు..

అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పినవన్నీ చేయడం, ఇచ్చిన హామీలు నెరవేర్చటం ఎవరికి సాధ్యంకాదు. అందుకు సమయం పడుతుంది. ఆ తరువాత విమర్శలు చేయాలి. ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాని అలా ఎప్పుడూ జరగడం లేదు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకివచ్చిన పార్టీపై వెంటనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణలోనూ ఫలితాలు వెలువడిన రోజునుంచే కాంగ్రెస్‌పై బిజెపి విమర్శలు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ఊరి బడిని బతికించండి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. అనేకప్రాథమిక పాఠశాలల్లో ఐదు తరగతులకు గాను ఒకరిద్దరు ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. కనీసం ఐదు పక్కాతరగతి గదులు ఉండాల్సిన అవసరం ఉండగా ఒకటి, రెండు గదులు మాత్రమేఉన్నాయి. వాటిలో కొన్నిశిధిలావస్థలో ఉన్నాయి. గత ప్రభుత్వం స్కావెంజర్‌లను తొలగించడంతో ఊడ్చేవారు కరవై తరగతి గదులు దుమ్ము, ధూళితో నిండి ఉంటున్నాయి. పర్యవేక్షక పోస్టులైనగెజిటెడ్, హెడ్ మాస్టర్ పోస్టులు, ఎంఈవో పోస్టులు అనేకం ఖాళీగా ఉన్నాయి. కొత్తగాఏర్పడ్డ ప్రభుత్వమైనా ప్రభుత్వ విద్యావ్యవస్థ మీద సమగ్ర దృష్టి సారించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేట్లు చర్యలు తీసుకోవాలి.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

### సౌకర్యాల కల్పన

పేద ప్రజలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో రెండుదశాబ్దాల క్రితమే కాంగ్రెస్ ప్రభుత్వం 'ఆరోగ్య శ్రీపథకాన్ని'ప్రవేశపెట్టింది. అయితే ఇప్పుడు అధికారంలోకి వచ్చిన అదే ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిమితి మొత్తాన్ని పది లక్షల రూపాయలకు పెంచింది. దీనివల్ల ప్రజలందరికీ మేలు జరగనుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి కొన్ని గవర్నమెంట్ ఆస్పత్రుల్లో రోగ నిర్ధారణ చేసే సిటీ, ఎంఆర్ఐ, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవు. అందువలన హాస్పిటల్‌కి వచ్చిన వారు నిరాశ చెంది మళ్లీ ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తోంది. ప్రభుత్వ హాస్పిటల్స్‌లోని సదుపాయాల కొరతను ఆసరాగా తీసుకొని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం వారు అనవసర టెస్టుల పేరుతో డబ్బులను వసూలు చేసి లాభాలను పొందుతున్నారు. కావునా తెలంగాణలోని అన్ని గవర్నమెంట్ ఆస్పత్రుల్లో వైద్యానికి సంబంధించిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం, నాణ్యమైన మందులను ప్రజలకు అందుబాటులో ఉంచాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### పంచాయతీ ఎన్నికల్లో ముగ్గురు పిల్లల నిబంధన

త్వరలో జరగనున్న పంచాయతీరాజ్ ఎన్నికలలో 1995లోని ముగ్గురు పిల్లల నిబంధన ప్రధానంగా తెరపైకి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో 2024లో పంచాయతీరాజ్ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం ఉన్నపాలకవర్గం కాల పరిమితి 2024 జనవరి 31తో ముగుస్తుంది. ఫిబ్రవరినెలలో వార్డుమెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు ఈ నిబంధన వర్తిస్తుంది. 1995 మే 31వ తేదీలోని సెక్షన్ 213 ప్రకారంగా ఈ తేదీ తరువాత ముగ్గురు పిల్లలు ఉన్న వ్యక్తి పంచాయతీరాజ్ ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హతగా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈనిబంధన మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయిలో పోటీ చేసే అభ్యర్థులకు వర్తించదని అదే చట్టం తెలియచేసింది.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### గౌడ నేతలకు అబ్కారీ శాఖ కేటాయించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త మంత్రివర్గంలో అబ్కారీ శాఖను గౌడనేతలకు కేటాయించాలి. రాష్ట్రఖజానాలో ఈశాఖ నుంచి వచ్చే ఆదాయమే కీలకం. కొత్తగా కొలువుదీరిన ఈ ప్రభుత్వంలో ఇతర సామాజిక వర్గానికి చెందిన నాయకుడి ఈ శాఖను కేటాయించడంతో గౌడ సమాజం కొంత నిరాశకు లోనయ్యారు.

-రంగు శశిగౌడ్, సిద్దిపేట జిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తెలంగాణ ఎన్నికలు గుణపాఠం కావాలి

*డబ్బు ప్రభావం గురించి తెలంగాణ ఎన్నికలు గుణపాఠం నేర్పాయి. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరి స్థాయిని బట్టి వారు డబ్బు ఖర్చు చేశారు. అధికారంలో ఉన్నవారు 1000 నుంచి 3000 రూపాయల వరకు ఇస్తే ప్రధాన ప్రతిపక్షం 500 నుంచి 2000వరకు ఇస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఓటర్లు ఎవరు ఎంత ఇచ్చినా తీసుకున్నారు. ఓటు మాత్రం తమకు నచ్చిన పార్టీ, తనకు నచ్చిన నాయకునికి మాత్రమే వేశారు. ఇదే సమయంలో సంక్షేమ పథకాలు కాపాడలేవని కూడా తెలంగాణ ఎన్నికల ఫలితాలు తెలియచెప్పాయి.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ పాత్రికేయులు

అహంకారం, పెత్తందారితనం, అతిశయం ఓడిపోయింది. తెలుగు రాష్ట్రమైన తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలకొరకు ప్రజలే తమ నేతలనుఎన్నుకొంటారనే విషయాన్ని పాలకులు మరచిపోతే ఫలితాలు ఈవిధంగానే ఉంటాయి. ప్రజాప్రతినిధులను ప్రజలు ఎన్నుకొంటే, ప్రజాప్రతినిధులు తమలో ఒకరిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొంటారు. ఎన్నికైన ముఖ్యమంత్రి తనను ఎన్నుకొన్న ప్రజాప్రతినిధులకు, వారిని ఎన్నుకొన్న ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్న సోయలేకుండా నియంతలా వ్యవహరిస్తే పర్యావసానాలు ఏవిధంగా ఉంటాయో ఎన్నికల ఫలితాలు తెలియచెప్పాయి. ప్రగతి భవన్ లేదా ముఖ్యమంత్రి ప్యాలెస్ ఏదైనా సరే అది ప్రజాస్వామ్యానికి ప్రతీక. కానీ ఇటీవల కాలంలో ముఖ్యమంత్రులు చాలా మంది ముఖ్యమంత్రి భవనాన్ని తమ సొంత కోటగా, తమ రాజప్రసాదంగా భావిస్తూ ప్రజలనే కాదు చివరకు ప్రజాప్రతినిధులను కూడా దరిదాపునకు రానివ్వడం లేదు. ఏసమస్య అయినా తమ ప్రతినిధులను కలిసే పరిష్కరించుకోవాలనే కొత్త ఒరవడికి నాంది పలికారు. గతంలో అంటే 1983 సంవత్సరానికి ముందు వరకు ప్రజలకు సంబంధించిన చాలా సమస్యలు శాసనసభ్యుల స్థాయిలో లేదా మంత్రుల స్థాయిలోనే పరిష్కారం అయ్యేవి. అందువల్ల ప్రజలకు ముఖ్యమంత్రులను కలిసి విన్నవించుకోవాల్సిన అవసరం ఉండేది కాదు. ఒక నూతన ఒరవడితో ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన ఎన్.టి.రామారావు తాను ముఖ్యమంత్రి అయినప్పటికీ నిత్యం అటు ప్రజలకు, ఇటు ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండేవారు. ఒకమాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్యం అంటే ఏమిటో సామాన్యులకు తెలిసే విధంగా పరిపాలన ప్రజల ముంగిటకు తీసుకువచ్చారు. ఆయన తర్వాత ముఖ్యమంత్రులుగా పనిచేసిన నేదురుమల్లిజనార్ధన రెడ్డి, చంద్రబాబు నాయుడు, వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి, కె.రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి ఇంచుమించు అదే బాటలో ముఖ్యమంత్రిగా పయనించారు. ప్రధానంగా వై.ఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రతిరోజూ లేదా అవకాశం ఉన్న రోజులలో ఉదయం 8 గంటల నుంచి ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలను తన నివాస గృహం వద్ద కలిసి, వారి సమస్యలను తెలుసుకొనేవారు. ఎన్.చంద్రబాబునాయుడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, రాష్ట్రం విడిపోయిన తర్వాత నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రి అయిన సమయంలో సచివాలయంలో ఇంచుమించు ప్రతిరోజూ సామాన్య ప్రజలను కలిసేవారు. అమరావతిలో నూతనంగా నిర్మించిన సచివాలయంలో ప్రజలతో ములాఖత్ కోసం ప్రత్యేక ఛాంబర్‌ను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రిని కలిసి తమ ఇబ్బందులను చెప్పుకోవాలనుకొనే సామాన్యులు ఉదయాన్నే వచ్చి ఆ ఛాంబర్‌లో ఎదురుచూసేవారు. సచివాలయానికి సమయానికి వచ్చినా లేదా కొంచెం ఆలస్యంగా వచ్చినా చంద్రబాబు




తప్పనిసరిగా ప్రజలు ఎదురు చూస్తున్న ఛాంబర్‌కు వెళ్లి వారి సమస్యలు విన్న తర్వాత మాత్రమే తనకార్యాలయానికి వెళ్లేవారు. ప్రస్తుతం ముఖ్యమంత్రులను కలవడం సామాన్యులకే కాదు, ప్రజాప్రతినిధులకు, కొన్ని సమయాలలో మంత్రులకు కూడా బ్రహ్మపళయంగా మారింది. ఆత్మగౌరవం అనేది మనిషి అనే ప్రతివ్యక్తికి ఉంటుంది. చేస్తున్న వృత్తి, ఉద్యోగం వ్యాపారం నిర్వహించే వారికే కాకుండా చివరకు ముష్టి ఎత్తుకు జీవించేవారికి కూడా ఆత్మాభిమానం ఉంటుంది. ఎవరి స్థాయికి తగినట్టు వారు గౌరవంగా జీవించడానికి ఇష్టపడతారు. ఒకసారి మనం ముష్టి వేయడానికి చిరాకు ప్రదర్శిస్తే ఆ ముష్టివాడు మరల మనవైపు కూడా రాడు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించి విఫలమైన, అవమానానికి గురైన మంత్రులు, శాసనసభ్యులు, పారిశ్రామికవేత్తలు, వాణిజ్య వేత్తలే కాదూ సామాన్య ప్రజలకు మనసు అవమానం గూడుకట్టుకొని ఉంటుంది. పాలకుల పట్ల అసంతృప్తి ఉన్నప్పటికీ వారి అధికారం, పోలీసుబలం గుర్తుకు వచ్చిమౌనంగా ఉండిపోతారు. గతంలో ముఖ్యమంత్రులు ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడు విలేకరుల సమావేశం నిర్వహించేవారు. అవకాశం మేరకు ప్రెస్‌క్లబ్‌లు నిర్వహించే 'మీట్ ద ప్రెస్' కార్యక్రమంలో కూడా పాల్గొని పాత్రికేయుల ప్రశ్నలకు ఓపిగా సమాధానం చెప్పడమే కాకుండా వారితో స్నేహ సంబంధాలు కొనసాగించేవారు. కానీ ప్రస్తుత తెలుగు రాష్ట్రాల్లో అందుకు భిన్నమైన సంస్కృతిని ప్రారంభించారు. తెలంగాణ నేత కె.చంద్రశేఖర్ రావు ఒకటి, రెండు పర్యాయాలు విలేకరుల సమావేశాలు నిర్వహించినా, విలేకరులు చెప్పింది రాసుకోవాలే కానీ, ఎదురు ప్రశ్నించకూడదు అనే ధోరణి ప్రదర్శిస్తారు. కొంతమంది నాయకులకు తమ వద్దకు వస్తే వారిని కనీసం పేరు పెట్టి పిలవడానికి కూడా ఇష్టం ఉండదు. ఇటువంటి వారికి సమాధానం చెప్పడానికి సామాన్యులకున్న ఒకే ఒక ఆయుధం ఓటు. ఆ ఓటు ద్వారా తనలో గూడుకట్టుకొని ఉన్న అసంతృప్తిని తొలగించుకొని సంతృప్తి చెందే ప్రయత్నం చేస్తారు. డబ్బు ప్రభావం గురించి తెలంగాణ ఎన్నికలు గుణపాఠం నేర్పాయి. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరి స్థాయిని బట్టి వారు డబ్బు ఖర్చు చేశారు. అధికారంలో ఉన్నవారు 1000 నుంచి 3000 రూపాయల వరకు ఇస్తే ప్రధాన ప్రతిపక్షం 500 నుంచి 2000వరకు ఇస్తూ కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఓటర్లు ఎవరు ఎంత ఇచ్చినా తీసుకున్నారు. ఓటు మాత్రం తమకు నచ్చిన పార్టీ, తనకు నచ్చిన నాయకునికి మాత్రమే వేశారు. ఇదే సమయంలో సంక్షేమ పథకాలు కాపాడలేవని కూడా తెలంగాణ ఎన్నికల ఫలితాలు తెలియచెప్పాయి. తెలంగాణలో ఎంతో గొప్పగా రైతుబంధు, దళితబంధు పథకాలతో పాటు కల్యాణలక్ష్మి, బాలిక సంరక్షణ వంటి ఎన్నో పథకాలు అమలు చేసినట్టు ప్రచారం జరిగింది. కానీ ఆ పథకాలు ఓట్లను సంపాదించలేకపోయాయి. ఎందుకంటే సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందచేయడం అసాధ్యం. అంతేకాకుండా లబ్ధిపొందినవారుకూడా సోషల్ మీడియా ప్రభావంతో నాయకులెవ్వరూ తమ సొంత డబ్బులు ఇవ్వడం లేదని ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన డబ్బునే తిరిగి మనకు అందిస్తున్నారనే విషయం అర్థం చేసుకుంటున్నారు. ఇదే సమయంలో నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదల, ఇతర రాష్ట్రాలతో పోల్చుకొన్నప్పుడు తెలుగురాష్ట్రాలలో ధరలు ఎక్కువగా ఉండటం వంటి అంశాలను అవగాహన చేసుకుంటున్నారు. అంతేకాకుండా ఎన్నికల సమయంలో ప్రజలందరూ ఓటువేసినా అధికారం ఎవరికి ఉపయోగపడుతోంది. కీలక పదవులను ఏసామాజిక వర్గం వారు అనుభవిస్తున్నారు వంటి అంశాలను గమనిస్తూనే ఉన్నారు. ◆

# ట్రక్ డ్రైవర్ల వెతలు తీరేనా! వేతనాలు పెరిగేనా?

డి. మోహనరావు

డిసెంబర్ 10తేదీన కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ గెజిట్ నోటిఫికేషన్‌లో ట్రక్ డ్రైవర్లకు మెరుగైన వాతావరణం కల్పించాలనే దృష్టితో 2025 సంవత్సరం నుండి నూతనంగా తయారు చేసే యన్2, యన్3 ట్రక్కుల డ్రైవర్ కేబిన్లో ఎయిర్ కండిషన్ తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టం చేసింది. దీనివలన వేడి వాతావరణంలో పనిచేసే డ్రైవర్లకు అలసట తగ్గి మరింత పని సామర్థ్యం పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇది చాలా మంచి నిర్ణయం. దేశ రవాణాలో డ్రైవర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. దేశంలో 8 మిలియన్లకు పైగా ట్రక్ డ్రైవర్లు ఉన్నారు. వ్యవసాయరంగం తరువాత మనదేశంలో అత్యధిక ఉపాధిని కల్పిస్తున్న రంగం రవాణా రంగం. భారత ట్రక్కింగ్ పరిశ్రమ, దేశ ఆర్థిక వ్యవస్థ శక్తి కేంద్రంగా ఉంది. జిడిపికి ఆరుశాతానికిపైగా దోహదం చేస్తుంది. మిలియన్ల మందికి జీవనోపాధిని అందిస్తుంది. డ్రైవర్లు చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. వారికి ఆహారం, నిద్ర, విశ్రాంతి తీసుకోవడానికి తగు సమయం దొరకడం లేదు. డ్రైవింగ్ సమయంలో వారు నడుపుతున్న ట్రక్కే వారికి ఇల్లు, ఇంకా జాతీయ రహదారుల్లో ట్రక్కుల డ్రైవర్లు చాలా సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించి వాళ్లకి నాణ్యమైన డ్రైవింగ్ అనుభవాన్ని, జీవితంపై భరోసా ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది. 2022 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం, భారతదేశం తన దేశీయ సరుకులో 70 శాతం రోడ్డు మార్గం ద్వారా రవాణా చేయబడుతుంది. భారతీయ రహదారులపై తిరుగుతున్న ట్రక్కుల సంఖ్య 2022లో నాలుగు మిలియన్ల నుండి 2050 నాటి డిసెంబర్ 10 తేదీకి 17మిలియన్లకు చేరుకుంటుందని నివేదికలు చెబుతున్నాయి. 2.2 ట్రిలియన్ టన్నుల కిమీగా ఉన్న ఈ ప్రస్తుత డిమాండ్ 2050 నాటికి నాలుగు రెట్లు అనగా 9.6 ట్రిలియన్ టన్నుల కిమీకి పెరుగుతుందని అంచనా. భారతదేశంలో 2.8 మిలియన్ల ట్రక్కులు సంవత్సరానికి 100 బిలియన్ కిలో మీటర్లకు పైగా ప్రయాణిస్తాయి. ట్రక్కులు వాల్యూమ్ ప్రకారం రహదారి వాహనాలలో రెండు శాతం మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ ఈ అభివృద్ధి చెందుతున్న రంగం సంక్లిష్టమైన సవాళ్ల శ్రేణిని ఎదుర్కొంటుంది. ప్రతిఒక్కటి పరిష్కారానికి ప్రత్యేకమైన విధానాన్ని కోరుతుంది. జాతీయ రహదారులలో ప్రయాణం చేస్తున్న ట్రక్ డ్రైవర్లు సరుకులను తక్కువ కాలంలో సుదూర ప్రాంతానికి చేర్చాలని ఒత్తిడి ఉంటుంది. దీని మూలాన రోజులో ఎక్కువ గంటలు డ్రైవింగ్ చేయవలసి ఉంటుంది. ఈ కారణాన్న వాహన వేగాన్ని పెంచుతారు. చాలా మంది డ్రైవర్లు రోజుకు 14 గంటల వరకు డ్రైవింగ్ చేస్తున్నట్లు కొన్ని పరిశోధనలో తేలింది. ప్రమాదాలు పెరగడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. గణాంకాలు చూస్తే భారతదేశంలో రోడ్డు ప్రమాదాలు 2022వార్షిక నివేదిక ప్రకారం 2022లో మొత్తం రోడ్డు ప్రమాదాలలో 32.9 శాతం (1,51,997) మొత్తం మరణాలలో 35.7శాతం (55,571) జాతీయ రహదారులపైనే జరిగాయి. నాన్‌స్టాప్ ట్రావెల్ కారణంగా 50శాతం ట్రక్ డ్రైవర్లు డ్రైవింగ్ సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కువ గంటలు కూర్చోవడం వల్ల కూడా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. చాలా మంది నిరక్షరాస్యులు కావడం వలన స్థానిక భాషతెలియకపోవడం వలన అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రయాణం మధ్యలో అనారోగ్యానికి గురైతే ఆర్థిక పరిపుష్టిలేక సరైన వైద్యసేవలు పొందలేకపోతున్నారు. వాహనాలు మొరాయించినా, ప్రమాదాలకు గురైనా చాలా ఇబ్బందులు పడవలసి ఉంటుంది. కొన్ని మార్గాలలో దారి దోపిడీలు కూడా జరుగుతున్నాయి. ట్రక్కులలో సరుకును అపహరించుకుపోతున్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లకు నెలవారీ జీతాలు ఉండవు. ట్రిప్పుకు వెళ్లిన రోజుకు మాత్రమే వేతనాలు పొందుతున్నారు. వీళ్ల కుటుంబాన్ని పోషించలేకపోతున్నారు. దీని మూలాన యువత ఈ రంగాన్ని శాశ్వత ఉపాధి మార్గంగా ఎంచుకోవడానికి వెనుకాడుతున్నారు. మనదేశంలో ట్రక్ డ్రైవర్ సగటు జీతం సంవత్సరానికి 3,14,600 (నెలకు 17,040) ఇది భారతదేశంలోని జాతీయ సగటు జీతంకంటే 72,900 (-19శాతం) తక్కువ. భారతదేశంలో డ్రైవర్-టు-ట్రక్ నిష్పత్తి ఇప్పటికీ వెయ్యికి 750కంటే తక్కువగాఉంది. ఇది భారతదేశంలోని 25 శాతం నుండి 30 శాతం ట్రక్కులు కొన్ని సమయాలలో డ్రైవర్లు లేకపోవడంవలన ఖాళీగా ఉండిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వీరికి నెలవారీ జీతం వచ్చేటట్టుగా ట్రక్ యజమానులను ఒప్పించాలి. కనీస వేతనం అమలయ్యేటట్లు చూడాలి. హైవే పెట్రోలింగ్ పెంచి దారి పొడవునా వీరు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి. డ్రైవర్ల కోసం రాత్రిపూట నిద్రించేందుకు వసతి సౌకర్యం ఏర్పాటు చేయాలి. హైవే పక్కన ప్రతీ 400 కిలోమీటర్లకు ప్రత్యేకంగా వీరికోసం ఆస్పత్రులను నెలకొల్పాలి. ప్రతీ ఒక్క డ్రైవర్ ప్రమాద బీమా పరిధిలోకి వచ్చేటట్లు చేయాలి. ◆

# ప్రపంచీకరణ అధ్యాయం ముగిసిందా?

బి.లలితానంద ప్రసాద్

ఈ విషయంలో రెండు విధాల సమాచారం పరస్పరం విరుద్ధంగా సూచిస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచీకరణ నడిచినంత కాలం నడిచింది. ఇక దాని ప్రభావం తగ్గింది. తిరుగు ముఖం పట్టింది. అనే అభిప్రాయం బలపడటం ప్రారంభించింది. అంతర్జాతీయ ఉత్పత్తిలో వాణిజ్యం వాటా 2008లో అత్యున్నత స్థాయికి చేరింది. ఆ వెంటనే ఎదురైన సంక్షోభంలో కూరుకుపోయిన అనంతరం తిరిగి కోలుకోలేదు అనేదిఒకటి. అయితే మరి కొందరు ఆర్థికవేత్తలు ముఖ్యంగా జార్జ్‌టౌన్‌న యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఒరెగాన్కు చెందిన వారు ఇందుకు వ్యతిరేక కథనాలు చెబుతున్నారు. వారి ప్రకారం అనేక వస్తువులు, సరుకులు మరింత ఎక్కువగా, మరింత అధిక దూరాలకు రవాణా అవుతున్నాయి అంటున్నారు. వీరి ప్రకారమైతే ప్రపంచీకరణ తిరుగుముఖం అనేది అసాధ్యం. మరి ఈ రెండింటిలో ఏది వాస్తవం? ప్రపంచ వాణిజ్య ప్రాధాన్యత కొలమానం డాలర్ల రూపంలో ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఎగుమతులు దిగుమతులు విలువను ప్రపంచ జిడిపితో విభజించగా వచ్చే ఫలితాన్ని బట్టి లెక్కకడతారు. ఈ దామాషా లేక నిష్పత్తి 1990లోని 38శాతం నుండి 2008లో 61 శాతానికి పెరిగింది. ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రపంచానికి ఇదొక స్వర్ణయుగం. 1991లో సోవియెట్ విచ్ఛిన్నం, సామ్యవాద ప్రభావం తగ్గటంతో నూతన వాణిజ్యానికి అన్ని తలుపులు తెరుచుకున్నాయి. 1995లోప్రపంచ వాణిజ్య సంస్థ ప్రారంభమైంది. 2001లో చైనా ఇందులో చేరింది. దానితో ప్రపంచంలో అత్యధిక జనాభా ఇందులో భాగస్వామి అయింది. 2007-09లో ఆర్థిక సంక్షోభం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ప్రపంచమంతా అనూహ్య ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతోంది. ప్రపంచీకరణ కొనసాగుతుందో లేదో అనే ప్రశ్నలనేకం రేకెత్తించింది. ఒక పక్క ఆర్థికవేత్తలు వాణిజ్యాన్ని డాలర్ల రూపంలో కొలుస్తూ ఉండగా రవాణాదారులు దీన్ని టన్నులు, కిలోమీటర్ల పరిభాషలో నిర్ధారిస్తున్నారు. దీనిప్రకారం మొత్తం ఎన్ని టన్నుల బరువు సరుకు ఎంత దూరం ప్రయాణించింది లేక రవాణా జరిగిందని దాని ప్రకారం నిర్ధారిస్తారు. మచ్చుకి ఐదు టన్నులు ఒక కిలోమీటర్ అయితే అదే రెండుటన్నులు 50 కిలోమీటర్లు లేక ఒక టన్ను వందరెట్లు. అమెరికన్ బ్యూరో ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ ఈ టన్ను కిలో మీటర్లనీ ఉపయోగించింది. దీన్ని రోడ్డు రైలు విమానాలతో సరిపోల్చింది. ఒక షిప్పింగ్ ఎగ్జిక్యూటివ్ మాటల్లో ఈ గణాంకాల్లో గ్రాహ్యం అయ్యేది. ఎంత రవాణా అవుతుంది. ఎంత దూరం అవుతుంది. ఇది



రెండు రకాల సమాచారం ఇస్తుంది. యూనివర్సిటీ ఆర్థిక వేత్తలు ఈ వేసవిలో ఈ ప్రమాణం ప్రకారం ప్రపంచ వాణిజ్యాన్ని గణనలోకి తీసుకుని పత్రం సమర్పించారు. వారు ప్రకటించిన ప్రకారం ప్రపంచ జిడిపి 2008లో గరిష్టానికి చేరింది. టన్ను కిలోమీటర్ల వాణిజ్యం 49శాతం, 55 ట్రిలియన్ల 2008లో నుండి 2019నాటికి 82 ట్రిలియన్లు అయింది. ప్రపంచ ద్రవ్యోల్బణం పరిగణనలోకి తీసుకున్నా జిడిపివృద్ధి 18శాతం ఈ కాలంలో ఈ సంఖ్యలు కొవిడ్ మహమ్మారి కారణంగా 2020లో కొంత మేర తగ్గాయి. ఇక్కడ రేకెత్తించే సందేహం ఒక పక్క టన్నుకి మరోపక్క వాటి రవాణా దూరం పెరిగినప్పుడు ప్రపంచ వాణిజ్యం తగ్గినట్లు ఎలా అవుతుందనేది? దీనికి స్పష్టమైన కారణం రవాణా అయిన వాటి విలువ గణనీయంగా టన్నుకు అత్యంత చౌక అయినప్పుడే ఇది సాధ్యం. అలాగే వాటి ధర టన్నుకి దారుణంగా పడిపోయినప్పుడుమాత్రమే. వస్తువు లేక సరుకులు వాణిజ్యంలో మార్పులు తక్కువ విలువగలవి కావడం లాంటివి కారణం. అవి సహజంగా ముడి పదార్థాలు లాంటివి. అలాంటి కొన్నింటి మిశ్రమం కావచ్చు. ఒకసారి ప్రపంచ వాణిజ్య ముఖచిత్రాన్ని పరిశీలించితే 40 అడుగుల కంటైనర్లతో ఒడల నిండా కంటైనర్‌షిప్పు ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ వాస్తవానికి కేవలం 13శాతం మాత్రమే ప్రపంచ నౌకారవాణాకు వెస్సెల్స్ ఉపయోగిస్తున్నట్లు అవి తుదిఉత్పత్తులు రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. వీటి రవాణావ్యయం హెచ్చు. 75శాతం సరుకు రవాణా నౌకలు బల్క్‌సరుకు అయిన వ్యవసాయ ఉత్పత్తులు, ముడి పదార్థాలు, రిఫైండ్ పెట్రోలియం రవాణా చేస్తుంటాయి. ఇతర ఆర్థిక వేత్తలు కూడా ప్రపంచీకరణ, జిడిపి వాణిజ్యాలను తగు రీతిలో పరిగణించడం లేదు అంటున్నారు. 2008లో వాణిజ్య విలువ అతిగా కనిపించడానికి కారణం అప్పటి ముడిపదార్థాలు అతి ఖరీదుగా ఉండటం అసలు కారణం. అదే ఆర్థిక సంక్షోభంలో వాణిజ్యం విలువ పడిపోయింది. కానీ ముడి పదార్థాల పరిమాణం క్రమంగా పెరుగుతూనే ఉంది. అంతర్జాతీయ వాణిజ్యంలో సర్వీసెస్ వాటిలో దేశాంతర ఆర్థిక సేవలు, టెలికమ్యూనికేషన్, మేధోసంపత్తిలాంటివి కొలమానం. కష్టమైనా అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయి. ఈ వివరాల ప్రకారం ప్రపంచీకరణ అనేది అనేకులు భావిస్తున్నట్లు ఏమి ముగియడం లేదు. అలా అని దీన్ని పూర్తిగా అహేతుకం అనడానికి లేదు. దీని నుండి పూర్తిగా బయట పడినట్లయితే ఐదు సంవత్సరాల క్రితం నిరాశ వాదంనుండి బయటపడవచ్చు అంటున్నారు డగ్లస్ ఇర్విన్, డార్ట్‌మౌత్ కాలేజీలో వాణిజ్య చరిత్రకారుడుఈ వాణిజ్య విలువ తగ్గినా వాటి పరిమాణం పెరుగుతున్నందున రవాణా దూరం పెరుగుతున్నందున వీటిని తప్పక పరిగణించాలి. పైగా ప్రపంచం పరస్పరం ఆధారం వీడిమనలేదు. ఈ సందర్భంలో సరఫరా గొలుసులు అవరోధాలను, అడ్డంకులను, సవాళ్లను కూడా వివరించారు. వాటిని ఎదుర్కోగలగాలి. ◆

13-12Pg5:Layout 1 1/1/02 5:56 AM Page 1





# ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయండి

## టిఎంసినేత మహువాకు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 12:** లోక్‌సభలో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు ఎదుర్కొన్న టిఎంసి నేత మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తన అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ మహువాకు నోటీసులు అందాయని మీడియా కథనాలు పేర్కొన్నాయి. 30 రోజుల గడువులోగా ఆమె బంగ్లాను ఖాళీ చేయాల్సి ఉంటుందని తెలిపాయి. లోక్‌సభలో ప్రశ్నలు అడిగేందుకు పారిశ్రామికవేత్త హీరానందాని నుంచి మొయిత్రా డబ్బులు, ఖరీదైన కానుకలు తీసుకున్నారని, ఆమె పార్లమెంట్ లాగిన్ వివరాలు దుబాయ్ నుంచి యాక్సెస్ చేశారని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై దర్యాప్తు చేపట్టిన ఎథిక్ కమిటీ మహువా అనైతిక ప్రవర్తన, సభా ధిక్కరణకు పాల్పడ్డారని పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా తన పార్లమెంట్ లాగిన్ వివరాలను బయటి వ్యక్తులకు ఇచ్చినట్లు నిర్ధారించింది. ఈ నివేదికకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. దాంతో ఆమె లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఆమెను సభ నుంచి బహిష్కరిస్తున్నట్లు గత వారం స్పీకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అధికారిక బంగ్లా ఖాళీ చేయాలని లోక్‌సభ హౌసింగ్ కమిటీ మహువాకు నోటీసులుఇచ్చినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే లోక్‌సభ తనపై వేసిన వేటును ఈ తృణమూల్ నేత సుప్రీంకోర్టులో సవాలు చేశారు.

# అమెరికా సరఫరా వ్యవస్థలపై చైనా సైబర్ దాడులు!

**వాషింగ్‌టన్,డిసెంబర్12:** అమెరికాలోని హవాయి రాష్ట్రంలో ఉన్న మౌలిక సదుపాయాల గొలుసు వ్యవస్థపై చైనా హ్యాకర్ల బృందం సైబర్ దాడికి పాల్పడింది. ఈమేరకు 'ది వాషింగ్టన్ పోస్ట్' వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. అమెరికా ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు



ఉటంకిస్తూ ఈ కథనాలన్ని ప్రచురించింది. హవాయి ద్వీపంలోని విద్యుత్, నీరు,ఆయిల్, గ్యాస్ వంటి గొలుసు సరఫరా వ్యవస్థలో అంతరాయం కలిగించాలని చైనా ఈ దాడులకు పాల్పడినట్లు తెలిపింది. వీటితోపాటు టెక్సాస్ విద్యుత్ గొలుసు సరఫరా వ్యవస్థలోకి ప్రవేశం చేందుకు హ్యాకర్లు ప్రయత్నించారని వెల్లడించింది. చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి అనుబంధంగా ఉన్న హ్యాకర్ల బృందం ఈ దాడులకు పాల్పడినట్లు సమాచారం. గత రెండేళ్లలో అమెరికాలోని పలు మౌలిక సదుపాయల వ్యవస్థలపై ఈ బృందం దాడులకు పాల్పడిందని అధికారులు తెలిపారు. ఈ దాడులను అమెరికా ప్రభుత్వ సైబర్ భద్రతా బృందాలు దాడులకు పాల్పడిందని అధికారులు తెలిపారు. ఈ దాడులను అమెరికా ప్రభుత్వ సైబర్ భద్రతా బృందాలు అడ్డుకున్నాయని దీనివల్ల గొలుసు వ్యవస్థ ఎలాంటి అంతరాయం తలెత్తలేదని వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు మరిన్ని జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ,ఆర్థిక పరమైన గూఢచర్యంలో భాగంగా చైనా ఇలాంటి దాడులకు పాల్పడుతోందని అమెరికా సైబర్ సెక్యూరిటీ విభాగం ఆరోపించింది. 'వోల్ట్ టైఫూన్' పేరుతో చైనా చేస్తున్న ఈ సైబర్ దాడులను ఏడాది క్రితం అమెరికా ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగుల వివరాలు సేకరించడంతోపాటు, గొలుసు సరఫరా వ్యవస్థల్లో అంతరాయం కలిగించేందుకు చైనా ప్రయత్నిస్తోందని తెలిపింది. గతంలో కూడా చైనా పలుమార్లు అమెరికాలోని కీలక సమాచారం లక్ష్యంగా సైబర్ దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే.

### పాక్ సైనికస్థావరంపై ఆత్మాహుతి దాడి

# 23 మంది సైనికులు మృతి

**ఇస్లామాబాద్, డిసెంబరు 12:** అఫ్ఘానిస్తాన్ సరిహద్దుల్లోని పాక్ సైనిక స్థావరంపై మంగళవారం తెల్లవారుజామున ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో కనీసం 20 మందికిపైగా జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్సుల్లోని డేరా ఇస్మాయిల్‌ఖాన్ జిల్లాలో ఉన్న సైనిక స్థావరంపై దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆత్మాహుతి దాడికి బాధ్యత వహిస్తూ పాకిస్థానీ తాలిబన్లు ప్రకటన చేశారు. ఆత్మాహుతి దాడి జరిగిన సమయానికి సైనికులంతా గాఢనిద్రలో ఉన్నారని అధికారులు వెల్లడించారు సాధారణ దుస్తుల్లో ఉండటం వల్ల వీరంతా సైనికులేనా అనేది కచ్చితంగా గుర్తించలేకపోతున్నామని చెప్పారు. కాగా, ఈ ఆత్మాహుతి ఘటనలో మరో 27 మందికి గాయాలయ్యాయని, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. తాత్కాలిక సైనిక స్థావరంగా వినియోగిస్తున్న పాఠశాల భవనం వద్ద పేలుడు పదార్థాలతో కూడిన వాహనాన్ని నిలిపి ఉంచినట్లు గుర్తించారు. పేలుడు ధాటికి మూడు గదులు కుప్పకూలిపోగా.. శిథిలాల కింద చిక్కుకున్న మృతదేహాలను బయటకు తీయడానికి ప్రయత్నిస్తున్నారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగేఅవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పాకిస్థాన్ తాలిబన్లకు చెందిన తెహ్రీక్-ఇ-జిహాద్ పాకిస్థాన్ మంగళవారం తెల్లవారుజజామున 2.30 గంటలకు ఆత్మాహుతి దాడికి తామే పాల్పడినట్లు ప్రకటించింది. ఈ ఘటనపై పాకిస్థాన్ సైన్యం ఇప్పటి వరకూ స్పందించలేదు. పాక్‌లో ఇటీవల ఉగ్రవాదుల దాడుల ఘటనలు పెరుగుతూ ఉన్నాయి. ముఖ్యంగా అఫ్ఘ్ నిస్తాన్ సరిహద్దుల్లో తాలిబనున్ల రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి పెద్దసంఖ్యలో ఉగ్రదాడులు నమోదవుతున్నాయి. అఫ్ఘాన్ నుంచి 2021లో అమెరికా బలగాల ఉపసంహరణ తర్వాత పోరుగున్న వారి తిరుగుబాటు విజయంతో ఇస్లామిక్ యోధులు ధైర్యంగా ఉన్నారని



విశ్లేషకులు అంటున్నారు.

గత యేడాది పోల్చితే ఈ యేడాది ప్రథమార్థంలోనే దాదాపు 80 శాతం దాడులు పెరిగినట్టు పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ నివేదించింది. సరిహద్దుల వెంబడి ఉగ్రవాద గ్రూపుల కార్యకలాపాలు కొనసాగుతున్నాయన్న పాక్ ఆరోపణలను తాలిబన్లు తరుచూ తోసిపుచ్చుతూనే ఉన్నారు. తాలిబన్ భావజాలాన్ని పంచుకునే తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టిటిపి)తో పాక్ పెనుముప్పును ఎదుర్కొంటోంది. ఈ యేడాది జనవరిలో ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల రాజధాని పెషావర్ నగరంలో 80 మంది పోలీసుల చావుకు కారణమైన మసీదు బాంబు పేలుళ్ల వెనుక టిటిపి హస్తం ఉంది. సెప్టెంబరులో దేశీయ పర్యాటకులకు ప్రసిద్ధి చెందిన చిత్రాల్‌లో వందలాది టిటిపి ఉగ్రవాదుల దాడిలో నలుగురు సైనికులు మరణించారని ఇస్లామాబాద్ తెలిపింది.



# శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠకు 60 గంటలపాటు పూజలు

**లక్నో, డిసెంబర్ 12:** అయోధ్యలో శ్రీరాముడు కొలువుదీరడానికి ఇక 40 రోజులు మాత్రమే ఉంది. ప్రధాని నరేంద్ర మోడీ 2024 జనవరి 22న శ్రీరాముని విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ చేయనున్నారు. కాశీ పండితులు లక్ష్మీకాంత దీక్షిత్ నేతృత్వంలో 121 మందికిపైగా వేద పండితుల బృందం జనవరి 16 నుండి 22 వరకు రామాలయంలో పూజలు నిర్వహించనున్నారు. శ్రీరాముని విగ్రహ ప్రాణప్రతిష్టకు ముందు యాగంతో పాటు నాలుగు వేదాల పఠనం ఇలా మొత్తం 60 గంటలపాటు వివిధ పూజాది కార్యక్రమాలు జరగనున్నాయి. శ్రీరామునికి 56 రకాల ప్రసాదాలు సమర్పించిన తర్వాత ప్రధాని మోడీ శ్రీరామునికి ఘనమైన హారతినిస్తారు. జనవరి 17న ఉదయం ఎనిమిది గంటలకు ప్రాణ ప్రతిష్టా కార్యక్రమం ప్రారంభమై, మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొనసాగనుంది. అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు వివిధ పూజలు తిరిగి ప్రారంభమై రాత్రి 9.30 గంటల వరకు కొనసాగనున్నాయి. అంటే జనవరి 16 నుండి 22 వరకు ప్రతిరోజు దాదాపు 10 నుండి 12 గంటలపాటు రామాలయంలో పూజలు జరగనున్నాయి. జనవరి 22న బాల శ్రీరాముడు గర్భగుడిలో కొలువుదీర నున్నాడు. ఈ పూజాదికాల కోసం ఆలయ ప్రాంగణంలో పలు మండపాలు, హోమగుండాలు ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన సాయుధ బృందం అయోధ్యలో త్వరలో ప్రారంభం కానున్న అంతర్జాతీయ విమానాశ్రయానికి భద్రతను అందించనుంది. డిసెంబర్ నెలాఖరు లోగా విమానాశ్రయం మొదటి దశ పూర్తవుతుంది. అనంతరం ప్రధాని నరేంద్రమోడీ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు.



# ఒమర్ అబ్దుల్లాకు షాక్

## విడాకుల పిటిషన్ కొట్టివేసిన ఢిల్లీ హైకోర్ట్

**శ్రీనగర్, డిసెంబర్ 12:** తనకు విడాకులు కావాలంటూ కోర్టుకెక్కిన నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు, జమ్మూకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన విజ్ఞప్తిని ఢిల్లీ హైకోర్టు కొట్టేసింది. ఈ కేసులో కింది ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. ఒమర్ అబ్దుల్లాపై ఆయన భార్య పాయల్ అబ్దుల్లా చూపిన క్రూరత్వం ఏమీ లేదని, దీంతో వారికి విడాకులు ఇవ్వడం కుదరదని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తున్నట్లు ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఒమర్ అబ్దుల్లా దాఖలు చేసిన పిటిషన్‌లో తన భార్య ఆయనపై క్రూరంగా ప్రవర్తించింది అనడానికి ఎలాంటి స్పష్టమైన ఆరోపణలు లేవని ఢిల్లీ హైకోర్టు అభిప్రాయపడింది. దీంతోపాటు కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై వేసిన అప్పీల్ పిటిషన్‌లో కూడా ఎలాంటి మెరిట్స్ లేవని పేర్కొంది. దీంతో విడాకులు మంజూరు చేయాలంటూ ఒమర్ అబ్దుల్లా వేసిన అప్పీల్ పిటిషన్‌లో కూడా ఎలాంటి మెరిట్స్ లేవని పేర్కొంది. దీంతో విడాకులు మంజూరు చేయాలంటూ ఒమర్ అబ్దుల్లా వేసిన ఈ అప్పీల్‌ను డిస్మిస్ చేస్తున్నామని జస్టిస్ సంజీవ్ సచ్‌దేవ, జస్టిస్ వికాస్ మహాజన్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం తీర్పు వెలువరించింది. గత కొంతకాలంగా ఒమర్ అబ్దుల్లా, ఆయన భార్య పాయల్ అబ్దుల్లా మనస్పర్థలు చెలరేగడంతో వారు ప్రస్తుతం విడివిడిగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఒమర్ అబ్దుల్లా తమకు విడాకులు మంజూరు చేయాలని కోరుతూ కోర్టుకెక్కారు. అయితే పాయల్ అబ్దుల్లా రాజస్థాన్ కాంగ్రెస్ అగ్రనేత సచిన్ పైలట్ సోదరి కావడం గమనార్హం. మరోవైపు జమ్మూకాశ్మీర్ మాజీ సిఎం ఫరూక్ అబ్దుల్లా కుమార్తె, ఒమర్ అబ్దుల్లా సోదరి అయిన సారా అబ్దుల్లాను సచిన్ పైలట్ ప్రేమ వివాహం చేసుకోవడం మరో విశేషం.

అయితే సచిన్ పైలట్, సారా అబ్దుల్లా కూడా విడాకులు తీసుకున్నట్లు ఇటీవలే తెలిసింది. రాజస్థాన్ ఎన్నికల సందర్భంగా సచిన్ పైలట్ దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లో ఈ విషయం వెల్లడైంది. ఎన్నికల అఫిడవిట్‌లో లైఫ్ పార్ట్‌నర్ గురించి వివరాలు అడిగిన స్థానంలో డైవర్స్‌డ్ అని సచిన్ పైలట్ పేర్కొనడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. అయితే సచిన్ పైలట్, సారా అబ్దుల్లా ఎప్పుడు విడిపోయారు అనేది మాత్రం తెలియరాలేదు. 46 యేళ్ల సచిన్ పైలట్ తన భార్య నుంచి విడిపోయిన విషయాన్ని ఇప్పటివరకు బహిరంగంగా వెల్లడించలేదు.

# వివేక్ రామస్వామిని చంపేస్తానని బెదిరింపులు



**వాషింగ్టన్, డిసెంబరు 12:** రిపబ్లికన్ పార్టీ తరపున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ రామస్వామికి బెదిరింపులు వచ్చాయి. ఓటర్ నోటిఫికేషన్‌కు ప్రతిస్పందనగా ఓ వ్యక్తి వివేక్‌ను చంపేస్తానంటూ సందేశం పంపాడు. అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ ప్రచారంలో భాగంగా రాబోయే ఈవెంట్ల సమాచారం గురించి ఓటర్లకు నోటిఫికేషన్లను పంపించారు. దీనికి వచ్చిన స్పందనల్లో ఓ వ్యక్తి వివేక్‌ను చంపేస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. రాబోయే ఈవెంట్లు తనకు మంచి అవకాశాన్ని కల్పించబోతున్నాయని, ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరినీ చంపుతానంటూ సందేశం పంపాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు న్యూహాంప్‌షైర్‌లోని డోవర్ నుంచి ఈ సందేశాలు వచ్చినట్లు గుర్తించారు. టైలర్ ఆండర్సన్ అనే వ్యక్తి ఈ బెదిరింపు సందేశాలు పంపినట్లు గుర్తించి అరెస్టు చేసినట్లు ఎఫ్‌బిఐ అఫిడవిట్‌లో వెల్లడించింది. నిందితుడిపై నేరం రుజువైతే, ఐదేళ్ల జైలు శిక్షతో పాటు 2.50 లక్షల డాలర్ల జరిమానా పడే అవకాశం ఉంది. తనకు బెదిరింపులు రావడంపై రామస్వామి స్పందించారు. 'బెదిరింపు సందేశాలకు వేగంగా స్పందించి నిందితుడిని అరెస్టు చేసినందుకు దర్యాప్తు సంస్థలకు నా కృతజ్ఞతలు. నా చుట్టూ ఉండి నన్ను రక్షించిన నా బృందాలకు ధన్యవాదాలు' అని తెలిపారు. ఇదిలా ఉండగా, రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారతీయ అమెరికన్లు నిక్కీ హేలీ, వివేక్ రామస్వామితో పాటు ఫ్లోరిడా గవర్నర్ రాన్ డిశాంటిస్, న్యూజెర్సీ మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీలు పోటీ పడుతున్నారు. ఈ రేసులో 60శాతం రిపబ్లికన్ ఓటర్ల మద్దతుతో డొనాల్డ్ ట్రంప్ అగ్రగామిగా ఉన్నారు. రెండో స్థానంలో వివేక్ రామస్వామి కొనసాగుతున్నారు.

# ప్రజలరాకుమారి..రాజస్థాన్ డిప్యూటీ సిఎంగా దియాకుమారి

**జైపూర్, డిసెంబరు 12:** రాజస్థాన్ సీఎం పదవికి పోటీపడిన ప్రజలయువరాణి దియాకుమారికి డిప్యూటి ముఖ్యమంత్రిపదవి లభించింది. అలాగే రాజస్థాన్‌లోనిఎస్సీ కులాల్లోబలమైన నేతగా ఉన్న ప్రేమ్‌చంద్ బైర్వాను కూడా రెండవ డిప్యూటి సిఎంగా బిజెపి హైకమాండ్ ఎంపికచేసింది. దియాకుమారి పాత జైపూర్ రాజకుటుంబానికి చెందినవారే. ఎంపిగా రాజఖ్‌సమంద్ నుంచి ఎన్నికయ్యారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో విద్యాధర్‌నగర్ నియోజకవర్గంనుంచి పోటీచేయాలని బిజెపి హైకమాండ్ ఆదేశించింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన సీతారామ్ అగర్వాల్ 71 వేల ఓట్ల మెజార్టీతో ఓడించారు. జైపూర్ సంస్థానంలో చివరి రాజుగా పాలించిన రెండవ మాన్‌సింగ్ మనుమరాలిగా దియాకుమారికి పేరుంది. దియాకుమారి కూడా ఓట్లను అభ్యర్థించే సమయంలో జైపూర్ కుమార్తెను గెలిపించండి అనే విజ్ఞప్తి చేసారు. రాజకుటుంబంనుంచి వచ్చిన ఆమెతన నియోజకవర్గ వీధులన్నీ కలియతిరిగి ఓటర్లను అభ్యర్థించడంతో ఆమె ఎక్కువగా ఓటర్లను ఆకర్షించారు. అదే ఆమె మెజార్టీకి కారణం అయింది. 2013లో బిజెపిలో చేరిన దియాకుమారి వరుసగా



మూడుసార్లు ఎన్నికయ్యారు. సవాయ్ మాధోపూర్ నియోజకవర్గం నుంచే 2013లో ఎన్నికయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలిచారు. రాజ్‌సమంద్‌నుంచి ఆమె ఇపుడు ఎంపి కూడా అయితే ఇపుడు రాజీనామా చేయాల్సి వస్తోంది. 52 ఏళ్ల దియాకుమారి తన ప్రచారంలో పర్యావరణం, విద్య, ఆరోగ్యం, మహిళాసాధికారతను సాధిస్తానని హామీలిచ్చారు. 2019లో ఆమె ప్రభుత్వ పరిధిలోనినేషనల్ టైగర్ కన్సర్వేషన్ అథారిటీకి కూడా సభ్యురాలిగా ఉన్నారుఎ. ఇక ఎస్సీ వర్గాల ఎమ్మెల్యేగా ఉన్న ప్రేమ్‌చంద్ బైర్వాదుదు అసెంబ్లీ స్థానంనుంచి ఎన్నికయానయరు. నవంబరులో జరిగిన ఎన్నికల్లో ఆయన 35 వేల ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్‌కు చెందిన బాబూలాల్ నాగర్‌పై గెలిచారు. కులాలను సమన్వయం చేసేందుకే బైర్వా పేరును బిజెపి హైకమాండ్ ఎంపికచేసిందని తెలుస్తోంది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా బ్రాహ్మణ వర్గంనుంచి రాజ్‌పుత్‌గా డిప్యూటి సిఎం, ఎస్సీలకు డిప్యూటిసిఎంను ఎంపిక చేయడం వెనుక కులాల సమీకరణాలేనని తెలుస్తోంది. బైర్వా కులస్తులు సహజంగానే కాంగ్రెస్ ఓటర్లు. ప్రేమ్‌చంద్ బైర్వా పేరును ఎంపిక చేయడం వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు బ్యాంకు కూడగట్టడానికేనని తెలుస్తోంది.

### ప్రైవేటు సంస్థల నుంచి అవార్డులు..

# ఉద్యోగులకు కేంద్రం కొత్త రూల్స్



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** ప్రైవేట్ సంస్థల నుంచి అవార్డులు అందుకునే విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. వాటిని అంగీకరించే ముందు సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవలని స్పష్టం చేసింది. ఈ మేరకు అన్ని కేంద్ర ప్రభుత్వ విభాగాలకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీచేసింది. 'ప్రైవేట్ సంస్థలు ఇచ్చే అవార్డులు స్వీకరించే ముందు ప్రభుత్వ ఉద్యోగులు సంబంధిత అధికారుల ముందస్తు అనుమతి తీసుకోవాలి. సదరు ఉద్యోగి పనిచేస్తున్న మంత్రిత్వ శాఖ లేదా విభాగం సెక్రటరీ నుంచి ఈ అనుమతులు పొందాలి. ఇక ప్రభుత్వ కార్యదర్శులు, సెక్రటరీ ర్యాంక్ అధికారులు ఈ అవార్డులు స్వీకరించాలంటే, కేబినెట్ సెక్రటరీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి'అని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేట్ సంస్థల నుంచి అవార్డులు స్వీకరించేందుకు అధికారులు అనుమతులివ్వాలని సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా ఈ అవార్డులు నగదు లేదా ఇతర సదుపాయాల రూపంలో ఉండకూడదని స్పష్టం చేసింది. 1964 నాటి కేంద్ర సివిల్ సర్వీసెస్ నిబంధనల ప్రకారం, ఏ ప్రభుత్వ ఉద్యోగి ప్రైవేటు వ్యక్తుల నుంచి అవార్డులు తీసుకోకూడదు. ఆ ఉద్యోగి గౌరవార్థం జరిగే ప్రైవేటు కార్యక్రమాలకు హాజరుకాకూడదు. అయితే ఈ నిబంధనలను ఆ తర్వాత పలుమార్లు మార్చారు. చివరిసారిగా 2000 సంవత్సరంలో దీనిపై ఉత్తర్వులు జారీచేస్తూ, ప్రైవేట్ సంస్థలు, ట్రస్టులు ఇచ్చే ద్రవ్య ప్రయోజనాల అవార్డులను తీసుకునేందుకు ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతి లేదు అని స్పష్టం చేశారు. అయితే ఈ నిబంధనలను ఉద్యోగులు సరిగా పాటించకపోవడంతో తాజాగా కేంద్రం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. వీటిని ఉద్యోగులంతా తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేసింది.

# ఇది కాంగ్రెస్ మనీ హైస్ట్: 351 కోట్లపై మోడీ ఆగ్రహం



**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ ఎంపి ధీరజ్‌సాహుకు సంబంధించిన కార్యాలయాలపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు జరిపిన దాడుల్లో ఇప్పటివరకూ 351కోట్ల విలువైన నగదు లభించడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాగే సుమారు మూడు కిలోల బంగారు ఆభరణాలను కూడా అధికారులు స్వాధీనంచేసుకున్నట్లు తెలిసిందే. దీనితో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ చెపుతున్నా ఆ పార్టీపై విమర్శలు ఎక్కడా తగ్గలేదు. తాజాగా ప్రధానిమోడీ హస్తం పార్టీపై ట్విట్టర్‌లో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఉండగా మనీహైస్ట్ (పాపులర్‌సిరీస్)అవసరం ఎంరికి ఉందన్నారు. 70 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ లూటీ కొనసాగుతుంటే భారత్‌లై మనీహైస్ట్ లాంటికల్పిత స్టోరీలు ఎవరికి కావాలి అని మోడీ ట్వీట్‌చేసారు. అలాగే కాంగ్రెస్ సమర్పిస్తున్న మనీ హైస్ట్‌పేరిట బిజెపి షేర్‌చేసిన విడియోను జతచేసారు. ఇదివరకూ కూడా సాహు వ్యవహారంపై మోడీ స్పందించారు. ప్రజలనుంచి దోచుకున్న సొమ్మును ప్రతిరూపాయినీ వెనక్కి రప్పిస్తామని ఇది మోడీ హామీ అని ట్వీట్‌చేసారు. కాగా మనీహైస్ట్ సిరీస్‌కు విపరీతమైన క్రేజ్ ఉంది. బ్యాంక్ దోపిడీల నేపథ్యంలో థ్రిల్లింగ్‌గా సాగే వెబ్‌సిరీస్ ఇది. సాహు కంపెనీలో భారీ నగదు లభ్యమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆయన నుంచి వివరణకోరింది. అది ఆయన ప్రైవేటు వ్యవహారమని, పార్టీతో సంబంధం లేదని తెలిపింది. అయితే ఆయన కాంగ్రెస్ ఎంపి అయినందున అంతమొత్తం ఎలా వచ్చిందో అధికారిక ప్రకటన చేయాల్సి ఉందని ఆదేశించింది.

# చరిత్ర తెలియక..దాన్ని తిరగరాస్తున్నారు: అమిత్‌షాకు రాహుల్ కౌంటర్





**న్యూఢిల్లీ,డిసెంబర్12:** దేశ తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను ఉద్దేశించి కేంద్రమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కౌంటర్ ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌కు సంబంధించి రెండు కీలక బిల్లులను రాజ్యసభ అమోదించిన విషయం తెలిసిందే. ఈ బిల్లులపై చర్చ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్‌షా మాట్లాడుతూ గత కాంగ్రెస్ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేవలం ఒకే వ్యక్తి పొరపాటు వల్ల భారత్‌లో జమ్మూకశ్మీర్ భాగం కావడం ఆలస్యమైందంటూ పరోక్షంగా జవహర్‌లాల్ నెహ్రూను ఉద్దేశించి అన్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ భగ్గుమంది. దీనిపై హస్తంపార్టీ నేత రాహుల్ గాంధీ స్పందించారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాలకు హాజరైన అమిత్‌షా వ్యాఖ్యలపై మండిపడ్డారు. పండిట్ నెహ్రూజీ తన జీవితాన్ని ఈ దేశానికి అంకితమిచ్చారు. దేశ ప్రజలకోసం ఏళ్లతరబడి జైల్లో ఉన్నారు. అమిత్‌జీకి చరిత్ర తెలియదు. అందుకే పదే పదే దాన్ని తిరగరాస్తూనే ఉన్నారు' అని రాహుల్ దుయ్యబట్టారు. దేశంలో నెలకొన్న ప్రధాన సమస్యల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీజేపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఆయన అన్నారు. కుల గణన, నిరుద్యోగం, దేశంలోని ధనమంతా ఎవరిచేతుల్లో ఉంది. ఇవన్నీ ప్రధాన అంశాలు. వీటిపై చర్చించేందుకు బీజేపీ భయపడుతోంది. అందుకే వీటి నుంచి పారిపోతోంద్ని అని రాహుల్ ఎద్దేవా చేశారు. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ బిల్లును, జమ్మూకశ్మీర్ రిజర్వేషన్ బిల్లును రాజ్యసభ దాదాపు నాలుగు గంటల చర్చ తర్వాత ఆమోదించింది. ఈ రెండిటినీ లోక్‌సభ గతవారమే ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదంతో ఈ బిల్లులు చట్టంగా మారనున్నాయి. కశ్మీరీ శరణార్థుల నుంచి ఇద్దరిని, పాక్ ఆక్రమిత కశ్మీర్ నిర్వాసితుల నుంచి ఒకరిని శాసన సభకు నామినేట్ చేసేందుకు కొన్ని వర్గాలకు రిజర్వేషన్ ఇచ్చేందుకు ఈ బిల్లులు వీలు కల్పిస్తాయి.

# సిఇసి,ఇసిల హోదాలు యధాతథం

## వివాదస్పదమైన ఈ బిల్లులో కేంద్రం కీలకమార్పులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 12:** కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి తీసుకొచ్చిన బిల్లులో కేంద్రం కీలకమార్పులుచేసినట్లు తెలుస్తోంది. గతంలో మాదిరిగానే సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా సిఇసి ఇతర ఎన్నికల కమిషనర్ల హోదాను కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. విపక్షాలు, మాజీ సిఇసిలనుంచి వచ్చిన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇసిల నియామకాలకు సంబంధించి కేంద్రం ఇటీవలప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామక షరతులు, పదవీకాలం బిల్లు 2023ను ఈ ఏడాది ఆగస్టులో రాజ్యసభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఇందులో ఎన్నికల కమిషనర్ల హోదాలో మార్పులుచేసింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా సిఇసి, ఇసిల హోదా ఉండగా ప్రతిపాదిత బిల్లులో దాన్ని మార్చింది. వీరికి కేబినెట్ సెక్రటరీలతో సమాన హోదాను ఇస్తామని బిల్లులో వెల్లడించింది. దీనితో ఈమార్పును విపక్ష నాయకులు కొందరు మాజీ సిఇసిలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈనిర్ణయం ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బతీసినట్లేనని ఆరోపించారు. అందువల్లనే తాజాగా బిల్లులో కేంద్రం కొన్ని సవరణలు చేసింది. సిఇసి ఇతర కమిషనర్లకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులతో సమానంగా వేతనాలు చెల్లించాలి అని నిర్ణయించారు. ఈ సవరణతో సిఇసి, ఈసీలు పదవుల్లో ఉండగా వారిపై ఎలాంటి సివిల్,క్రిమినల్‌చర్యలు చేపట్టేందుకు వీలుండదు. ఈ బిల్లులోమరో కీలక అంశం కేంద్రప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ నియామకాలు ఎంపికకమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర మంత్రిని తీసుకురావడం ఎన్నికల కమిషనర్ల నియామకాలపై పార్లమెంటులో చట్టం చేసేవరకూ ప్రధానమంత్రి నేతృత్వంలో లోక్‌సభలో విపక్షనేత సిజెని కలిసి ఈనియామకాలు చేయాలని సుప్రీంకోర్టు మార్చిలో తీర్పునిచ్చింది.





అయితే తాజా బిల్లు ప్రకారం ఈ నియామకాల కోసం ప్రధాని నేతృత్వంలో త్రిసభ్య సంఘం ఏర్పాటవుతుంది. దీనిలో లోక్‌సభ విపక్ష నేత ప్రధానినియమించే ఒక కేబినెట్‌మంత్రి సభ్యులుగా ఉంటారు. ఈ ప్రతిపాదిత కమిటీపైనా విపక్షాలు తీవ్ర అభ్యంతరం చెప్పాయి.అయితే దీనిలో కేంద్రం ఎలాంటి మార్పులు తీసుకురాలేదు. ఈబిల్లును ఆగస్టులోనే రాజ్యసభలో ప్రవేశపెట్టగా అప్పుడు దీనిపై ఎలాంటి చర్చజరగలేదు. తర్వాత సెప్టెంబరులో జరిగిన ప్రత్యేక సమావేశాల్లో బిల్లును తీసుకు రావాలని భావించినా అదిసాధ్యపడలేదు.తాజాగా సవరణలతో కూడిన బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

13-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:34 AM Page 1



# విద్యలో ఎపి దేశంలో మూడోస్థానం

## జగన్ పాలనలో చదువుల విప్లవం: మంత్రి కారుమూరి

## రాష్ట్ర అభివృద్ధి కోసం మళ్లీ జగన్ రావాలి: డిప్యూటీ సీఎం రాజన్నదొర

## చోడవరంలో సామాజిక సాధికార బస్సుయాత్ర

**చోడవరం, డిసెంబర్ 12, ప్రభాతవార్త** ఉత్తరాంధ్రలో 3వ విడత సామాజిక సాధికార బస్సు యాత్ర చోడవరం నియోజకవర్గంలో అశేష జనవాహిని మధ్య అపూర్వంగా సాగింది. వేలాది బైక్‌లు, వందలాది కార్లతో ర్యాలీ నిర్వహించి వైసీపీ ప్రజా ప్రతినిధులకు అఖండ స్వాగతం లభించింది. చోడవరం నియోజకవర్గ పరిధిలోని రోలుగుంటలో జై జగన్ అంటూ హర్షధ్వానాలతో ముందుకు




సాగింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి పనులను పరిశీలించారు. వడ్డాది జంక్షన్ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర, పౌర సరఫరాల మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్, ఉత్తరాంధ్ర వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపీలు నందిగాం సురేష్, భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, ఉమాశంకర్ గణేష్, అదీప్‌రాజుతో పాటుగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి హాజరయ్యారు.

**సంక్షేమం, అభివృద్ధి కోసం మరోసారి జగన్ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఉంది : డిప్యూటీ సీఎం రాజన్న దొర**

వడ్డాది జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం కోసం మరోసారి ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలని పిలుపునిచ్చారు. మళ్లీ జగన్ రావాలి... సీఎం జగన్ కావాలి అంటూ సభలో ఆయన నినదించారు. సమరానికి సైనికుల్లా.... అన్నలారా... అమ్మలారా... ముందుకు రండి... వైఎస్సార్ జెండాను ఎగురవేయండి... అంటూ రాజన్న దొర సభా వేదికపై పాటను ఆలపించి ఉత్సాహపరిచారు.

**జగన్ పాలనలో రాష్ట్రంలో చదువుల విప్లవం, విద్యారంగంలో దేశంలోనే 3వ స్థానం : మంత్రి కారుమూరి**

పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా సంక్షేమ పథకాలను అందించాలని సీఎంగా జనగ్ బాధ్యతలు చేపట్టగానే కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారని,అదే బాబు సీఎం కాగానే జన్మభూమి కమిటీలు వేసి వారు చెప్పిన వారికి అందించాలని ఆదేశాలు ఇచ్చారని మండిపడ్డారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పుకునేలా చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు పేరు చెబితే గుర్తుకు వచ్చేది వెన్నుపోట్లు పథకమే,

**బాబు, పవన్ తెలంగాణ బర్రెల అక్కను చూసి బుద్ధి తెచ్చుకోవాలి : ఎంపీ నందిగాం సురేష్**

ఎంపీ నందిగామ సురేష్ మాట్లాడుతూ 40 ఏళ్లకు పైబడి రాజకీయానుభవం, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు బీసీ, ఎస్సీ, ఎస్టీలను అనుమానపరచగా, జగన్ అధికారం చేపట్టిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక సాధికారతను సాధించి చూపారని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం తగ్గిందంటే కారణం జగన్ తాను చేసిన పాదయాత్రలో ప్రజా సమస్యల పట్ల ఆవేదనతో తీసుకున్న చర్యలేనని గుర్తు చేశారు. తాత్కాలికంగా బెయిల్ వచ్చింది కానీ, చేసిన తప్పులకు ఏదోనాడు శిక్షలు తప్పవని న్యాయస్థానాలు పేర్కొంటున్నాయని వివరించారు. బాబు, లోకేష్ సైకోలు కాబట్టే వారిని ఎన్నికల్లో ఓడించారని పవన్ తన రాజకీయా పార్టీని పెట్టి చంద్రబాబుకు అద్దెకి ఇస్తున్నాడని మండిపడ్డారు. జగన్ సింగిల్ గా వస్తూ సవాల్ చేస్తున్నా సరే పొత్తులు లేకుండా రావడానికి బాబు, పవన్‌లకు దమ్ము లేదని ఎద్దేవా చేశారు.

**బాబు పాలనలో వ్యవసాయంలో మైనస్ గ్రోత్, జగన్ ఏలుబడిలో జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్ : మంత్రి ధర్మాన ప్రసాదరావు**

రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రం ఏ పరిస్థితుల్లో ఉందో, నాలుగున్నరేళ్ల కాలంలో సీఎం జగన్ పాలనలో ఏ స్థాయికి వెళ్లిందో అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాబు హయాంలో వ్యవసాయం రంగం మైనస్ గ్రోత్‌లో పడిపోగా, ముఖ్యమంత్రి జగన్ బాధ్యతలు చేపట్టిన తర్వాత 5.56 శాతంతో వ్యవసాయ రంగం పురోగమించిందని కేంద్ర ప్రభుత్వం విరించిందన్నారు.

బాబు హయాంలో వ్యవసాయ రంగం 16వ స్థానంలో ఉంటే వైసీపీ ప్రభుత్వ పాలనలో వ్యవసాయ రంగం 4వ ర్యాంక్‌ను జాతీయ స్థాయిలో కైవశం చేసుకుందని వెల్లడించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో చోడవరంలో వార్ వన్‌సైడ్ అని సామాజిక సాధికార బస్సు యాత్రకు హాజరైన జనసందోహాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు.



# సమనస గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

**- పరామర్శించిన జెసి, జక్కంపూడి, కుడిపూడి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండలం సమనస వెనుకబడిన తరగతుల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం తల్లిదండ్రులు తెచ్చిన బిర్యాని దాచి సోమవారం కూడా వసతి గృహం ఆహారంతో కలిపి తినడంతో మంగళవారం మధ్యాహ్నం సుమారు 15 మంది విద్యార్థులకు కడుపునొప్పి వాంతులతో అనారోగ్యానికి గురయ్యారని హాస్టల్ సూపరింటెండెంట్ శంకర్రావు తెలిపారు. దీంతో సమీప భీమనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రాథమిక కేంద్రం వైద్య సిబ్బంది వైద్య చికిత్సలు అందించడంతో 9 మంది విద్యార్థులు సాధారణ స్థితికి చేరుకున్నారు. వీరిలో 6గురు పరిస్థితిని మరింత అస్వస్థతకు లోనుకావడంతో భీమనపల్లి వైద్యులు సూచన మేరకు అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు సాత్విక్, అభిషేక్‌పాల్, కృష్ణ, డేవిడ్‌రాజు, పి.గౌడ్, ఓ రవిచరణ్‌లకు ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రి నందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, శాసనమండలి సభ్యులు కుడుపూడి సూర్య నారాయణ రావు, రాష్ట్ర ఆహారకమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, జనసేన నేత కొప్పుల నాగమానస, టిడిపి నేత వలవల శివరావు, వైసిపి నేత కుడుపూడి త్రినాథ్ తదితరులు చిన్నారులను పరామర్శించారు. మంత్రి పినిపే విశ్వరూప్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంప్రదించారు.

# వైఎస్సార్సీదుకాణం ఖాళీ ఖాయం

## - 3నెలల ముందుగానే చేతులెత్తేసిన జగన్

## - ఓటమి భయంతోనే వైఎస్సార్సీ రాజకీయ బదిలీలు

## - మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా

**అమరావతి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** తనకు ,తన పార్టీకి ఓటమి ఖాయమని గ్రహించే జగన్‌రెడ్డి మూడు నెలల ముందే పూర్తిగా చేతులెత్తేశారని,ఎన్నికల కోసం కొత్తజిమ్మిక్కులకు పాల్పడుతూ , రాజకీయ నాయకుల బదిలీలకు తెరతీశారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు.



నాలుగున్నరేళ్లుగా ఒక నియోజక వర్గాన్ని అంటి పెట్టుకుని ఉన్నవారు అక్కడే పనికి రాకపోతే మరో నియోజక వర్గంలో ఎలా పనికొస్తారో ఎలా గెలుస్తారో జగన్ రెడ్డిచెప్పాలనారు. మంగళవారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒకచోట చెల్లని కాసులు మరోచోట ఎలా చలామణి అవుతాయో ఆయన చెప్పాలన్నారు. 151 మంది వైకాపా ఎమ్మెల్యేల్లో సగం మంది ఈసారి ఆపార్టీనుంచి పోటీకివిముఖత చూపుతున్నారన్నారు. జగన్‌రెడ్డి ముగ్గురు మంత్రుల్ని ,ఒక మాజీమంత్రిని ఇతర నియోజకవర్గాలకు పంపించారని అన్నారు. చిలకలూరిపేట ప్రజలకు నచ్చనివారు గుంటూరు పశ్చిమంలో ఎలా నెగ్గుకొస్తారన్నారు. పెడన నియోజకవర్గంలో జనం చీకొట్టిన వ్యక్తి, మరో నియోజకవర్గంలో ఎలా పనికొస్తారన్నారని వ్యాఖ్యానించారు. వీటన్నింటికీ జగన్‌సమాధానం చెప్పాలన్నారు. సాక్షాత్తూ మంగళగిరివైకాపా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి మీరు వద్దు..మీ పార్టీవద్దు అని జగన్‌రెడ్డికి మొరపెట్టుకుని వైకాపాకు రాజీనామా చేశారంటే, మిగిలిన ఎమ్మెల్యేల పరిస్థితిఏంటో మున్ముందు ఎలా ఉంటుందో వారే ఆలోచించుకోవాలన్నారు. నాలుగున్నరేళ్లుగా రాజధాని ప్రాంతంలో ఎమ్మెల్యేఆ ఉంటూ, చేయకూడని దారుణాలన్నీ చేసిన ఆళ్ల చివరకు ఓటమి భయంతోనే రాజీనామా చేసి నియోజకవర్గం వదిలి జంప్ అయ్యారన్నారు. అలాగే గాజువాక వైకాపా ఇన్‌చార్జి జంప్ , అలాగే టిడిపి నుంచి వైకాపాలోకి వెళ్లిన ముగ్గురు ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో అడుగుపెట్టి ఇప్పటికే నెలలుగడిచాయన్నారు. వైకాపాలోని 151 మంది ఎమ్మెల్యేల్లో సగం మందికిపైగాసభ్యులు అధికారపార్టీ నుంచి పోటీ చేయటానికి విముఖత చూపుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో ప్రజలే అర్థం చేసుకోవాలన్నారు. చంద్రబాబు కనుసైగ చేస్తే వైకాపాలో సగం మందిఎమ్మెల్యేలు టిడిపిలోకి రావటానికి సిద్ధంగా ఉన్నారని, జగన్‌రెడ్డిని నమ్మినందుకే అధికారపార్టీఎమ్మెల్యేలు ఇతర పార్టీలఅధ్యక్షుల చుట్టూ తిరిగే దుస్థితికి వచ్చారన్నారు. ఇతరపార్టీలు తలుపులు తెరిస్తే వైకాపా కుచెందిన 75మంది ఎమ్మెల్యేలు గోడ దూకటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చాలామంది వైకాపా ఎమ్మెల్యేలు టిక్కెట్లు ఇవ్వకపోయినా పరవాలేదు. తమను టిడిపిలో చేర్చుకోండని చంద్రబాబును బతిమాలుతున్నారని అన్నారు. ఉత్తరాంధ్రలోని ఒక మంత్రి కుటుంబం కూడ టిడిపితో టచ్‌లో ఉందన్నారు. చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇస్తే వైకాపా దుకాణంపూర్తిగా మూతపడటం ఖాయంఅన్నారు. టిడిపితోపాటు జనసేనతో కూడ వైకాపా ఎమ్మెల్యేలు సంప్రదింపులు జరుపుతున్నారని అన్నారు. జగన్‌రెడ్డిని నమ్మినందుకే వైకాపా ఎమ్మెల్యేలకు నేడు ఇతరపార్టీల అధ్యక్షుల కాళ్లుపట్టుకునే పరిస్థితివచ్చిందన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో చాలామంది తమకు పోటీచేసే ఆలోచనలేదని, టిక్కెట్లు కేటాయించవద్దని వైకాపా రీజనల్ఇన్‌చార్జిలకు బహిరంగంగానే చెబుతున్నారని అన్నారు. వైకాపా పని, జగన్‌రెడ్డి పనిఅయిపోయాయని, ఎన్నికలకు మూడు నెలల ముందే చేతులెత్తేసిన రాజకీయపార్టీగా వైకాపా రాష్ట్రచరిత్రలో కొత్తరికార్డు సృష్టించిందన్నారు.

జగన్‌రెడ్డి చేయించిన అన్ని సర్వేలు వైకాపాకు సింగిల్ డిజిట్‌కూడ రాదని తేల్చాయని, జగన్‌రెడ్డి విచ్చలవిడి అవినీతి, దోపిడీతో వైకాపా ఎమ్మెల్యేలు ప్రజలకు ముఖం చూపించలేని దుస్థితికి వచ్చారన్నారు.175 నియోజకవర్గాల్లో పోటీచేసే వైకాపా అభ్యర్థుల్ని ప్రకటించే ధైర్యం జగన్‌రెడ్డికి ఉందా?అని ప్రశ్నించారు. 90రోజుల్లో ఎన్నికలొస్తుంటే ఇంకా ఊకదంపుడు ఉపన్యాసాలు, ఉత్తుత్తి మాటలతో ప్రజల్ని నమ్మించాలని జగన్‌రెడ్డి చూస్తున్నారన్నారు.

జగన్‌రెడ్డిని నమ్మిన పాపానికి ప్రజలు రోడ్డునపడితే, ఉపాధ్యాయులు, ఉద్యోగులు విషం తాగుతున్నారన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది జీతాల కోసం ఆర్తనాదాలు చేస్తున్నారని అన్నారు.

రాష్ట్రమంతా తనకు, తనపార్టీకి ప్రజలు శాశ్వతంగా సమాధికట్టబోతున్నారని జగన్‌రెడ్డి తెలుసుకునేసరికి వైకాపా కథ ముగుస్తుందన్నారు. 2024 ఎన్నికల్లో సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి-జనసేన అద్భుత విజయం సాధించబోతున్నాయని అన్నారు. ఆ కాంబినేషన్‌కు భయపడే జగన్‌రెడ్డి మూడు నెలల ముందే చేతులెత్తేశారన్నారు.

# జగ్గయ్యపేటలో దారుణం: ఐదేళ్ల చిన్నారిని చిత్రహింసలకు గురిచేసిన కసాయి తండ్రి, నాయనమ్మ



బాధిత బాలిక నుండి వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఐ ఆనంద్ కుమార్.

**జగ్గయ్యపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త** :ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో హృదయాలను గాయపర్చే దారుణ సంఘటన చోటుచేసుకుంది. కన్న కూతురిని తండ్రి, నాయనమ్మ చిత్రహింసలకు గురిచేశారు. నివాశిత ప్రాంతవాసులు గమనించి అధికారులకు తెలియజేయటంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. సేకరించిన సమాచారం ప్రకారం పట్టణంలోని నాగమయ్య బజార్‌లో నివాసం ఉంటున్న నక్కల ప్రవీణ్‌కు ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహం కాగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావటంతో విడిపోయి విడాకులు తీసుకున్నారు. అనంతరం నందిగామకు చెందిన తిరుపతమ్మను రెండో పెళ్ళి చేసుకున్నాడు. వీరికి ఒక కుమార్తె జన్మించింది. నాలుగేండ్ల క్రితం తిరుపతమ్మ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే ఐదేండ్ల వయసుగల కూతురుతో తండ్రి ప్రవీణ్, నాయనమ్మ గోవర్ధనమ్మ జీవిస్తున్నారు. వడ్రంగం పనిచేస్తున్న ప్రవీణ్ తన మూడో పెళ్ళికి కూతురు అడ్డు అవుతుందని, అడ్డుతొలగించుకోవాలని బాలికను ఇంటి నుండి బయటకు రానివ్వకుండా ఇంటిలోనే కిటికీలకు తాళ్ళతో కట్టివేస్తూ, ఆహారం సరిగా ఇవ్వకుండా నీరసించి అనారోగ్యానికి గురయ్యేట్లు చేస్తున్నాడు. తాను బయటకు వెళ్ళేప్పుడు కట్టివేసి బకెట్టులో కూర్చోబెట్టి వెళ్ళేవాడు. మంగళవారం చుట్టుప్రక్కల వారికి అనుమానం రాగా స్థానిక యువకులు వాలంటీర్లు, సచివాలయ మహిళా పోలీసు, ఐసిడిఎస్ అధికారులతో కలిసి ఇంటిలోకి వెళ్ళి పరిశీలించగా బాలికను బాత్‌రూమ్‌లో బకెట్టులో కూర్చోబెట్టిన వైనం కన్పించింది. దీంతో బాలిక తండ్రి, నాయనమ్మలను పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ ఆనంద్ కుమార్ విచారణ చేపట్టారు. బాలికను ప్రశ్నించి ఏవిధంగా వారు హింసలు పెట్టారో తెలుకున్నారు. కేవలం పెరుగన్నం పెడుతూ, చేతులు కాళ్ళుకట్టివేస్తూ తనను ఏవిధంగా హింసించారనేది ఎస్ఐ బాలిక నుండి తెలుసుకుని విస్తుబోయారు. కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### ఆర్టీసి బస్సులో లభించిన 870 గ్రాముల గంజాయి

ఏపిఎస్ఆర్‌టిసి బస్‌డిపోకు చెందిన బస్సులో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా రావాణా చేస్తున్న 870 గ్రాముల గంజాయి పొట్లాలు లభించాయి. జగ్గయ్యపేట డిపో బస్సు సోమవారం తిరుపతి వెళ్తున్న సందర్భంగా కావలి పట్టణం వద్ద బస్సులో పోలీసులు తనిఖీ చేసిన సందర్భంలో అనుమానాస్పదంగా రెండు ప్రయాణ సంచులు కన్పించాయి. ఈ సంచులు ఎవరివని పోలీసులు ఆరా తీసినా ఫలితం లేకపోయింది. దీంతో అక్కడి పోలీసులు ఈగంజాయి సంచులను జగ్గయ్యపేట ఆర్టీసి డిపోకు అందజేయాలని సూచించారు. డిపో అధికారులు వాటి తాళాలను తొలగించి పరిశీలించగా మూడు ప్యాకెట్లలో దాదాపు 870 గ్రాముల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే డ్రైవర్ల ద్వారా జగ్గయ్యపేట పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఎస్ఐ డి ఆనంద్ కుమార్ ఈసంఘటనపై కేసు నమోదుచేశారు. ఈ గంజాయి సంచులు ఎవరివి, ఎక్కడి నుండి వీటిని ఎక్కడకు తరలిస్తున్నారనే అంశాలపై విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ ఆనంద్‌కుమార్ తెలిపారు.



# రాయలసీమ బలిజలపై వైఎస్సార్సీ చిన్నచూపు

**-మాజీ టిటిడి బోర్డుసభ్యుడు రమణ**

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమలో బలిజలను అధికార వైసిపి నేతలు చిన్నచూపు చూస్తూ రాజకీయంగా అణగదొక్కుతున్నారని టిటిడి బోర్డుమాజీ సభ్యుడు ఓవి రమణ ఆవేదన వ్యక్తం చేశాడు. టిడిపి అధికారంలోకి వస్తే రాయలసీమలోని అన్ని నియోజకవర్గాలలో బలిజలకు రాజకీయంగా సముచిత స్థానం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మంగళవారం తిరుపతిలోని ఓ హోటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపిలో పనిచేశానని, అయితే ఒక సామాజిక వర్గ నేతలే ముఖ్యనేతలుగా చలామణి అవుతున్నారనాన్నరు. వైసిపిలో అణగదొక్కేధోరణి ఉండటంతోనే పార్టీ వీడానన్నారు.

# తిరుమల సమాచారం



## భారీ వర్షాలతో శేషాచలంపై కమ్ముకున్న మంచు

**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** గతవారం కురిసిన భారీ వర్షాలకు తోడు వాతావరణంలో మార్పురావడంతో కలియుగ వైకుంఠం తిరుమలలో చలితీవ్రత పెరిగింది. ఇటీవల వర్షాలు కురుస్తుండంతో చల్లటిగాలులు వీస్తున్నాయి. తిరుమలలో చలితీవ్రత పెరిగింది. భక్తులు చాలామంది సాయంత్రం 5గంటల తరువాత గదుల నుంచి బయటకు రావాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవడం కనిపిస్తోంది. వసతిగృహాల్లో వేడినీటిని అందించేలా చూస్తున్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, ఫుడ్‌కోర్డుల్లో అన్నప్రసాదాలను వేడివేడిగా అందిస్తున్నారు. తెల్లవారుజాము కూడా మంచు దట్టంగా కమ్మేస్తుండటంతో ఆలయం పరిసరాలు చలివాతావరణం నెలకొంది.

## తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధికి వనరులపై దృష్టి

**- రైతు భరోసా అమలుకు త్వరలోనే విధివిధానాలు**

**- శ్రీవారి సేవలో ఉపముఖ్యమంత్రి భట్టి**



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు,చల్లనిచూపులతో తెలంగాణారాష్ట్రంలో ప్రజాపాలనకు శ్రీకారం జరిగిందని తెలంగాణా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చేయడానికి, పేదప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక వనరులు సమకూర్చుకునే దిశగా అడుగులేస్తామని,విద్యుత్‌శాఖ పనితీరు మెరుగు పరచుకునే రీతిలో పనితీరు సాగిస్తామన్నారు. దశాబ్దకాలం తరువాత తెలంగాణా ప్రజలు అభివృద్ధికి పట్టం గట్టారని, కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని కాపాడుకునేలా ప్రభుత్వం పాలన చేస్తుందన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతోనే తెలంగాణాప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించారన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించే శక్తిని ఇవ్వమని స్వామివారిని వేడుకున్నానన్నారు. తెలంగాణా,ఆంధ్రప్రదేశ్ తెలుగురాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈనెల 28వతేదీ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని భట్టి తెలిపారు. రాష్ట్రంలో రైతు భరోసా అమలుచేయడానికి విధివిధానాలు త్వరలోనే ఖరారుచేస్తామని చెప్పారు. మంగళవారం ఉదయం అతిథిగృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసమేతంగా ఆలయంలోనికిచేరుకున్న ఆయన ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,2024 నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలను అందజేశారు.

# ఇంద్రకీలాద్రిలో భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావుకు దుర్గమ్మ మెమొంటో అందిస్తున్న ఆలయ సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 12, ప్రభాతవార్త' :** విజయవాడ నగర శాస్త్రీయ సంగీత ప్రియులకు మల్లాది సోదరుల గానామృతం భక్తితన్మయత్వంలో ఓలలాడించింది. మినిస్ట్రీ ఆఫ్ టూరిజం భాగస్వామ్యంతో దుర్గమ్మ ఆలయ నేతృత్వంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా దుర్గాఘాట్లో మంగళవారం నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా

**- దుర్గమ్మ సన్నిధిలో విఐపిలు:**

బెజవాడ దుర్గమ్మ ను మంగళవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి మల్లికార్జునరావు దర్శించుకున్నారు. వారికి ఆలయమర్యాదలతో స్వాగతం పలికిన తరువాత దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసి, తదుపరి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- సహస్ర లింగార్చనతో మల్లేశ్వరునికి అభిషేకం :**

దుర్గమ్మ ఆలయంలో దుర్గమ్మకు అర్చకస్వాములు నిత్యోత్సవాలైన ఖడ్గమాల పూజ, కుంకుమపూజ, సుప్రభాతం, చండీహోమం, శాంతికళ్యాణాలను వేదోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా పవిత్ర కార్తీకమాసంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్థిస్తూ వేదోక్తంగా సహస్ర లింగార్చనను నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

# సామాజిక న్యాయంతోనే సాధికారత

**ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా**

**రాజంపేట అర్బన్, డిసెంబరు 12 ప్రభాతవార్త**



రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాలకు సామాజిక న్యాయం చేసి సాధికారత చూపించామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం రాజంపేటలో జరిగిన సమాజిక సాధికార బస్సు యాత్ర ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన జరిగింది. రాజంపేట సాధికార యాత్రలో వేలాదిగా జనం పాల్గొన్నారు. బహిరంగసభలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. సభ అసాంతం ప్రజలు కదలకుండా ఉన్నారు. మధ్య మధ్యలో జై జగన్ నినాదాలతో సభాస్థలి దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు అవుతుందన్నారు. కానీ సామాజిక సాధికారత అన్నది ఒక నినాదంగానే ఉండిపోయిందన్నారు. ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్రంలో జగనన్న పాలనలో సామాజిక సాధికారత ఒక విధానంగా మారిందన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయంతో సామాజిక సాధికారత సాధించి చూపారన్నారు. తక్కువ కులాలుగా చూసి అవమానించిన దుర్మార్గుడు చంద్రబాబు అయితే, వారిని అక్కున చేర్చుకుని వారి జీవితాలు ఉన్నతంగా ఉండాలని అనుక్షణం తపించిపోతున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ మాటలతో సరిపెట్టకుండా ఆలోచనలతో ఆగిపోకుండా, ఆచరణలో అనేక పథకాలతో పేదల ఆర్థికస్థాయిని పెంచారన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
బుధవారం, 13 డిసెంబర్, 2023


## పశ్చిమ క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన ఆడారి


8లో

## చిల్లర పనులు మానుకోవాలి

### - ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



జగదాంబ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

వైసిపి అధినాయకులు ఐదు రూపాయల పేటిఎం చిల్లర కోసం, గత ఐదు సంవత్సరాలుగా ఇలాంటి చిల్లర పోస్టులు పెడుతూ శునకానందం పొందుతూనే ఉన్నారు...ఇలాంటి చిల్లర పనులు ఇప్పటికైనా మానుకోకపోతే మరో వందరోజుల తర్వాత తాడేపల్లి ప్యాలెస్ బయట ఇలాంటి ఫేక్ పోస్టింగుల షాపు పెట్టుకుని బతకాల్సిందేనని టిడిపి నేత, మాజీమంత్రి , ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## కనకమహాలక్ష్మికి స్వర్ణపుష్పార్చన



విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణపుష్పార్చన (అష్టదశ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాతో ప్రత్యేక పూజను ఉదయం ఏడు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు నిర్వహించారు. ఈ పూజలో ఆరు ఉభయ దాతలు పాల్గొన్నారు. పూజ రుసుము 1,116/ గా పేర్కొన్నారు.

**మార్గశిర మాసోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి**

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జనవరి 11వ తేదీ వరకు జరగనున్న మార్గశిర మాసోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయినట్లు జాయింట్ కలెక్టర్, సమన్వయ కమిటీ చైర్మన్ కెయస్ విశ్వనాధన్ సంబంధిత అధికారులకు తెలిపారు. మాసోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తుకుండా గత ఉత్సవాల కంటే మెరుగైన వసతులు ఉండాలని సూచించారు. ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం కనకమహాలక్ష్మి దేవస్థానం సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలకు ప్రముఖులు, సాధారణ భక్తులు దివ్యాంగులు తదిత రులు హాజరయ్యే భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక క్యూలైన్లు ఇప్పటికే ఏర్పాటుచేసినట్లు చెప్పారు. దేవాలయానికి విచ్చేసి భక్తులకు తాగునీరు పారిశుధ్యం – మిగతా 8లో



## స్టీల్‌ప్లాంట్‌ను ఆదుకోండి : ఎంపీ జీవీఎల్



విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం చేయూత అందించాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నర్సింహారరావు కోరారు. మంగళవారం ఆయన రాజ్యసభలో జీరో ఆవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. స్టీల్‌ప్లాంట్ నష్టాలు రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు ఇటు రాష్ట్రం, అటు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలే కారణమన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు ఇనుప ఖనిజం గనులను కేటాయించకుండా తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. సొంత గనులు కేటాయించాలని వైజాగ్‌స్టీల్ యాజమాన్యం చాలా కాలంగా కోరుతోందని చెప్పారు. నాటి కాంగ్రెస్ అధ్యక్షురాలు , రాయ్‌బరేలీ ఎంపీగా ఉన్న సోనియా గాంధీని సంతృప్తి పరిచేందుకు ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో రెండువేల కోట్లతో ఫోర్‌జడ్ వీల్ ప్లాంట్ ఏర్పాటు చేయించిందని ఆరోపించారు. ఈ కారణంగా స్టీల్‌ప్లాంట్ నష్టాల్లోకి వెళ్లిందని, రాయ్‌బరేలీ ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం బలవంతంగా స్టీల్‌ప్లాంట్‌కు 14,500 కోట్ల రుణాన్ని అధిక వడ్డీకి ఇప్పించి మరింత నష్టపోయేలా చేసిందన్నారు. 2021లో ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగసంస్థల నుంచి పెట్టుబడులను ఉపసంహరించాలని నిర్ణయం తీసుకున్నప్పటికీ, విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో ఇంకా అమలుచేయకుండా ఆపటం సంతోషకరమైన విషయమన్నారు. 2022 నుంచి 3వ బ్లాస్ట్ ఫర్నేస్ కూడా పనిచేయడం ఆగిపోయిందని, మరమ్మతుల కోసం అవసరమైన సహాయం అందించాల్సిందిగా కేంద్రాన్ని కోరామని ఆయన వెల్లడించారు.

# లోకేష్‌కు నీరాజనం



- అభిమాన నేతకు నక్కపల్లి సరిహద్దుల్లో ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు
- అడుగడుగునా పలకరింపులు - సమస్యలపై వినతులు
- తమళపాకుతో గజమాల - పాదయాత్రలో హడావిడి చేసిన జనసేన కార్యకర్తలు
- జనానికి అభివాదం చేస్తూ ముందుకు సాగిన యువ నేత
- రెండో రోజు 22 కిలోమీటర్లు సాగిన యువగళం పాదయాత్ర





9లో

**టీడీపీ యువ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఉమ్మడి విశాఖ జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అడుగుపెట్టిన సందర్భంగా మాజీ మంత్రి , ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం లోకేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.**

**- విశాఖపట్నం, ప్రభాతవార్త**



## సుప్రీంలో తెలంగాణ విద్యుత్ బకాయిల కేసు

### - వైసీపీ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రానికి తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలకు సంబంధించిన కేసు ప్రస్తుతం సుప్రీం కోర్టులో ఉందని, కోర్టు తీర్పు ఆధారంగా చర్యలు తీసుకుంటామని కేంద్ర విద్యుత్, పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి ఆర్.కె.సింగ్ వెల్లడించారని ఎంపి వి.విజయసాయి రెడ్డి చెప్పారు. రాజ్యసభలో మంగళవారం అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి జవాబిచ్చారు. విద్యుత్తు బకాయిలు చెల్లింపుపై తెలంగాణకు ఆ రాష్ట్ర హైకోర్టులో అనుకూలంగా వెలువడిన తీర్పును సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్‌పిటిషన్‌ను దాఖలు చేసిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 జూన్ 2నుంచి 2017 జూన్ 10 వరకు ఆంధ్రప్రదేశ్ జెన్‌కో ద్వారా తెలంగాణ డిస్కంలకు విద్యుత్ సరఫరా చేసింది. ఈ మేరకు తెలంగాణ చెల్లించాల్సిన 6756.92 కోట్ల రూపాయల బకాయిలను 30 రోజుల్లోగా చెల్లించాలని, రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 సెక్షన్ 92 లోబడి కేంద్రప్రభుత్వం -మిగతా 8లో

## అభివృద్ధి పనులకు ఆడారి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మర్రిపాలెం ఉడా లేఔట్‌లో బీటీ రోడ్ల ప్రారంభోత్సవం, రజక వీధిలో కళావేదిక శంకుస్థాపన , నేతాజీ నగర సచివాలయం భవనం మొదటి అందస్తు ప్రారంభోత్సవం, ఉడా లేవుట్‌లో శివ శివానీ స్కూల్ పక్కన నూతన సచివాలయం భవనము డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలిసి మంగళవారం వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఈ వార్డు మోడల్ వార్డుగా అభివృద్ధి చెందిందన్నారు. మిగిలి ఉన్న సమస్యలను కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జియ్యాని మారుతి ఆల్ఫాకృష్ణ, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 19 నుంచి స్టేట్ సీఎం కప్ బాక్సింగ్ పోటీలు

### - మారిటైమ్ బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి



8లో

# జోష్‌లో వైసిపి క్యాడర్..

### - వడ్డాదిలో సామాజిక సాధికార బస్సుయాత్ర


8లో

## గొప్ప నాయకుడు జగనన్న : ముత్తంశెట్టి



విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆనందపురం మండలం వెల్లంకి పంచాయతీలో నిర్వహిం చారు. దీనిలో భాగంగా ముత్తంశెట్టి పాల్గొని దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి విగ్రహంకి పూలమాలలు వేశారు. అనం తరం ముత్తంశెట్టి చేతులమీదుగా అనంతరం కార్యక్రమంలో భాగంగా ఈ నాలుగున్నరేళ్లలో వెల్లంకి పంచాయతీలో సంక్షేమ, అభివృద్ధి కింద వైసీపీ ప్రభుత్వం అందించిందన్నారు. అనంతరం రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అని తెలిపే బుక్‌లెట్‌లను మహిళలకు అవంతి చేతుల మీదుగా అందించారు. జీవీఎంసీ ఆనందపురం మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారధులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వర్గాలు వైకాపాకు సహకరించాలి : మేయర్



విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రంలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు వైకాపాను బలపరచాలని విశాఖ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. మంగళవారం విజయనగరం జిల్లా యాదవ సామాజిక వర్గం వనసమారాధన నిర్వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా విశాఖ నగర మేయర్ హాజరయ్యారు. మేయర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మాదవ సాయాజిక వర్గానికి అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తూ వారి సమాజిక ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలను ఆకట్టుకునేలా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైపు ఉన్నారని తెలిపారు. అలాగే సామాజిక వర్గాలు ఆయా వర్గాల ఉన్నతికి పిల్లలు భవిష్యత్తు కొరకు మంచి విద్యను అందించడంతో పాటు ఉన్నతికి పాటుపడాలని కోరారు. అనంతరం విజయనగరం యాదవ సంక్షేమ సంఘం సభ్యులు విశాఖ నగర మేయర్ విశాఖ నగర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని విశాఖ నగర మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విశాఖను ఎంతో సుందరంగా తీర్చిదిద్దేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం మేయర్‌ను విశాఖ జిల్లా యాదవ సామాజిక వర్గం సభ్యులు సన్మానించారు.

# భళా... విశాఖ పోలీస్..!

### - రూ.80 లక్షల విలువైన మొబైల్ ఫోన్లు రికవరీ


8లో

# పశ్చిమ క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన ఆడారి

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని పశ్చిమ నియోజకవర్గంలోని యువకుల కోరిక మేరకు విశాఖ వెస్ట్ క్రికెట్ లీగ్‌ను నిర్వహించనున్నట్లు వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజక వర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు. మేరకు మర్రిపాలెం ఉడా లేఔట్‌లోని పార్టీ కార్యాలయంలో క్రికెట్ లీగ్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈనెల 21న ప్రారంభమయ్యే ఈ లీగ్ మ్యాచ్‌లు జనవరి 7వ తేదీ వరకు నిర్వహించం జరుగుతుందన్నారు. ఈమ్యాచ్‌లు అన్ని టెన్నిస్ బాల్‌తో నిర్వహించబడుతుందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని జింక్ గ్రౌండ్స్ షిప్‌యార్డ్ గ్రౌండ్ చంద్రనగర్ గ్రౌండ్స్‌లో అన్ని మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 16ఏళ్ల వయస్సు పైబడిన యువకులు మాత్రమే ఈ మ్యాచ్‌లకు అర్హులన్నారు. నియోజకవర్గంలో ప్రతివార్డు నుంచి 4 టీములను తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ క్రికెట్ లీగ్‌లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన పశ్చిమ నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులు అప్లికేషన్స్‌కు వార్డు కార్పొరేటర్ లేదా వార్డు ఇంచార్జి ను సంప్రదించాలని తెలిపారు. అదేవిధంగా మర్రిపాలెం ఉడా లేఔట్ పారి శ్రామిక ప్రాంతం కొత్త నక్కవానిపాలెంలోని పార్టీ కారా ్యలయాల్లో తమ టీం పేర్లను డిసెంబర్ 16వతేదీ లోపు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. మరింత సమాచారం కొరకు ఫోన్ నెంబర్లు 9000818467, 9000938467సంప్రదించాలని కోరారు. ఈసదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. క్రికెట్ మ్యాచ్ నిబంధనలు తెలిపారు ప్రతీ క్రీడాకారులు విశాఖపశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఓటరు ఐడి మరియు ఆధార్ కార్డు కలిగి వుండాలి, దరఖాస్తుతో పాటు ఆధార్‌జిరాక్స్ ఓటర్ ఐడి జిరాక్స్ జతచేయాలని, 18సంవత్సరాలు కంటే తక్కువ వయస్సు ఉన్న క్రీడాకారుడు వారి తల్లిదండ్రుల నుంచి డిక్లరేషన్ కలిగి ఉండాలి, ఏ వార్డు కి సంబంధించిన క్రీడాకారులు ఆ వార్డునే ఆడాలి. వేరే వార్డులో ఆడడానికి వీలు లేదు. ఒకవేళ ఏ టీం అయిన అలా చేసిన ఎడల ఆ టీంను రద్దు చేయడం జరుగుతుంది. టాస్‌కు ముందు అంపైర్లకు సమర్పించిన జట్టులో నుంచి 11మంది ఆటగాళ్ళు ఎవరైనా ఆడవచ్చు. మిగిలిన సభ్యులు ఫీల్డింగ్ కోసం ఉపయోగించవచ్చు. నిర్వాహకులు ఇచ్చిన టీమ్ జెర్సీ లేకుండా ఏ ఆటగాడు అనుమతించబడడు, అంపైర్ల నిర్ణయమే ఫైనల్, మ్యాచ్ టై అయినట్లయితే రెండు జట్లకు పాయింట్లు పంచబడతాయి.క్వాలిఫయిర్ నుంచి మ్యాచ్ టై అయితే సూపర్ ఓవర్ ఆడుతుంది. మేము అన్ని జట్లుకు అవసరమైన స్క్వాడ్ కంటే ఎక్కువ అందించినందున టోర్నమెంట్‌కు ఆటగాళ్ల తిరగకుండా ఉండటానికి నిర్వాహకులు బాధ్యత వహించరు. వర్షం కారణంగా జరగవలసిన మ్యాచ్ ఆగిపోతే రెండు జట్లకు పాయింట్లు సమానంగా పంచబడతాయి. పాయింట్స్ టేబుల్ లో సమానపాయింట్స్ కలిగిన జట్లకు నెట్ రన్ రేట్ పరిగణించబడుతుంది. ఈ టోర్నమెంట్‌లో పవర్ ప్లే లేదు కానీ కనిష్టంగా 5మంది ఆటగాళ్లు సర్కిల్ లోపల ఉండాలి. అంపైర్‌లతో గ్రౌండ్‌లో ఏదైనా చర్చకు కెప్టెన్ మాత్రమే బాధ్యత వహిస్తాడు, తదుపరి మ్యాచ్‌లో ఆడేవారు మైదానాన్ని పరిశుభ్రంగా ఉంచండి. రిటైర్డ్ ఏ ఆటగాడైనా అవుట్ గా పరిగణించబడుతారు. 12ఓవర్ల మ్యాచ్‌లో ఇద్దరు బౌలర్లు గరిష్టంగా 3ఓవర్లు వేయగలరు. ఏదైనా నో బాల్‌కి ఫ్రీ హిట్ ఉంటుంది. ఒక ఓవర్‌లో కేవలం 2బౌన్సర్‌లను మాత్రమే అనుమతి, మోన్‌కెడ్ కు ఎంటువంటి హెచ్చరిక అవసరంలేదు. మ్యాచ్ సమయంలో వర్షం కురిస్తే , మ్యాచ్ ఇచ్చిన సమయమం స్లాట్‌లో మ్యాచ్ జరిగే అవకాశం లేకుంటే క్రిచెరోస్‌లో డి ఎల్ పద్ధతి ప్రకారం ఫలితం ప్రకటించబడుతుంది. మ్యాచ్ సమయంలో మైదానంలో ఆటగాళ్లు అనుమతి లేదు. బెట్టింగ్ కాయడం నిషేధం, అట్టివారిపై చర్యలు తీసుకోబడును, ఎవరైనా క్రీడాకారుడు గొడవలుపడి మ్యాచ్‌లు ఆడకుండా అంతరాయం కలిగిస్తే ఆ జట్టును టోర్నమెంట్ నుంచి నిషేధించబడును అని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ వివరించారు.

# కనకమహాలక్ష్మికి స్వర్ణపుష్పార్చన

7వ పేజీ తరువాయి..

వైద్యశిబిరాలు, విత్యుత్, తదితర సదుపాయాలపై సంబంధిత శాఖాధికారులతో సమీక్షించిన జెసి పలు సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాత్కాలిక పోలీస్ ఠాణా, బందోబస్తును మహిళాపోలీసులను కూడా ఉంచినట్లు జెసికి వివరించారు. తాత్కాలిక మరుగుదొడ్లను మొబైల్ టాయిలెట్స్ అవసరమైన ప్రదేశాలలో ఏర్పాటు చేసి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచనున్నట్లు చెప్పారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో మత్తు పానియాల విక్రయాలు వినియోగం లేకుండా సంచార బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా గస్తీని ఏర్పాటు చేయాలని అబ్కారి శాఖాధికారులను కోరారు. దేవాలయంలో పరిసరల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగ నిషేదించామని ముఖ్యమైన గురువారాల్లో అదనపు సిబ్బందిని నియమిస్తున్నట్లు ఆలయ ఉపకమిషనర్ తెలిపారు. నెల రోజులు విశిష్ట ప్రత్యేక ఉచిత దర్శనాల కొరకు తగిన ఏర్పాట్లుతో పాటు షామియానాలు విద్యుత్ అలంకరణ ఏర్పాట్లుచేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో శ్రీకనకమహాలక్ష్మీ దేవస్థానం సహాయ కమిషనర్ , కార్యనిర్వాహణాధికారి కె శిరీష, సహాయ కార్యనిర్వహణ అధికారి కె తిరుమలేశ్వరరావు జివిఎంసీ అదనపు కమిషనర్ వై శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ సభ్యులు, పోలీసు, జివిఎంసీ రెవెన్యు దేవదాయ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంలో తెలంగాణ విద్యుత్ బకాయిల కేసు

7వ పేజీ తరువాయి..

విద్యుత్ మంత్రిత్వశాఖ 2022 ఆగస్టు 29న ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి తెలిపారు. ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన 3441.78 కోట్ల రూపాయల అస్తులతోపాటు 3315.14 కోట్లు లేట్ పేమెంట్ సర్‌ఛార్జీలు రూపంలో చెల్లించాలని కేంద్ర విద్యుత్‌శాఖ ఆదేశించామని చెప్పారు. ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ మేరకు కేం ద్ర విద్యుత్ మంత్రిత్వశాఖ 2022 ఆగస్టు 29న ఏపీకి తెలంగాణ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలపై జారీ చేసిన ఆదేశాలను కొట్టేస్తూ హైకోర్టు 2023 అక్టోబర్ 19న తీర్పు వెలువరించిందని తెలియజేశారు. ఎంబీబీఎస్ విద్యార్థుల కోసం జాతీయ మెడికల్ కమిషన్ కొత్త బోధన ప్రణాళికకు సంబంధించిన మార్గదర్శకాలను ఈ ఏడాది ఆగస్టు 1న జారీ చేసినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. రాజ్యసభలో మంగళవారం ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిచ్చారు. కొత్తబోధన ప్రణాళిక కింద వృత్తిపరంగా మొదటి సం వత్సరంలో కుటుంబ దత్తత కార్యక్రమం లక్ష్యాలు అందుకోవడం అనే పాఠ్యాంశంలో భాగంగా విద్యార్థులు ఆయా ప్రాంతాలకు సంబంధించిన గ్రామీణ స్థితిగతులను అర్థం చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ పేరిట రూపొందించిన ఈ కొత్త బోధనా ప్రణాళికకు సంబంధించిన మార్గదర్శకాలు జాతీయమెడికల్ కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి తెలియజేశారు.

# స్టేట్ సీఎం కప్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలు

విశాఖపట్నం డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఆంధ్రా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి నిర్వహిస్తున్న స్టేట్ సీఎం కప్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు పురుషులు, మహిళలు సబ్ జూనియర్స్ జూనియర్ యూత్ అండ్ ఎలైట్ క్రీడలు ఈనెల 19,20,21 వైఎంసి వద్ద జరగనున్నాయ. ఈ పోటీలకు ముఖ్యఅతిధిగా విశాఖపట్నం, సిరిపురం సర్క్యూట్ హౌస్‌లో విశాఖ, విజయనగరం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి వై వి సుబ్బారెడ్డి ఆహ్వానించారు. అనంతరం వైవీ సుబ్బారెడ్డి చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీ బ్రహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు ఘాట్‌లో పేలిన తూటా

**- ఒకరి మృతి.. నిందితుడి అరెస్ట్.. నాటు తుపాకీ, మందుగుండు స్వాధీనం**

**- విలేకరుల సమావేశంలో వెల్లడించిన పాడేరు ఏఎస్పీ కె.ధీరజ్**



పాడేరు,డిసెంబర్12,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఘాట్‌లో యువకుడు మృతికి కారకుడైన నిందితుడ్ని అరెస్టు చేసి నాటుతుపాకీ, మందుగుండును స్వాధీనం చేసుకున్నామని పాడేరు ఏఎస్పీ కె.ధీరజ్ వెల్లడిం చారు. సోమవారం ఏఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ ఈనెల 5వ తేదీన మంగళవారం పాడేరు ఘాట్ రాజా పురం సమీపంలో వడ్డాది మాడుగులకు చెందిన సరగడం శ్రీధర్(25) ఆదిబాబులు ద్విచక్రవాహనంపై డుంబ్రిగుడ బ్రిడ్జినిర్మాణ పనులు ముగించుకుని స్వగ్రామానికి వెళుతుండగా రాజాపురం వద్ద పెద్ద శబ్ధం రావడంతో పాటు శ్రీధర్ రోడ్డుపై పడి రక్తపుమడుల్లో పడి ఉన్నాడు.దీంతో ఒక్క సారిగా కోతులు కూడా రోడ్డుపై ఉండటం ఆదిబాబు చూసే సరికి శ్రీధర్ నేలకొరిగి పడి ఉండటం అలాగే తలకు బుల్లెట్ గాయంలా ఉండటంతో ఆదిబాబు పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా శ్రీధర్ మృతిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేసామన్నారు. మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించి కేసు విచారణ చేయగా వంట్లమామిడి పంచాయితీ జోడురు గ్రామానికి చెందిన కిల్లో సుబ్బారావు కోతులను వేటాడుతున్న సమయంలో గురి తప్పి శ్రీధర్ తలపై తగలడంతో మృతి చెందాడని, దీంతో హత్య కేసు నమోదు చేసి కిల్లో సుబ్బారావు ఉపయోగించిన నాటు తుపాకీ, మందు గుండును స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్టు ఏఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో పాడేరు సిఐ సుధాకర్,ఎస్ఐ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# జోష్‌లో వైసీపీ క్యాడర్

**ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీకి అభినందనల వెల్లువ**

చోడవరం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గ పరిధిలోగల వడ్డాదిలో మంగళవారం జరిగిన వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతమైంది. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభతో పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం కనిపించింది. సుమారు వెయ్యి మందితో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. దీంతో వచ్చిన ప్రముఖులు ధనుశ్రీని అభినందించారు. వైసిపి శ్రేణులు ఉత్సాహంతో ఉరకలేస్తున్నాయి. పార్టీపై వచ్చిన ఆరోపణలను ఎప్పటికప్పుడు తిప్పి కొడుతున్న నాయకులు తమ జనబలం ఏమిటొ వడ్డాదిలో జరిగిన సామాజిక సాధికార సభ ద్వారా నిరూపించారు. ధర్మశ్రీకి నియోజకవర్గ ప్రజల గుండెల్లో స్థానం పదిలంగా ఉందని ఈ సభ నిరూపించింది. చోడవరం నియోజకవర్గం రాజకీయ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన భారీ బహిరంగ సభ, నియోజకవర్గ ప్రారంభం రోలుగుంట మండలం నుంచి వడ్డాది వరకు జరిగిన బైక్ ర్యాలీ ప్రత్యర్థులను ఆలోచింపజేసే విధంగా మారింది. సామాజిక సాధికార సభ సక్సెస్ కావడంతో పార్టీ శ్రేణులు జోష్ కనిపిస్తున్నాయి. ఎన్నికల దగ్గర పడుతున్న నేపథ్యంలో సాధికార సభ విజయవంతం కావడం పార్టీకి మరింత బలాన్ని పెంచిందని చెప్పుకోవచ్చు. వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మంత్రులు సాక్షిగా జరిగిన ఈ సక్సెస్ సభ ధర్మశ్రీకి మైలేజ్ మరింత పెంచనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## బ్రహ్మాండంగా సాగిన బైక్ ర్యాలీ

కాగా ఈ సభకు ముందు పార్టీ కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ జరిగింది. వై.వి.సుబ్బారెడ్డితో పాటు పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు సామాజిక సాధికార బస్సులో మంగళవారం మధ్యాహ్నం రోలుగుంట మండలం వెలంకాయపాలెం గ్రామానికి చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పార్టీ పెద్దలకి స్వాగతం పలికారు. అక్కడి నుంచి వడ్డాది వరకు వరకు నిర్విరామంగా వేల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీతో వీరిని తీసుకువచ్చారు. మార్గమధ్యలో కొత్తకోట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాడు నేడు పథకం ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటలు ర్యాలీ సాగింది. మార్గ మధ్యలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన జగనన్న ఇళ్ళను సందర్శించారు. ఆయా గృహాలలో నివాసం ఉంటున్న వారితో ముచ్చటించారు. సొంతిల్లు అంటూ లేని తమకు జగనన్న ఇళ్లు నిర్మించి ఇవ్వటం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని లబ్ధిదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# భళా విశాఖ పోలీస్.!

**పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ -రూ.80 లక్షల విలువైన 447 మొబైల్స్‌ను స్వాధీనం**

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మొబైల్ ఫోన్స్ పొరపాటున పోగొట్టుకున్నా.. లేక దొంగతనానికి గురైనా చేతులు ముడుచుకుని ఉండటం తప్ప చేసేది ఏమి లేదని చాలా మంది సైలెంట్‌గా ఉండిపోతారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. దొంగతనానికి గురైనా, పోగొట్టుకున్నా సులభంగా విశాఖ పోలీసులు రికవరీ చేస్తున్నారు. చాట్ బాట్ వెబ్ పోర్టల్ ద్వారా పోయిన లేదా దొంగిలించబడిన సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగిస్తున్నారు. చాట్ బాట్ వెబ్ పోర్టల్ ద్వారా నమోదైన కేసులను పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సీసీఎస్ బృందం టెక్ సెల్ డేటా సహాయంతో అన్ని సాంకేతిక కోణాల్లో విశ్లేషించారు. వివిధ ప్రదేశాలలో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్‌లను కనిపెట్టారు. ఢిల్లీ, రాజస్థాన్, కేరళ, తమిళనాడు, ఒడెస్సా, తెలంగాణ రాష్ట్రాల్లోని తిరుపతి, గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లోని ప్రజలు పోయిన మొబైల్‌లను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఈ మేరకు సీసీఎస్ పోలీసులు దొంగతనం చేసిన మొబైల్ వినియోగదారులతో మాట్లాడి వారి నుంచి మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి సుమారు రూ.50 లక్షల విలువైన 446 మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్టు మంగళవారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ-1 శ్రీనివాసరావు తెలిపారు.

# ఊపిరి పీల్చుకున్న పోలీసులు...

నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర సందర్భంగా పాయకరావుపేట నుంచి ఉపమాక శివారు సారిపల్లి వాణి పాలెం వరకు జాతీయ రహదారిపై కొనసాగడంతో చాకచక్యంగా ఎటువంటి ట్రాఫిక్ ఆంక్షలు లేకుండా ఏఎస్పి అది రాజ్ సింగ్ రాణా, డిఎస్పి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సిఐలు అప్పన్న, గఫూర్ ఎస్సైలు ఏ.విభూషణరావులతో పాటు యలమంచిలి, నక్కపల్లి సర్కిల్ ఎస్సైలు తీసుకున్న జాగ్రత్తల వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా యాత్ర సజీవంగా సాగడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



పీఎం పాలెం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నందు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ విశాఖపట్నం ఎం.వి. శేషమ్మ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన హెచ్ఐవి, ఎయిడ్స్ యాక్ట్ 2017 అనుకార్యక్రమం మీద అవగాహన కార్యక్రమం కలిగించారు. ఈ సందర్భంగా శేషయమ్మ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ రోగగ్రస్తులకు సంబంధించిన అనేక కేసుల పరిష్కరణ గురించి పెన్షన్ గురించి, రేషన్ కార్డు గురించి చాలా చట్టబద్ధ నియమాలు తెలిపారు. డా.పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ రోగులు అందరూ సమీకృతంగా, ఆధార్ కార్డు లేదా, పెన్షన్ సదుపాయాలు, ఆర్ట్ ట్రీట్‌మెంట్ మందు తప్పక వాడాలని తెలిపారు. సూర్యప్రకాష్ మాట్లాడుతూ రేషన్ కార్డులు లేని హెచ్ఐవి, ఎయిడ్స్ రోగులకు అందరికీ, సప్లై చేస్తామని, ఆధార్ కూడా లింక్ చేసుకోమని తెలిపారు. ఎంఆర్ఎ రాధ, చైల్డ్ కేర్ కమిటీ పర్సన్ మాట్లాడుతూ చిన్నపిల్లలను కూడా దత్తత తీసుకుని ఐసిడిఎస్ వారి సహకారంతో అనాధ పిల్లలకు హెచ్ఐవి, ఎయిడ్స్ పిల్లలకు చేయూతనిస్తామని తెలిపారు. ఆర్.వి.ఎస్.ఎన్. మూర్తి, పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి హెచ్ఐవి, ఎయిడ్స్ రోగులకు యాక్ట్ ప్రకారం రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డా.పూర్ణేంద్ర బాబు మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్, ఎన్జీవోలు పాల్గొని వారికి గవర్నమెంటు ద్వారా అందుతున్న సదుపాయాలు తెలిపారు. డా.ఉమాపతి, బి.నాగేశ్వరరావు, ఎస్జీఓ బద్రి, శైలజ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి:

**విద్యార్థుల ఆరోగ్యపై ప్రత్యేక శ్రద్ధ -సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలకు ఎటిడబ్ల్యూఓల అనుమతి : విద్యార్థులు మృతి చెందితే కచ్చితమైన రిపోర్టు**

**బాలికల ఆశ్రమాల్లో ఇతరులకు ప్రవేశం లేదు : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్**



పాడేరు,డిసెంబర్ 12, ప్రభాతవార్త

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని స్పష్టం చేశారు. మంగళవారం ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో 11 మండలాల ఏటిడబ్ల్యూఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో వైద్య సిబ్బంది, వైద్యాధికారులు సికిల్సెల్ ఎనిమియా పరీక్షలు నిర్వహిస్తే ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించి ఎటిడబ్ల్యూఓల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. సంక్షేమాధికారులు గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. జువైనల్ జస్టిస్ ఆదేశాల మేరకు బాలికల ఆశ్రమ పాఠశాలలో అనధికార వ్యక్తులు ప్రవేశించ కూడదని స్పష్టం చేసారు. మండలాల వారీగా మృతి చెందన ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల వివరాలను, మృతికి గల కారణాలు, అందించిన వైద్య సేవలపై ఆరా తీసారు. విద్యార్థులు మృతి చెందితే ప్రభుత్వం నిర్దేశించిన 17 కాలమ్స్ ప్రొఫార్మాలో కచ్చితమైన రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు. సహాయ గిరిజన సంక్షేమాధికారులు ప్రతి రోజు ఒక ఆశ్రమ పాఠశాలను సందర్శించి తనిఖీ చేయాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై నివేధికలు సమర్పించాలని చెప్పారు. ప్రతీ నెలా టూరు డైరీ సమర్పించాలన్నారు. ఆశ్రమ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయుల భర్తలు ప్రవేశించ కూడదని, ఆ మేరకు అన్ని ఆశ్రమ పాఠశాలలకు సర్క్యులర్లు జారీ చేయాలని ఉప సంచాలకులను ఆదేశించారు. జి.పి.ఎఫ్ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు ఖాళీలపై ఆరా తీసారు. ఖాళీగా ఉన్న పోస్టులలో సిఆర్ఎంటిల సేవల వినియోగించాలని సూచించారు. ఆశ్రమ పాఠశాలలకు టెండరులో ఖరారు చేసిన నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని, నిల్వ సరుకులు పంపిస్తే సంబంధిత టెండరుదారునిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ల సేవలను ఎటిడబ్ల్యూఓ వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ ఉపసచాలకులు ఐ.కొండలరావు పాల్గొన్నారు.

# పదికి పది గ్రేడు పాయింట్లు సాధించడమే విద్యార్థుల లక్ష్యం

**ఐటిడిఏ పిఓ వి.అభిషేక్**



పాడేరు,డిసెంబర్12, ప్రభాతవార్త

ప్రత్యేక బోధనా తరగతులను సద్వినియోగం చేసుకుని పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించడమే విద్యార్థుల లక్ష్యమని ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ స్పష్టం చేసారు. గుత్తులపుట్టు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పది విద్యార్థులకు నిర్వహిస్తున్న సూపర్ ఫిఫ్ట్ శిక్షణా తరగతులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సాంఘిక శాస్త్రం పాఠ్యాంశాలను బోధించారు. వివిధ పాఠ్యాంశాలలో ప్రశ్నలు వేసి విద్యార్థులు జవాబులు చెప్పడంపై సంతృప్తి వ్యక్తం చేసారు. విద్యార్థులకు హెమోగ్లోబిన్పరీక్షలు, వైద్య పరీక్షలపై ఆరాతీసారు. విద్యార్థులకు అదనపు స్టడీ మెటీరియల్, దుప్పట్లను పంపిణీ చేసారు. విద్యార్థులకు చక్కని బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పక్కాగా అమలు చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలలోని ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఉత్తమ బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను విఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమాధికారి ఎల్.రజని, ప్రధానోపాధ్యాయురాలు ఎస్.సింహచలం, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యువగళం ముగింపు సభ ఏర్పాట్లపై అచ్చెన్న సమీక్ష



విశాఖసిటీ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ యువనేత నారాలోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు కార్యాక్రమానికి ఏర్పాటుచేసిన కమిటీలపై సమీక్ష సమావేశం మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. సభకి వచ్చిన నాయకులు కార్యకర్తలకు కల్పించాల్సిన సాయకులు కార్యకర్తలకు కల్పించాల్సిన సాకర్యాలు పైన సమీక్షించారు సమావేశంలో జీన్ వన్ కోర్దినేటర్ దామచర్ల సత్య బుద్ద వెంకన్న మాజీ మంత్రులు బండారు సత్యనారాయణమూర్తి కొండ్రు మురళి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, పివిజిఆర్ నాయుడు శాసనమండలి సభ్యులు దువ్వారపురామారావు, మాజీ ఎమ్మెల్సీ బీదర్ రవిచంద్రయాదవ్ , విశాఖ పార్లమెంటరీ ఇంచారి ఇంచార్జ్ ఎం.శ్రీభరత్, విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగర్జున నియోజవర్గ ఇన్చార్జీలు ,కోళ్ల లలితకుమారి. గండి బాజ్జి, కర్రోతు బంగార్రాజు,కోరాడ రాజబాబు, విశాఖ పార్లమెంటు ప్రధానకార్యదర్శి పాశర్లప్రసాద్, రాష్ట్ర కమిటీ నాయకులు ఎండీ నజీర్ గొంప కష్ణ గంట నూకరాజు, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్,గంధం శ్రీనివాసరావు, గాడు చిన్న కమారి లక్ష్మి మాజీ కార్పొరేటర్ ఆళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక మహోత్సవంను సందర్శించిన ఎల్‌బి శ్రీరామ్



విశాఖసిటీ డిసెంబర్ 12, ప్రభాతవార్త

విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవంను మంగళవారం సాయంత్రం ప్రముఖ సినీ నటులు ఎల్ బి శ్రీరామ్ సందర్శించారు. ప్రాంగణములోని పుస్తకాల ప్రదర్శినను తిలకిస్తూ కలియతిరిగారు. లాభాపేక్ష లేకుండా విశాలాంధ్ర సంస్థ సాహిత్య విస్తరణకు కృషి చేస్తూ పుస్తక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.

# సామాజిక స్పృహను తట్టిలేపే బండి కవిత్వం



విశాఖసిటీ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

సామాజిక స్పృహని తట్టిలేపే కవితలు రాయడం బండి సత్యనారాయణకే దక్కిందని పలుపురు వక్తలు పేర్కొన్నారు. అరసం విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక మహోత్సవ ప్రాంగణములో రచయిత బండి సత్యనారాయణ కు శ్రీ గెద్దాడ బ్రహ్మయ్య మెమోరియల్ ట్రస్ట్ 13వ రాధిక సాహితీ అవార్డును ప్రముఖ రచయిత గేద్దాడ కస్తూరి ప్రసాద్ బహుకరించి సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బండి రచనలు సమాజంలోని ఇతివృత్తలను ప్రతిబింబిస్తూ పాఠకులకు ఆలోచనలు రేకితించే విధంగా ఉంటాయని అన్నారు. ప్రకృతి బడిలో మమేకమై బండి రచనలు చేసేవారి కొనియాడారు.బండి సత్యనారాయణ రచించిన కవితలు చదివి వినిపించారు. కార్యక్రమంలో అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజు , ఉపాధ్యక్షులు ఎస్.హనుమంతరావు. ఆకాశవాణి డీడీజే (ఇ) సి.సుబ్బారావు, డాక్టర్ మాటూరి శ్రీనివాస్, స్వర్ణశైలజ, పావని. బుక్‌హౌస్ మేనేజర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన పంట ఉత్పత్తులు వాడండి

**- మిషన్ కర్షక దేవో భవ జాతీయ చైర్మన్ ఆడారి కిషోర్‌కుమార్**



విశాఖసిటీ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

స్వచ్ఛమైన పంటలను ప్రజలకు అందించి ఆరోగ్యాన్ని కల్పించాలనే సంకల్పంతో విశాఖ లో ఆర్గానిక్‌మేళా నిర్వహించడం అభినందనీయమని కర్షక దేవోభవ ప్రాజెక్ట్ జాతీయ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆడారి కిషోర్‌కుమార్ అన్నారు. ఈ నెల 14 నుంచి 17 వరకు విశాఖ లో జరుగుతున్న ఆర్గానిక్ మేళా ను పురస్కరించుకుని మంగళవారం విశాఖ బీచ్ రోడ్‌లో నిర్వహించిన ఆరోగ్య పరుగులో ఆయన పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రైతులు పండించే స్వచ్ఛమైన ఆరోగ్యకర పంటలను ఈ మేళా లో ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ఆర్గానిక్ మేళా ఈ నెల 14 నుండి 17 వ తేదీ వరకు ఆంధ్ర విశ్వకళాపరిషత్ ఇంజనీరింగ్ మైదానంలో జరుగుతోందన్నారు.

# పిఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్‌కు ఓవరాల్ ఛాంపియన్‌షిప్




జగదాంబ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

పుదేచ్చేరిలో ఈనెల 9, 10 తేదీల్లో జరిగిన జాతీయస్థాయి కరాటే టోర్నమెంట్ పోటీల్లో ఎపికి చెందిన పిఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ ఓవరాల్‌చాంఫియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. దీనిలో భాగంగా మంగళవారం నగరానికి చేరుకున్న కరాటే విజేతల రిఫరీ అండ్ జడ్జిగా వ్యవహరించిన సెన్సాయ్ పైలా నరసింహారావు వివరాలను విలేకరుల సమావేశంలో తెలియచేసారు. దీనిలో భాగంగా పిఎన్ఆర్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఆర్గనైజేషన్ నుంచి 16 మంది 6 సంవత్సరాల బాలబాలికలు నుంచి వెటరన్స 60 ఏళ్ళ వరకు వివిధ విభాగాల్లో పాల్గొని 9 గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈ విజయం వెనుక ప్రముఖ కరాటే శిక్షకుడు శివరామకృష్ణ కృషి ఎంతో ఉందని నరసింహారావు తెలిపారు. అంతేకాకుండా శివరామకృష్ణ (56) సంవత్సరాల విభాగంలో పాల్గొని బంగారుపతకంను సాధించి పిఎన్ఆర్ సంస్థకు మరో కీర్తిని సాధించిపెట్టారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ సోలమన్ ముత్తయ్, పుస్పానందన్‌కు ఘన సన్మానంను చేసారు. ఈ టీమ్‌కు ఫిఫ్త్‌డాన్ శివరామకృష్ణ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా అత్యధికంగా మెడల్స్ సాధించిన వారంతా రిఫరీ, జడ్జి పైలా నరసింహారావునకు అభినందనలు తెలిపారు.


# ఆలోచింపచేసిన 'బాంబే టైలర్స్' నాటిక



జగదాంబ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మీరు ఎప్పుడైనా మీ టైలర్ గురించి ఆలోచించారా? దర్జీలు మీరు అదంగా కనపడేవధంగా మీ దుస్తులను కత్తిరించికుట్టి ఇద్దంచేస్తారు. అదే వీళ్ళ జీవితం మీద కత్తెరకోతల గురించి ఎంతమందికి తెల్సు? పీరుభాయ్ తన గ్రామంలో చాలా డిమాండ్ ఉన్న వ్యక్తి, ఈ రెడీమేడ్ దుస్తుల వస్త్ర ప్రపంచం కబ్జా చేసే వరకు.చిన్నప్పటి వీరుభాయ్ జీవితంలో ఎదుర్కొన్న కష్టసుఖాలంచి ఇప్పటి ప్రపంచీకరణ ప్రబావంలో ఊపిరాడనీయని దశ వరకు అతడు నడిచి వచ్చిన ఎత్తుపల్లాలను దృశ్యీకరిస్తుంది. ఈ నాటిక. అలాంటిపరిస్థితుల్లొ పీరుభాయ్ ఏం చేశాడు? తన జీవిత సమాధి మీద తెల్లగుడ్డ రుస్తున్న ర్పొరేట్ ఒత్తిడిలను ఎదుర్కొని మళ్ళీ అతడు దర్జీగా జీవితం కొనసాగించగలిగాడా? వీరు భాయ్ జీవితంలోకి మీరు ఒకసారి తొంగిచూస్తే ఈ నాటకం సార్ధకత అవుతుంది. దీని దర్శకుడు షేక్‌జాన్‌బషీర్, జాన్ బషీర్ రంగస్థల విద్యార్థి పరిశోధకుడు, నట శిక్షకుడు. దర్గా మిట్టకథలు, పోలేరమ్మ బండ కథలతో సుప్రసిద్ధుడైన ఖాదీర్‌బాబు ససహజంగా తాను జన్మించిన ముస్లిం కులుంబాలలోని యధార్థ వ్యధార్త జీవితాన్ని కథలుగా చిత్రించిన రచయిత.ఇండ్ల చంద్రశేఖర్ థియేటర్ విద్యార్థిగా రంగస్థలం నేపథ్య కళలలో నైపుణ్యం సంపాదించిన వ్యక్తి.ఖదీర్‌బాబు బాంబే టైలర్స కథని నాటకీకరించిన తీరు ప్రశంసనీయం. పిల్లలను యువతను నాటకరంగంవైపు ఆకర్షించే అద్భుతమైన పనులను చేసిన వ్యక్తి స్వయంగా రచయిత కూడా.

# పంచముఖ ఆంజనేయస్వామిగా యోగసిద్ధాంజనేయస్వామి



జగదాంబ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

జాతీయరహదారి సూర్యనగర్లో వేంచేసిఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాసం ఆఖరి మంగళవారం సందర్భంగా శ్రీయోగసిద్ధాంజనేయస్వామి పంచముఖ ఆంజనేయస్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు సాంప్రదాయరీతిలో సింధూర అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో భక్తులచే సామూహిక సుందరకాండ పారాయణం జరిగింది. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## యువగళంలో నారాలోకేష్‌కు చిత్రపటాన్ని అందచేసిన డా.ఈతలపాక సుజాత

జగదాంబ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం వేంపాడు వద్ద టిడిపి ప్రధాన కార్యదర్శి, నారాలోకేష్‌బాబును యువగళం పాద యాత్రలో కలిసి నారాలోకేష్ ఉన్న చిత్రపటాన్ని అంద చేసిన టిడిపి తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి, విదసం ఐక్యవేదిక రాష్ట్ర సహాయ కన్వీనర్ డా. ఈతల పాక సుజాత, ఈశ్వరరావు.

## ఉత్తర నియోజకవర్గం పలు అంశాలపై సమీక్షించిన కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో పలు అంశాలపై మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పార్టీ కార్యాయంలో కార్పొరేటర్స్, వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈసమావేశంలో వైపీపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం రహదారి విస్తరణ పనులు కమ్యూనిటీ హాల్స్ కొండవాలు ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్ మెట్లు డ్రైన్లు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు గురించి చర్చించారు. ఈసమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షులు కటుమూరి సతీష్ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజిని కంటాపాము కామేశ్వరి కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, సారిపల్లి గోవింద్ ఆళ్ళ లీలావతి శ్రీనివాసరావు, పి ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్ రెయ్యి వెంకటరమణ, కె వియస్ శశికళ, కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ, నీలి రవి, షేక్ జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా గ్రీవెన్స్ నిర్వహించిన కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గం నుంచి పలువురు కార్యాలయంకు విచ్చేసి తమ సమస్యలను కెకె రాజుకి స్వయంగా వచ్చి విన్నవించారు. వారి వద్ద నుంచి సంబంధిత వినతి పత్రాలు దరఖాస్తులు తీసుకుని అధికా రులతో మాట్లాడి కొన్ని వెంటనే పరిష్కరిం చారు. మరికొన్ని సంబంధిత అధికారులతో రిఫర్ చేసిన త్వరలోనే పరష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## మల్లికార్జున ఖర్గేతో పోతల ప్రసాద్ నాయుడు

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే నివాసంలో జ్యోతిబాపూలే ఆల్ ఇండియా ఓబీసీ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడుతో కలిసి పలు రాష్ట్రాల ఓబీసీ అధ్యక్షులు సంబంధిత కార్యవర్గ సభ్యులు సమస్యలపై పార్లమెంట్‌లో మాట్లాడేందుకు ఆయనను రిక్వెస్ట్ చేస్తూ ఒక వినతిపత్రం సమర్పించారు. తీవ్ర కాలుష్య ప్రభావంతో కొట్టు మిట్టాడుతున్న ఢిల్లీ నగరాన్ని రక్షించాలని కోరారు. ఏపీతో పలు రాష్ట్రాల్లో ఓబీసీల రిక్వెస్ట్ పై కులగణను చేపట్టారు తెలంగాణ రాష్ట్రంలో కూడా కులగణను చేపట్టేలా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన విశాఖ ఉక్కు కర్మాగారంను అమ్మకుండా చూసేలా పార్లమెంటులో మాట్లాడాలని కోరారు. గతంలో కేం ద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఉమ్మడి ఏపీ విభజన నేపథ్యంలో ఏపీకు ప్రత్యేక స్టేటస్ ఇచ్చే నిర్ణయాన్ని అమలు చేయాలని ఆయనను పార్లమెంటులో మాట్లాడమిన కోరడం జరిగింది. చివరిగా తెలంగాణా లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో అక్కడి కొత్త ప్రభుత్వం తెలంగాణ ప్రగతి భవన్ పేరు మార్చి ఓబీసీ నాయకులు జ్యోతిబాపూలే పేరు పెట్టిన కారణంగా మల్లికార్జున ఖర్గే కు జ్యోతిబాపులే ఆల్ ఇండియా ఓబీసీ అధ్యక్షులు పోతల ప్రసాద్‌నాయుడు ఆ సంఘ ప్రతినిధులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతనుల తెలిపారు.

## అన్ని వ్యాధులకు మందు నవ్వు

### డా.చల్లా కృష్ణవీర్ అభిషేక్ రచించిన పుస్తకం -సినీ నటుడు ఎల్‌బి శ్రీరామ్ పుస్తకావిష్కరణ

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త




స్వచ్ఛమైన నవ్వు డా.చల్లా కృష్ణవీర్ అభిషేక్ రచించిన స్వచ్ఛమైన నవ్వు పుస్తకాన్ని ప్రముఖ అవార్డు విజేత నటుడు రచయిత ఎల్‌బి శ్రీరామ్ మంగళవారం ఆల్ ఇండియా రేడియోలో ఆవిష్కరించారు. స్వచ్ఛమైన నవ్వు అనేది విశిష్ట సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ లాఫ్టర్ యోగ ప్రమోటర్ అయన డా చల్లా కృష్ణవీర్ అభిషేక్ రచించిన చమత్కారంతో తెలివైన కథనాలను మిళితం చేస్తూ హాస్యం ఆకర్షనీయమైన ప్రయాణాన్ని వాగ్దానం చేస్తుంది. జీవితంలోని తేలికైన క్షణాలపై ప్రత్యేకమైన దృక్పథాన్ని అందిస్తుంది. తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమలో ప్రముఖుడైన ఎల్‌బి శ్రీరామ్ నటన రచన రెండింటికి విశేషమైన సేవలందించినందుకు ప్రసిద్ధి చెందారు. ఈ సందర్భంగా తన ఉనికిని చాటుకున్నారు. అన్ని వ్యాధులకు నవ్వు మంచి మందు అని అన్నారు. ఎల్‌బి శ్రీరామ్ పుస్తకం గురించి మాట్లాడుతూ స్వచ్ఛమైన నవ్వు లో అందించిన అంతర్దృష్టి హాస్యాస్పదమైన కంటెంట్‌కు తన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ డా చల్లా కృష్ణవీర్ అభిషేక్ సాహిత్య నైపుణ్యాన్ని ప్రశంసించారు. డాక్టర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ మన జీవితంలో నవ్వు యొక్క ప్రాముఖ్యతను పుస్తకం వెనుక ఉన్న స్ఫూర్తిని నొక్కి చెప్పిన అద్భుతమైన స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రోగ్రాం హెడ్ బి ఆర్ ఎస్ ప్రకాశరావు, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ కె సాంబశివరావు పాల్గొన్నారు.

## హస్త కళాకారుల కుటుంబాల్లో వెలుగులు

### మార్కెటింగ్ మెళుకవులు నింపుతున్న నాబార్డ్

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త




గ్రామీణ హస్త కళాకారుల కుటుంబాల్లో వెలుగులు నిపిస్తున్నాయి హస్త కళాకారుల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడుతోంది వారి కుటుంబాలు అర్ధికంగా బలపడుతున్నాయి హస్తకళాకారుల పడిన శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది ఫలితంగా వారి జీవితాల్లో నూతన ఉత్తేజం నిండుకుంది. ఇన్నాళ్లు ఎన్నో వ్యయప్రయాసాలకు గురై అనేక ఉత్పత్తులను తయారు చేసేవారు. నేడు గ్రామీణ హస్త కళాకారుల తరరాతను మార్చేందుకు నాబార్డ్ నేస్తం చొరవ చూపించింది. ఒకే వేదిక పైకి చేర్చడంలో సఫలీకృతుల య్యారు. అధికారులు పట్టణాల్లో వారికి ఉచితంగా స్టాల్స్ పెట్టుకునేందుకు ఉండేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో హస్తకళాకారులు తాము తయారు చేసిన ఉత్పత్తులను నాబార్డ్ అధికారులు ఉచితంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పెట్టి విక్రయిస్తున్నారు. బాపట్ల జిల్లాకు చెందిన హీరష్‌కుమార్ స్టాల్ ఇన్ మాల్‌లో పలు రకాల చేనేత వస్తువులు విక్రయిస్తున్నారు. అత్యంత నాణ్యమైన చీరలను తయారు చేసిన ప్రజలకు అందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన హ్యాండ్లూమ్ వస్త్రుల వ్యాపారం బాగుంది. నాబార్డ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ కు మంచి స్పందన లభిస్తుంది. ఈ స్టాల్ లో ఉన్న ఉత్పత్తులు చూడగానే విశేషంగా ఆకర్షిస్తున్నాయి ఇన్నాళ్లు తాము తయారు చేసిన ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధరలు వచ్చేవి కాదని చెప్పారు. నాబార్డ్ అధికారుల సహాయ సహకారాలతో నేడు తమ వ్యాపారం చాలా బాగుంది తమ ఆర్థికంగా కూడా చాలా మెరుపడ్డాయని హస్త కళాకారులు తెలిపారు.

## బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 20సం..కారాగార శిక్ష

### పోక్సో కోర్టు అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి మురళికృష్ణ -బాధిత బాలికకు రూ.4లక్షల పరిహారం అందజేయాలని కోర్టు ఉత్తర్వులు


అగనంపూడి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



నక్కపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో జనవరి 20 2022లో నమోదైన కేసులో నిందితుడైన గోడ్డు నగేష్ కు బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందింతుడికి 20సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష ,5వేల జరిమానా విధించారు. జరిమానా కట్టని పక్షంలో 2నెలల సాధారణ జైలు శిక్ష విధించిన విశాఖ పోక్స్ కోర్టు డిసెంబర్ 12న తీర్పు వెల్లడించిందని జిల్లా ఎప్పీ కె వి మురళికృష్ణ తెలిపారు.

# జనశ్రేయస్సు కోసం పరితపించే ప్రజాపాలకుడు జగనన్న అంటున్న ముత్తంశెట్టి





విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆనందపురం మండలం వెల్లంకి పంచాయితీలో మొదటిరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి పర్యటించారు. వెల్లంకి పంచాయితీలో పర్యటనకు విచ్చేసిన ముత్తంశెట్టికి జై జగన్ జై ముత్తంశెట్టి నినాదాలతో అడుగడుగునా ప్రజలు నాయకులు అభిమానులు సాదర స్వాగతం పలకడం జరిగింది. పర్యటనలో భాగంగా ముత్తంశెట్టి వెల్లంకి పంచాయితీ లో ఈనాలుగుఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం పాలనపై ప్రజలను మీ అభిప్రాయం తెలిపమని ముత్తంశెట్టి శ్రీనివాసరావు అడుగగా వైసీపీ ప్రభుత్వం పాలనలో మేమంతా సంతోషంగా ఉన్నామని ప్రజలు సంతోషంగా హర్షం వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు లబ్ధిదారులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారం కోసం పాటు పడితే వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాత్రం ప్రజలు సంక్షేమ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారనిఅన్నారు. గత ప్రభుత్వం లో పేదోడు ఏడిస్తే జగనన్న ప్రభుత్వంలో ఉన్నోడు ఏడుస్తున్నాడని కులమతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రజలు పార్టీ కార్యాలయాలు ప్రభుత్వం కార్యాలయాలు అధికారులు చుట్టూ కాళ్ళు జరిగేలా తిరగకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా ప్రజలకే సేవలు అందించడం జరుగుతుంది అని సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ల గా చూసి అన్ని వర్గాల కు పెద్దపీట వేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని అలాంటి నీయుడు మరల ముఖ్యమంత్రి అయితే మరింత పాలన అందిస్తారని మీరంతా ఆయనకు మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం గెలుపుకు తొడ్పాడాలని పిలుపు నిచ్చారు. గొల్ల వీధి వైయస్సార్ విగ్రహ జంక్షన్ యస్సి కాలనీ కంచరపు కళ్ళాలు జాతీయ రహదారి ఏరియాలలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ముత్తంశెట్టి అడుగగా ఆయన దృష్టిలి కొన్ని దీర్ఘకాలిక సమస్యలు పెట్టారు.పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలు విన్న అవంతి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. సమస్యల పరిష్కారం కై శ్రీకారం చుట్టిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్థానికులు సంతోషంతో దన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఆనందపురం, మండల వైసీపీ నాయకులు సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్ లు గృహ సారధులు కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

## పిపిసి అధ్యక్షునిగా సీముసిరి రాజేష్ ..

జ్ఞానాపురం, డిసెంబరు 12, ప్రభాతవార్త

జ్ఞానాపురం పారిస్ పాస్టరల్ కౌన్సిల్ (పిపిసి) అధ్యక్షునిగా సీముసిరి రాజేష్ ఎన్నికయ్యారు. జ్ఞానాపురం రోమన్ కేథలిక్ సెయింట్ పీటర్స్ చర్చి ఆధ్వర్యంలో పిపిసి కౌన్సిల్ నడుపబడుతుంది. స్థానిక క్రైస్తవులు ఈ పదవి కోసం పోటీపడుతుంటారు. ఎంతో ప్రతిష్ట ఉన్న పిపిసి ఎన్నిక కూడా అంతే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుంది. మూడేళ్ళ పాటు కొనసాగే ఈ పదవి కోసం అనేక మంది వారి మద్దతుదారులతో వస్తుంటారు. ఈ ఏడాది జరిగిన పిపిసి ఎన్నికల్లో సీముసిరి రాజేష్ గెలుపొందారు. ఈ ఎన్నికను చర్చి ఫాదర్ జొన్నాడ జాన్ ప్రకాష్ అదికారికంగా ప్రకటించారు. జ్ఞానాపురంలో పలు సామాజిక వర్గాల ప్రజలు జీవిస్తున్నారు. పిపిసి పదవిని అనేక సామాజిక వర్గాలు పగ్గాలు చేపట్టాయి. ఈ డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో ముగ్గురు ఒకే సామాజిక వర్గం నుంచి నిలుచుని వారి అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. శేషెట్టి మరియదాసు మాత్రం ఇతర సామాజిక వర్గం నుంచి పోటీ చేసి ఒక ఓటుతో సరిపెట్టుకోగా ఒకే సామాజిక వర్గం నుంచి ఉప్పుల వేళాంగిణి రాజుకు ఏడు ఓట్లు, అయితి రవిబాబుకు 11 ఓట్లు రాగా గెలుపొందిన రాజేష్‌కు 25 ఓట్లు వచ్చినట్టు జాన్ ప్రకాష్ తెలిపారు. దీంతో రాజేష్ గెలుపు సుసాధ్యమైనట్టు చర్చి ప్రాంగణంలోకి వచ్చిన వారు తెలిపారు. దీనిపై జీవియంసి జోన్-5, 41వ వార్డు జ్ఞానాపురంలో అనేక మంది గెలుపొందిన రాజేష్‌కు అబినందనలు తెలిపారు. వీరితో పాటు ఫాదర్ జాన్ ప్రకాష్, బిషప్, ఇతర ఫాదర్లు అబినందించారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ సమావేశం

విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



విశాఖ జిల్లా ప్రేమ సమాజం కంచర్ల అన్న పూర్ణాదేవి ఆడిటోరియంలో జాతీయ మానవ హక్కుల కమిటీ సమావేశం జరిగింది. ఈసమా వేశంలో ముఖ్య అతిధిగా దివ ఏసిపి వివేకానంద విచ్చేశారు. మానవతాది సంఘ సేవకులు న్యాయవాది జాతీయ మానవ హక్కుల సంఘానికి ఉపాధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షులు కదిరి రాము ఆధ్వర్యంలో జాతీయ మానవ హక్కుల కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర కార్యవర్గం జిల్లాల వారీగా కార్యవర్గ సభ్యులను నియమించడం జరిగింది. మానవ హక్కుల కమిటీకి కార్యదర్శిగా ఎస్ కె రత్నమును నియమించారు. ఈసందర్భంగా ఎస్ కే రత్నం మాట్లాడుతూ మానవ హక్కుల కోసం పోరాటం జరిగే ముందు వ్యక్తులు వ్యక్తిగత బాధ్యతలు కూడా గుర్తించుకోవాలని ఎవరు కూడ వారి బాధ్యతలను విస్మరించకూడదని అలా జరిగినప్పుడే మన హక్కులను సాధించుకో గలమని జాతి కులం, మతం, లింగవర్గాలకు అతీతంగా హక్కుల పరిరక్షణ కలిగేలా చేయాలని సభా పూర్వకంగా ప్రసంగం ఇచ్చారు. ఈకార్యక్రమంలో దేశ స్థాయి రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి అడ్వకేట్స్ బార్ కౌన్సిల్ నంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## 14న భవానీల మండల దీక్షలు ప్రారంభం : గురుభవాని తోట సూరిబాబు

రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఈనెల 14 తేదీ నుండి భవానీల అర్ధమండలి దీక్షలు ప్రారంభమవుతాయని జెడ్డంగి గురుభవాని తోట సూరిబాబు తెలిపారు.

## 16, 17 తేదీల్లో దుర్గామల్లేశ్వరస్వామి రథయాత్ర గురుభవాని తోట సూరిబాబు

రాజవొమ్మంగి, డిసెంబరు 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో ఈనెల 16, 17 తేదీల్లో విజయవాడ ఇంద్రకీలాద్రి నుండి వస్తున్న దుర్గామలేశ్వరస్వామి రథయాత్ర కార్యక్రమాలు జరుగుతాయని జెడ్డంగి గురుభవాని తోట సూరిబాబు తెలిపారు.16 తేదీన అడ్డతీగల మండలం పాపంపేట, ఎల్లవరం, తిమ్మాపురం, జె.అన్నవరం, వైకుంఠపురం, బోర్నగూడెం, ఉర్లాకుల పాడు, చెరుకుంపాలెం, జెడ్డంగి, రేవటిపాలెం, దోనెలపాలెం, వెలగలపాలెం గ్రామాల్లో రథయాత్ర సాగి తిరిగి రథం జెడ్డంగి చేరుకుంటుందని అన్నారు.17 తేదీన జడ్డంగి, ఎ.బి.కాలనీ, కొమరాపురం, లోదొడ్డి, పాకవెల్తి వరకూ యాత్ర కొనసాగి తిరిగి రథం జెడ్డంగి చేరుతుందని గురుభవారి సూరిబాబు వెల్లడించారు.

## కులాలు ఐక్యంగా ఉన్ననాడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

### -విశాఖ పశ్చిమ వైకాపా పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్

గాజువాక డిసెంబర్12,ప్రభాతవార్త

కులాలు ఐక్యంగా ఉన్ననాడే ఆ గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం మర్రిపాలెంలోని పార్టీ కార్యాలయంలో వైకాపా నేత చట్టి నూకరాజు ఆధ్వర్యంలో మాల్కాపురం గ్రామ కంఠం సమస్యపై గ్రామానికి చెందిన పలు కులాల సంఘాల ప్రతినిధులు ఆడారి ఆనంద్ కుమార్‌ను కలిసారు. ఇటీవల 11కులాలకు చెందిన నగరాల వీధిలో ఉన్న మల్కాపురం గ్రామ కంఠ స్థలాన్ని ఒక సమాజికి వర్గం ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయాన్ని ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సమస్యను ఆడారి ఆనంద్ కుమార్ దృష్టికి మల్కాపురంలోని పలు సంఘాల పెద్దలు తీసుకువెళ్లారు. ఆడారి ఆనంద్ కుమార్ స్పందిస్తూ అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని, అందరికి ఆమోదోగ్యమైన చర్యలు తీసుకుంటామని ఏ ఒక్కరికి లబ్ది చేకూరే విధంగా నిర్ణయాలు ఉండవని అన్నారు. ఇంతవరకు ఈ విషయం తన వద్దకు రాలేదని, గ్రామ ప్రజల ప్రయోజనాలు కోరే పెద్దల కోరిక మేరకే నిర్ణయం తీసుకుం టామని తప్పకుండా గ్రామ కంఠ స్థలాన్ని అన్యాక్రాంతం కానివ్వమని, అటువంటి చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని హామీ ఇచ్చారు. ముందుగా అందరూ ఒక నిర్ణయానికి వచ్చి సమస్యను సానుకూలంగా పరిష్కరించుకుంటే మంచిదని పెద్దలకు తెలిపారు. ఆడారి నిర్ణయానికి గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేసారు. ఆడారిని కలిసిన వారిలో యాదవ వీధిలోగల శ్రీ విజ్ఞాన మండలి యాదవ సంఘం, వెంకన్న పాలెంలో గల శ్రీ మురళీ కృష్ణ యాదవ సంఘం,శెట్టిబలిజివీధిలో గల శ్రీ శారదా శెట్టిబలిజి సంఘం, రామ్ బహుజన వీధిలో గల రాంజీ సంక్షేమ సంఘం, పల్లా వీధిలో గల శ్రీవిజయబాల మిత్ర సంక్షేమ సంఘం, రజకవీధిలో గల శ్రీ ఆదిపరాశక్తి రజక సంక్షేమ సంఘం, తెలకల వీధిలో గల శ్రీ అఖిల గాండ్ల తెలుకుల సంక్షేమ సంఘం, మార్కెట్ వీధిలో గల శ్రీ నాయిబ్రహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు నూనెల అప్పారావు, వురుకూటి చిన్నారావు, బత్తిన సూరిబాబు, కాకరరమణ, బాబ్జీ, వెంకటరావు, కె. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




ఢిల్లీ ఆంధ్రభవన్‌లో ప్రత్యేక హోదా పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు జిఏ నారయాణరావు నేతృత్వంలో పోరాట సమితి సమావేశం నిర్వహించారు. అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. విశాఖపట్నం, ప్రభాతవార్త

## యువజన విభాగం కో-ఆర్డినేటర్‌గా ముత్తంశెట్టి శివ సందీప్



విశాఖపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి దీవెనలతో మాజీ మంత్రి భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమారుడు ముత్తంశెట్టి శివ సందీప్‌ని జోన్-2 (విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, పార్వతీపురం జిల్లాల) యువజన విభాగం కో-ఆర్డినేటర్‌గా నియమించారు. ఈ సందర్భంగా శివ సందీప్ మాట్లాడుతూ పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.

## పోస్టులు రద్దు : సిడిపిఓ ఎం విద్య

నక్కపల్లి, డిశెంబర్ 12 ప్రభాతవార్త

సమగ్రవశిశు అభివృద్ధిసేవాకార్యాలయం నక్కపల్లిపరిధిలోగల ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు అలాగే అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు అర్హులైన అభ్యర్ధులు గతనెల 24నుండి ఈనెల 4వతేదీ వరకూ ధరఖాసస్తులు తీసుకున్నట్లు తెలిపారు. నర్సీపట్నం డివిజన్‌లోగల ఐసిడిఎస్ ప్రాజెక్టు నక్కపల్లినందు ఈదిగువ పేర్కొన్న అంగన్వాడీ కార్యకర్తలు-3 అలాగే అంగన్వాడీ సహాయకురాలు-13 పోస్టుల తాలూకా నోటిఫికేషన్ రద్దు అయ్యిందని సిడిపిఓ ఎం విద్య తెలియచేసారు.

## గాజువాక బస్ స్టాప్ వద్ద గుర్తితెలియని వృద్ధ మహిళా మృతదేహం లభ్యం

గాజువాక డిసెంబర్ 12, ప్రభాతవార్త



గాజువాక బస్ స్టాప్ వద్ద గుర్తు తెలియని సుమారు 60సం.లు గల వృద్ధ మహిళా మృతదేహం లభ్యం అయ్యింది. గాజువాక పోలీస్టేషన్ పరిధిలో మంగళ వారం ఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారంతో గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మానవత స్వచ్ఛంద సేవా సంస్థకు చెందిన వాహనంలో మృతదేహాన్ని నగరంలోని కెజిహెచ్‌కు తరలించారు. మృతురాలు చుట్టుప్రక్కల బిక్షాటన చేసుకునేదని, చామనచాయ, పోడవు 5అడుగులు, దుస్తులు యాస్ కలర్ స్వెట్టర్, రెడ్ కలర్ బ్లౌజ్, లైట్ పింక్ చీర దరించి, ఎరుపు, పసుపు రంగుగల దుప్పటి కల్గి ఉందని పోలీసులు తెలిపారు. అనాధ మృతదేహం వివరాలు తెలిసినవారు గాజువాక పోలీసులకు తెలియజేయాలని గాజువాక శాంతిభద్రతల విభాగం సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ కోరారు.


**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**మురళీనగర్ బ్రాంచ్**
గ్రౌండ్ ఫ్లోర్, సుఖ్‌శాంతి రెసిడెన్సీ, మురళీనగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530048,
ఫోన్: 0891-2546779. ఇ-మెయిల్ ఐడి: ubin0810746@unionbankofindia.bank

**డిమాండ్ నోటీసు**
సర్ఫేసీ చట్టము, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేయబడినది

To :
(1). శ్రీమతి రవలపూడి దేవుడమ్మ, భర్త: లేటు రవలపూడి కొండలరావు, ఫ్లాట్ నెం. 303, 3 వ అంతస్తు, శ్రీ లక్ష్మి నరసింహా టవర్స్-2", ఎస్.నెం 133/3 & 133/4, చినముషిడివాడ గ్రామం, జివిఎమ్‌సి, విశాఖపట్నం-530051. 2వ చిరునామా: డోర్ నెం. 16-59, గుడివాడ, శ్రీనివాస లాడ్జి దగ్గర, పాదేరు, విశాఖపట్నం-531024. అభ్యర్థి శ్రీ రవలపూడి కొండలరావు యొక్క చట్టపరమైనవారసులు (2.1). శ్రీ రవలపూడి మణికంఠ (రవలపూడి కొండలరావు యొక్క కుమారుడు), ఫ్లాట్ నెం. 303, 3వ అంతస్తు, శ్రీ లక్ష్మి నర్లసింహా టవర్స్-2", ఎస్.నెం 133/3 & 133/4, చినముషిడివాడ గ్రామం, జివిఎమ్‌సి, విశాఖపట్నం-530051. 2వ చిరునామా: డోర్ నెం. 16-59, గుడివాడ, శ్రీనివాస లాడ్జి దగ్గర, పాదేరు, విశాఖపట్నం-531024. (2.2). శ్రీమతి రవలపూడి దేవుడమ్మ (రవలపూడి కొండలరావు యొక్క భార్య) మరియు ఇతర చట్టపరమైనవారసులు, ఫ్లాట్ నెం. 303, 3వ అంతస్తు, శ్రీ లక్ష్మి నరసింహా టవర్స్-2", ఎస్.నెం 133/3 & 133/4, చినముషిడివాడ గ్రామం, జివిఎమ్‌సి, విశాఖపట్నం-530051. 2వ చిరునామా: డోర్ నెం. 16-59, గుడివాడ, శ్రీనివాస లాడ్జి దగ్గర, పాదేరు, విశాఖపట్నం-531024
డియర్ సర్ / మేడమ్
విషయము: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) కార్యాచరణ ప్రకటన - మీరు మా బ్యాంకు నందు వినియోగించుకున్న ఋణ సదుపాయాలకు సంబంధించి మీ ఖాతాను NPA గా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా మీరు చెల్లించవలసిన బకాయి/వడ్డీ/వాయిదా మొత్తములు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మురళీనగర్ బ్రాంచ్ నందలి రవలపూడి కొండలరావు & శ్రీమతి రవలపూడి దేవుడమ్మ అనే పేరు గల లోన్‌ఖాతా తేది 02.11.2023 న NPA ఖాతాగా వర్గీకరించబడినదని మీకు తెలియపరచటమైనది. మీ ఖాతా నందు తేది 03.11.2023 నాటికి క్రింద చూపిన విధముగా రూ. 40,12,384.00 (అక్షరాల నలభై లక్షల పన్నెండు వేల మూడు వందల ఎనభై నాలుగు రూపాయలు) మరియు ఛార్జీలు కలిపి మొత్తం బకాయి పడి ఉన్నది.

| లోన్ / ఋణం స్వభావం | లిమిట్ (లక్షలలో) | మొత్తం బకాయి (రూ॥) |
|---|---|---|
| హౌసింగ్ లోను | రూ. 40,00,000.00 | రూ. 40,12,384.00 |

మేము పలుమార్లు డిమాండు చేసినప్పటికీ మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమునకు సంబంధించి ఎలాంటి మొత్తము చెల్లించలేదు / మీ బకాయిలను చెల్లించుటలో బాధ్యతలను మీరు నిర్వర్తించలేదు. సెక్యూరిటైజేషన్ & రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్టు 2002 యొక్క 13(2) విభాగం పరిధిలో మీరు చెల్లించవలసిన రూ. 40,12,384.00 (అక్షరాల నలభై లక్షల పన్నెండు వేల మూడు వందల ఎనభై నాలుగు రూపాయలు) మరియు తేది 04.11.2023 నుండి మీరు లోన్ డాక్యుమెంట్ల నందు నిర్వర్తించిన నియమ నిబంధనల ప్రకారం ఒప్పందపు రేటు ప్రకారం నెలసరి వడ్డీను కలిపి ఈ నోటీసు తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగాను మరియు మీ బాధ్యతలు నిర్వర్తించవలసినదిగాను అట్లు చేయుటలో విఫలమైనచో, మీరు బ్యాంకు పేరున సెక్యూరిటీలుగా ఇచ్చిన ఈ క్రింది ఆస్తులు సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులు వినియోగించుకుని స్వాధీన పరచుకొనుటకు మాకు ఎలాంటి అవరోధము ఉండదు.

**తనఖా పెట్టిన ఆస్తి వివరములు**
(గోపాలపట్నం ఎస్ఆర్ఒ, డాక్యుమెంట్ నెం.3147/2020 ప్రకారం, శ్రీ రవలపూడి కొండలరావు & శ్రీమతి రవలపూడి దేవుడమ్మ పేరునగల ఆస్తి): విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి ఎస్ఆర్ఒ, చినముషిడివాడ గ్రామం, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం. 1164252275010539, ఎస్.నెం. 133/3 & 133/4, అసెస్‌మెంట్ నెం. 1086523301, డి.నెం. 7-132/92, మొత్తం 886.66 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 59.11 చ॥గ॥ లేదా 49.423 చ॥మీ॥ వాటాతో అందులోని "శ్రీ లక్ష్మి నరసింహా టవర్స్-2" 3వ అంతస్తులో ప్లింత్‌ఏరియా 1675 చ॥అ॥ (అన్ని ఉమ్మడి ఏరియాలు కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ॥అ॥లు కార్ పార్కింగ్ గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.303. స్థలానికి హద్దులు: తూర్పు: "శ్రీ లక్ష్మి నరసింహా టవర్స్-3" & "శ్రీ లక్ష్మి నరసింహా టవర్స్-4", దక్షిణం: "శ్రీ లక్ష్మి నరసింహా టవర్స్-1", పడమర: శ్రీ లక్ష్మి కన్స్ట్రక్షన్స్ మరియు డెవలపర్స్ భూమి, ఉత్తరం: కొంత 40 అ॥ రోడ్డు మరియు కొంత గొర్లె చిన్నారావు స్థలం. ఫ్లాట్ నెం. 303కు హద్దులు: తూర్పు: ఉమ్మడి ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం: లిఫ్ట్, మెట్లు, మరియు ఉమ్మడి వరండా, పడమర: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, ఉత్తరం: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్.

1] బకాయి మొత్తములను 60 దినములలోగా చెల్లించుటలో మీరు విఫలమైనచో మరియు చట్టం పరిధిలో అన్ని హక్కులను బ్యాంకు వినియోగించుకుంటుంది. అమ్మకం ప్రక్రియ ద్వారా వచ్చిన మొత్తం బకాయిలకు సంతృప్తికరంగా లేనిచో, మీ నుండి మిగులు బకాయి మొత్తములను రాబట్టుటకు న్యాయస్థానం / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు మీ పైన తగిన చట్టపరమైన చర్యలను మేము చేపడతాము.
2] సదరు చట్టం 13(13) విభాగం ప్రకారం, ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి పైన సూచించిన ఆస్తులకు సంబంధించి సాధారణ వ్యాపార నిర్వహణ మినహా, బ్యాంక్ వారి సమ్మతి లేకుండా అమ్మకం లేదా లావాదేవీలు జరుపుట నుండి మిమ్మల్ని నిరోధించటమైనది / నివారించడమైనది. ఇకనూ ఈ అంశములను ఏదైనా ఉల్లంఘిస్తే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తుందని మీరు గమనించగలరు.
3] సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు అన్నింటినీ చెల్లించి మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా దయచేసి గమనించగలరు.

తేది: 13.11.2023, స్థలం: విశాఖపట్నం
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం

## తపాలశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



పెదబయలు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తపాలశాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్న తపాలా సిబ్బంది, స్థానిక సబ్ పోస్ట్ కార్యాలయంలో తపాలాశాఖ కేంద్ర కమిటీ యూనియన్ పిలుపు మేరకు మంగళవారం పెద బయలు ముంచింగిపుట్టు మండలాలకు సంబంధించిన 34 బ్రాంచి కార్యాలయపు సిబ్బంది సబ్ పోస్ట్ ఆఫీసు ముందు తమ డిమాండ్ల సాధనకై మండు టెండలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. రోజుకు (జిడిఎస్‌లకు) 8 గంటల పని దినంగా పరిగణించాలని సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమానపనికి సమాన వేతనం చెల్లించాలని సీనియారిటి ఇంక్రిమెంట్ 12,24,36 కల్పించాలని గ్రాడ్యుటీ 1,50,000 నుండి 5లక్షలకు పెంచాలని సిబ్బందికి కుటుంబసభ్యులకు వైద్యసదుపాయం సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. దశలవారీగా చేసే తపాలా శాఖ గల్లీ నుండి ఢిల్లీ వరకు వినిపించి డిమాండ్ల సాధనకు ప్రతి తపాలా ఉద్యోగి సమ్మెలో పాల్గొని విజయం సాధించేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కేశవ ప్రసాద్, సురేష్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు శాపంగా మారిన వైసిపి ప్రభుత్వం

### టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండు రంగ స్వామి



ముంచంగిపుట్టు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మంచింగిపుట్ మండలం, దారేల గ్రామ పంచాయితీ దీంబుగూడ వెళ్లిన ఆయన యువకులతో కలిసి మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా టిడిపి డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామీ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో గిరిజన నిరుద్యోగులకు వైసిపి ప్రభుత్వం శాపంగా మారిందని నాడు తెలుగు దేశ ప్రభుత్వ హయాంలో జీఓ నెం.3 అమలు చేసి గిరిజన ప్రాంతంలో ఉద్యోగ అవకాశాలు ఖాళీ పోస్టులను గిరిజనులచే బర్తి చేసేవారని నేడు వైసిపి ప్రభుత్వంలో కంప్యూటర్ పోస్టులను మైధన వానింపరని, శిశు సంక్షేమ శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను మైదన ప్రాంతం వారిచే భర్తీ చేసే అవకాశం జరుగుతుందని, పాడేరు మెడికల్ కాలేజీలో బర్తి చేసే కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఆఫీస్ సబ్ ఆర్డినట్, అట్టండార్ పోస్టులు కూడా జనరల్ నోటిఫికేషన్ ఇవ్వడం వైసిపి పార్టీ నాయకుల చేత కాని తనం వల్ల జీఓ నెం.3 రద్దు జరిగిందని మైదాన వాసులకు గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు ఇస్తున్న ఎస్టీ కమిటీ గానీ అధికార పార్టీ నాయకులు ఎక్కడ పడుకొని ఉన్నారో అర్థం కావటం లేదనీ, వైసిపి నాయకులు గిరిజన ద్రోహులుగా మిగలిపోతున్నరని, ఇది నిరుద్యోగులు అందరు గమనించాలని భవిష్యత్‌లో గిరిజన ప్రాంతాల్లో రాజకీయ రిజర్వేషన్స్ కూడా తీసేసి ప్రమాదం వుందని ఇ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ కూడా తియ్యలేదు ప్రభుత్వంపై టిడిపి డివిజన్ నాయకుడు పాండు రంగ స్వామీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తంగుల మాణిక్యం, చవిటీయ గోపాల్, పలసి సిధు, బాపూజీ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

ముంచంగిపుట్టు, డిసెంబర్ 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయితీ పరిధిలో నాలుగు పాఠశాలలో 200 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌ను జర్రెల సర్పంచ్లు బొరగం భాగ్యవతి, కొర్ర త్రినాధ్ పంపిణీ చేశారు. తుమిడిపుట్టు ఎంపిపి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.రాజు అధ్యక్షతన విద్యార్థులతో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన జర్రేల సర్పంచ్ బోరగం భాగ్యవతి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని అందుకు ప్రాథమిక దశ నుండే విద్యార్థులు క్రమశిక్షణగా చదువు నేర్చుకోవాలని అందుకే నావంతు సహాయంగా సొంత నిధులతో స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాధ్ మాట్లాడుతూ మా పంచాయితీ పరిధిలో తుమిడిపుట్టు, లక్ష్మీపురం, సుత్తిగూడ, కర్లపొదోర్ నాలుగు పాఠశాలలో 200 మంది విద్యార్థులకు సొంత నిధులతో స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం చాలా సంతోషం, అభినందనీయమన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు జీ.రామచందర్, వి.కేశవరావు, పి.లైకొన్, బి.పుర్ణారావు తదితరులున్నారు.

## నాగులపల్లి శ్రీ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న బుద్ధ వెంకన్న



మునగపాక, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలో నాగులాపల్లి గ్రామంలో వెలసివున్న శ్రీ గౌరీ పరమేశ్వరులను మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ వెంకన్న మంగళవారం దర్శించుకున్నారు. నాగులపల్లి గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంకన్నకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ ఎల్లపు వెంకట భాస్కరరావు, గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గోసాల గోవింద్, గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పోలవరపు రాజు, మళ్ళ అప్పలనాయుడు,యూనిట్ ఇంచార్జ్ పి రాజానాయుడు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు భీమిశెట్టి సత్యనారాయణ, పంచాయతీ వార్డు మెంబర్లు దొడ్డి ప్రకాష్, రంగాల మురళి, కర్రి వాసు, రాపేటి శ్రీను, కోరుబిల్లి రామ అప్పారావు, పెంట కోట శివ, మోర రామేశ్వరరావు, పాలమరశెట్టి నూకాలయ్య, కర్రి సతీష్, దొక్కా ముత్యాలు, దొడ్డి వెంకట అప్పారావు, శరగడం సత్యనారాయణ, పోలిశెట్టి వీర వెంకటరావు, బొడ్డేడ మూర్తి, బొడ్డేడ శ్రీనివాసరావు, గోవింద్, గుత్తుపల్లి సత్తిబాబు, పెంటకోట శ్రీను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామయ్య పేట రోడ్డుకు మోక్షం



పెదబయలు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

కామయ్య పేట రోడ్డుకు మోక్షం లభించిందని, గిరిజన గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎంపిపి కూడా రాజాబాబు, జెడ్పిటిసి సభ్యుడు రేగం మత్స్యలింగం అన్నారు. మంగళవారం మండలంలోని దిగుడుపుట్టు పంచాయతీ నుంచి కామయ్యపేట రోడ్డు మట్టు జోరువరకు ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.52.75 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు వారు కొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అత్యంత ప్రముఖ్యమైన ప్రాంతం అత్యంత ఒడిశా-ఒడిశా సరి హద్దును కలుపుతూ వెళ్ళే కామయ్యపేట రోడ్డుకు గతంలో ఏ పాలకులు పట్టించుకోకపోవటంతో జగనన్న ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల్లోనే మట్టుజోరు నుంచి కామయ్యపేట వరకు రోడ్డు సుమారు రెండు కిలోమీటర్లు నిర్మాణ పనులు ప్రారంభించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీరాజ్ ఏఈఎన్ సంజీవరావు, సర్పంచ్, సీదరి సాంభరాజిత్ సచివాలయం ఇంజినీరింగ్ అసిస్టెంట్ జి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు


గాజువాక, డిసెంబర్ 12, ప్రభాతవార్త



పేదలు, ఆదివాసీలు, గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక సం క్షేమ పథకాలను అమలు చేసిందని జోనల్ కమిషన్ సర్ పొందారు సింహాచలం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం మైదానంలో నిర్వహించారు. నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతాలికలు, చర్యలను వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్ప యాత్రను రూపొందించిందన్నారు. దీనిని నవంబర్ 15న ఆదివాసి గౌరవ దివస్ సంద ర్భంగా ప్రారంభించారని తెలిపారు. పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో ప్రధాని అనేక పథకాలను రూపకల్పన చేశారన్నారు. పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు తమకు లభించిన ప్రయోజనాలను వివరించారు. కేంద్ర పథకాలను తెలియజేసేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి గుర్తింపు కార్డులను లబ్ది దారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనూరు అప్పలరాజు, వార్డు అధ్యక్షులు అప్పారావు, అమ్మాజీ, రోహిణీ, కట్టా పద్మ, జీవీఎంసీ అధికారులు రాము,రామారావు పాల్గొన్నారు.

### బాబు ష్యూరిటీ......భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని

## ప్రతిష్టాత్మక నిర్వహించాలి : మాజీ ఎమ్మెల్యే పల్లా పిలుపు



గాజువాక, డిసెంబర్ 12,ప్రభాతవార్త

బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన బాధ్యత పోలింగ్ బూత్ ఇన్చార్జ్ లకు ఉందని తెలుగుదేశం పార్టీ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక తీసుకున్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పార్టీ గాజువాక తెదేపా కార్యాలయంలో ముఖ్య ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ ఎప్పుడు ఎన్ని కల జరిగిన రాష్ట్ర ప్రజలు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, 65వ అధ్యక్షులు రత్తి వాసు, 70వ వార్డు అధ్యక్షులు కోయిలద శంకర్రావు, 74వ వార్ ఇంచార్జ్ విఠ్ఠయ్య కొండబాబు, 75వ వార్ అధ్యక్షులు నమ్మి అప్పారావు,ప్రధాన కార్యదర్శి తాటికొండ సుదర్శన్, గాజువాక టిడిపి నాయకులు కోన వెంకట్రావు, పోతిన వెంకట్రావు, ఎండి ముర్తజ, వెంకటేశ్వరరావు, దొక్కా రాజు, అంగక్కుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా ముస్తాబైన విజయరాజ స్వామి ఆలయం కోనేరు



గాజువాక, డిసెంబర్ 12,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు తుంగలాం గ్రామంలో గల విజయరాజస్వామి వారి ఆలయం కోనేరు బుధవారం కార్తీక మాస పోలిపాడ్యమి సందర్భంగా చెరువు చుట్టూ సుందరీ కరణ, శుభ్రత పరిశుభ్రత చేసి ప్రమాదాలు నివారణ కొరకు మంగళవారం జీవీఎంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి దగ్గర ఉండి పనులను పర్యవేక్షించారు. పోలిపాడ్యంనకు కోనేరును పరిసర ప్రాంత వాసులందరూ భక్తి శ్రద్దలతో ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొని ఉన్నారు.

## అంగన్వాడీల నిరవధిక సమ్మె.. నిరసన దీక్షలు



రాజవొమ్మంగి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించక పోవడంతో నిరవధిక సమ్మెతో బాటు నిరసనలతో దీక్షలు మంగళవారం నుండి ప్రారంబించారు. అల్లూరి జిల్లా రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా మండల అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె, నిరసన దీక్షలు చేపట్టారు. ఈసందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ కనీస వేతనం నెలకు రూ.26 వేలు, ఉద్యోగ విరమణ వయస్సు 62 సం.పెంచాలని, ఎఫ్ ఆర్.ఎస్ యాప్‌ను తొలగించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చెయ్యాలని పలు డిమాండ్లను పట్ల ప్రభుత్వం స్పందించక పోవడంపై రాష్ట్ర యూనియన్ నేతలు పిలుపు మేరకు నిరవధిక సమ్మెను సమస్యను పరిష్కరించే వరకూ దీక్ష లను చేయనున్నట్లు తెలిపారు. సిఐటియూ నాయకులు పుట్టా రామరాజు, డి.వై.ఎఫ్.ఐ నాయకులు తాటితూరి శ్రీనివాస్ సమ్మెకు మద్దత్తు తెలిపి సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వం తక్షణం స్పందించాలని రామరాజు అన్నారు. నిరవధిక సమ్మెతో మండలంలో 101 అంగన్వాడీ కేంద్రాలు మూత పడ్డాయి. ఈకార్యక్రమంలో చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి, సెక్టార్ లీడర్లు చిన్నమ్ములు, రాజేశ్వరి, కె.లక్ష్మి, రమణి, సుందరమ్మ, వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

## జగన్‌తోనే గిరిజనులకు మేలు

### వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



పాడేరు, డిసెంబర్12, ప్రభాతవార్త

స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల కాలంలో గిరిజనులకు ఇది వరకూ ఏలిన ప్రభుత్వాల వల్ల లబ్ధి చేకూరిన పరిస్థితులు ఇప్పటివరకు లేవని అది కేవలం జగన్మోహన్ రెడ్డి వల్లే సాధ్యమైందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం సలుగు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం వైఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మా నమ్మకం నువ్వే జగనన్న బోర్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పతాక ఆవిష్కరణ చేసి గ్రామ పెద్దలతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన అభివృద్ధి గురించి జరగాల్సిన కార్యక్రమాల గురించి చర్చించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ గ్రామానికి జరిగిన మేలును వివరించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సమస్య పరిష్కారానికి వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా చొరవ చూపుతోందని తెలిపారు. ఇదివరకు ఏ ప్రభుత్వమూ చేయని విధంగా మన గ్రామానికి మన గ్రామస్తులకు ఈ ప్రభుత్వం ద్వారా మేలు జరిగిందని ఆ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికీ జగన్మోహన్ రెడ్డి వలన ఆర్థిక లబ్ధి చేకూరిందని ప్రతి కుటుంబంలో లక్ష నుంచి మూడు లక్షల వరకు సంక్షేమ పథకాల రూపంలో ఆర్థిక సహకారం అందిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదివరకు ఏ ప్రభుత్వాలూ గిరిజనులకు ఆర్థిక సహకారం గాని మౌళిక వసతులు కల్పన విషయంలో కానీ శ్రద్ధ చూపలేదని చెప్పారు. అందుకే మన పట్ల మన అభివృద్ధి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ, ఎంపీటీసీ చిప్పాడ మీనా, సీనియర్ నాయకులు గంగరాజు, సచివాలయ కన్వీనర్లు రంగసింగి రామనాయుడు, రొబ్బా కృష్ణారావు, వంతల భీమేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి మంగ్లన్న దొర, మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా పంచాయతీ రాజ్ కమిటీ అధ్యక్షుడు గబ్బాడి చిట్టిబాబు, సర్పంచులు పాంగి రాంబాబు, కిల్లో పరమేశ్వరి, మాజీ సర్పంచ్ కృష్ణం నాయుడు, ఎంపీటీసీ నరసింహామూర్తి, సీనియర్ నాయకులు వేమల గోపి, మినుముల కన్నాపాత్రుడు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించండి : సిఐటియు



పాడేరు, డిసెంబర్12, ప్రభాతవార్త

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటి చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్.సుందర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు సమ్మెకు మద్దతు ఇచ్చి ప్రారంభించారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మె డిమాండ్లు న్యాయమైనవని రాష్ట్ర ప్రభుత్వమే ఇచ్చిన మాట తప్పిందని తెలిపారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విరమించే విధంగా చర్చించి పరిష్కరించాలని తెలిపారు. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలని సిఐటియు ఇతర ప్రజా సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, చిన్నారి, విజయ, ఇంద్ర, కుమారి, రవనమ్మ, లక్ష్మి, పాడేరు ప్రాజెక్టు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతంలో ముగిసిన బూట్ క్యాంపు, హ్యాకథాన్

మాధవధార, డిసెంబర్ 12, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు "సి"లాంగ్వేజ్ మీద ఈనెల 4వ తేది నుంచి 11 తేది వరకు బూట్ క్యాంపు, హ్యాకథాన్ నిర్వహించారు. ఇందులో అన్ని విభాగాల విద్యార్థులు ఎంతో ఆసక్తి కనబరచారు. కాయిన్ సంస్థకు చెందిన ట్రైనర్స్ విద్యార్థులు అందరికి "సి" లాంగ్వేజ్ మీద బూట్ క్యాంపులో చక్కగా తీర్చిదిద్ది కోడింగ్ కాంపిటీషన్‌లో పాల్గొనే విధంగా చేసి వారిలో ఆసక్తి పెంపొందించారు. ప్రతిభ కనపరిచిన వారిలో మొదట స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5వేలు, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.3వేలు, మూడో స్థానం పొందిన విద్యార్థికి రూ.2వేలు చొప్పున నగదు బహుమతిని, హ్యాకేథాన్‌లో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ సీతం కళాశాల డైరెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కాయిన్ సంస్థకు చెందిన శ్రీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ కోడింగ్ అన్ని బ్రాంచ్‌ల విద్యార్థులకు ఎంతో అవసరం అని, కాబట్టి విద్యార్థులు అందరూ కోడింగ్ మీద పట్టు సాధించాలని కోరారు. కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమలు మరిన్ని నిర్వహిస్తామని విద్యార్థులు ఆసక్తిగా పాల్గొనాలని కోరారు. అలాగే కాయిన్ సంస్థకు చెందిన ట్రైనర్స్ శ్రీ కృష్ణ చైతన్య, రవిచంద్ర, వనజ, నవీన్ విద్యార్థులకు ఎన్నో విషయాలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ బూట్ క్యాంపు, హ్యాకథాన్ వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఉన్నాయి అని కోడింగ్‌లో ప్రవీణ్యత సాధిస్తే భవిష్యత్తులో విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని తెలిపారు. మొదటి సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ వెంకట లక్ష్మి, ప్లేసెమెంట్ ఆఫీసర్స్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే ద్వారంపూడితో స్టీల్ ప్లాంట్ ఏజీఎం భేటీ

### పేట అసెంబ్లీ టికెట్ ఆశావాహులు డా.ప్రకాశ రత్నం

పాయకరావుపేట,డిసెంబర్ 12, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం వైకాపా టికెట్‌కు యత్నిస్తున్న డా.ప్రకాశరత్నం తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పట్టణ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందించారు. పేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా టికెట్‌కు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ వైద్య విభాగం సహాయ జనరల్ మేనేజర్ డాక్టర్ తాడి ప్రకాశ రత్నం యత్నిస్తున్న విషయం తెలిసిందే! ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ద్వారంపూడితో భేటీ అయిన డా.ప్రకాశరత్నం టికెట్ కోసం యత్నిస్తున్న తనకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఇప్పటికే ఆయన వైసిపి కీలక నేత, ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి సహా పార్టీ పెద్దలను కలిసి పేట అసెంబ్లీ టికెట్‌కు తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరినట్లు ఎమ్మెల్యే ద్వారంపూడికి తెలియజేసినట్లు తెలిపారు. కాగా స్టీల్‌ప్లాంట్‌లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న డా.ప్రకాశ రత్నం ఇటీవల అయన పేద ప్రజలకు అందించిన వైద్య సేవలు సహా ఇప్పటి వరకు తాను చేబట్టిన సేవా కార్యక్రమాలకు సంబంధించి తన వ్యక్తిగత వివరాలతో కూడిన అభ్యర్థన పత్రాలను పార్టీ అధి నాయకత్వానికి అందజేసినట్లు డా.ప్రకాశరత్నం తెలిపారు. పేట అసెంబ్లీ టికెట్ విషయమై తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించేందుకు వీలుగా తనకు సహకరించాలని తన వ్యక్తిగత వివరాలతో కూడిన అభ్యర్థన పత్రాలను స్టీల్‌ప్లాంట్ వైద్య విభాగం ఏజిఎం డా.ప్రకాశరత్నం ఎమ్మెల్యే ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డికి అందజేసినట్లు తెలిపారు.



లోకేష్ పాదయాత్ర లో మండలంలోని దేవవరం జంక్షన్‌కు వచ్చే సరికి మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ లోకేష్‌కు గొర్రెపిల్లను బహుమతులు ఇస్తూ ప్రభుత్వం వస్తే యాదవుల రిజర్వేషన్ మార్చాలని గొర్రెలకు సబ్సిడీ ప్రకటించాలని కోరిన దృశ్యం. (నక్కపల్లి - ప్రభాతవార్త

## తుఫాన్ బాధిత రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు -సిపిఎం రాష్ట్ర నేత మంతెన సీతారాం



వి.ఆర్.పురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఇటివల సంభవించిన మీచౌంగ్ తుఫాన్ కారణంగా పంటలు కోల్పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ రావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ కుమార్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం పై నేతలతో కూడిన సిపిఎం బృందం సభ్యులు మండలంలోని గున్నంకొండ, వి.ఆర్.పురం, శ్రీరామగిరి, సీతంపేట, చొక్కనపల్లి తదితర గ్రామాల వెంట పర్యటించి తుఫాన్‌కు దెబ్బతిన్న మిర్చి, వరి, పొగాకు తదితర పంటలను పరిశీలించి, బాధిత రైతులను పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంటలు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.50వేల పంట నష్టపరిహారం చెల్లించాలన్నారు. పర్యటనలో వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, గూటాల శ్రీనివాస్‌రావు, చీరపు తాతబాబు తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ పథకాన్ని 25 లక్షలకు పెంచటం అభినందనీయం

### అల్లూరి జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి వైద్య ఖర్చుల నిమిత్తం పది లక్షల రూపాయల నుండి 25 లక్షల రూపాయలకు పెంచుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం అభినందనీయమని అల్లూరి జిల్లా వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. గతంలో బడుగు బలహీన మధ్యతరగతి ప్రజలు రోగాలు సంభవిస్తే ఆసుపత్రిలో ఖర్చులకు భయపడి ఆసుపత్రులకు వెళ్లాలంటేనే భయపడే వారని, కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకానికి 25 లక్షల రూపాయల వరకు వైద్య ఖర్చులకు ఇవ్వడం జరుగుతుందని నిర్ణయం తీసుకోవడంతో ప్రజలు హర్షిస్తున్నారన్నారు. పూర్తిస్థాయిలో క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకు నయం చేసే వరకు 25 లక్షల రూపాయలు వరకు ఖర్చు ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు 1000 రకాల జబ్బుల నుండి 3327 రకాల జబ్బులు వరకు పెంచుతూ ఆరోగ్యశ్రీలో కలపటం జరిగిందని వైద్యానికి వెయ్యి రూపాయలు దాటిన ఆరోగ్యశ్రీని వర్తింప చేసుకోవచ్చని ఆరోగ్యశ్రీ పథకం వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇటువంటి మంచి నిర్ణ యం తీసుకుంటున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించారని కోరారు.

## అంజోడలో ఘనంగా ఆర్య వైశ్య వన భోజనాలు



అరకులోయ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలోని అంజోడా ఫారంలో మంగళవారం ఆర్యవైశ్య వనభోజనాలు కార్యక్రమం ఘనంగా జరిగింది. అరకులోయ, సుంకరమెట్ట, బోసుబేడ, అరకు తదితర గ్రామాలకు చెందిన ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోజంతా సందడి చేశారు. మహిళలు, యువకులు పలు పోటీలు నిర్వహించుకుని ఆనందంగా గడిపారు. ముఖ్యంగా యువత కేరింతలతో, నృత్యాలతో అలరించారు. ఆర్యవైశ్యుల వన భోజనాలతో అంజోడ ఫారం సందడి సందడిగా మారింది. ఆర్యవైశ్య వనభోజనాల కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఆర్యవైశ్యులతో కాసేపు ముచ్చటించి అందర్నీ సంతోషింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిత్యం వ్యాపార లావాదేవీలతో బిజీగా ఉండే వ్యాపారులు తమ కుటుంబ సభ్యులతో, బంధువులతో ఒకే దగ్గరికి చేరి రోజంతా సంతోషంగా గడపడం ఆనందదాయకం అన్నారు. భవిష్యత్తులో కూడా ఐకమత్యంతో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు. అనంతరం ఆర్యవైశ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పెద్దలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలతో సెల్ఫీ దిగిన నారా లోకేష్



నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డి గళ్ళు జంక్షన్ వద్ద మంగళ వారం మధ్యాహ్నం జరిగిన మహిళా సదస్సు అనంతరం మహిళలతో కలిసి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇవ్వగలం పాదయాత్ర సందర్భంగా సెల్ఫీ దిగి వారిని సంతోషపరిచారు. ఆయనతోపాటు టిడిపి మహిళా రాష్ట్ర నేత వంగలపూడి అనిత ఉన్నారు.

## బైరా దిలీప్ చక్రవర్తిని కలిసిన టిడిపి శ్రేణులు..



నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా యాత్రలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనను పలు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మీ నాయకత్వం అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంనకు అవసరం అంటూ ఆయనను కలిసి పలు విషయాలు మాట్లాడారు.

## ఫొటోస్ కోసం ఎగబడిన టిడిపి శ్రేణులు



నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా చిన్న దొడ్డుగల్లు క్యాంపు వద్ద వచ్చిన వారి అందరికీ ఫోటో సెల్ఫీ ఇస్తానని చెప్పడంతో ఊహించిన విధంగా ఆయనతో ఫోటో దిగేందుకు కార్యకర్తలు నాయకులు ఎగబడ్డారు. సుమారు 1500 మంది వరకు ఆయనతో ఫోటోలు దిగేందుకు సిద్ధమవడంతో గంటన్నర సమయం తీసుకొని అందరికీ సెల్ఫీ ఫోటో ఇచ్చి ప్రతి కార్యకర్తకు భుజం తట్టి కష్టపడి పని చేయాలని సూచించారు.



## లోకేష్‌ను కలిసిన జనసేన కార్యకర్తలు..

నక్కపల్లి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

యువగళం పాదయాత్ర నక్కపల్లి మీదుగా వస్తుండడంతో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత జనసేన పార్టీ యువకులను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు పరిచయం చేశారు. కలిసికట్టుగా అందరం పనిచేయాలని చెబుతూ వారందరినీ సత్కరించారు. లోకేష్‌ను కలిసిన వారిలో పాము గణేష్ పిక్కి స్వామి, అప్పలరాజు, గంట నరసింగరావు (గబ్బర్ సింగ్)లు ఉన్నారు.

## పార్టీకి కట్టుబడి ఉంటాము.....పార్టీ నిర్ణయాన్ని శిరసా వహిస్తాము

### -గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, తనయుడు దేవన్ రెడ్డి

గాజువాక డిసెంబర్ 12,ప్రభాతవార్త



గాజువాక వైకాపా సమన్వయ కర్తగా కొనసాగుతున్న గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు దేవన్‌రెడ్డిని తప్పించి అనూహ్యంగా గాజువాక వైకాపా సమన్వయ కర్తగా మరొకరి పేరు తెరపైకి రావడంతో ఉత్తరాంధ్ర వైకాపా ప్రాంతీయ సమన్వయకర్త డా.వైవీ సుబ్బారెడ్డి నివాసంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైకాపా ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ నేను గాని, నా కుమారులు కానీ ఎల్లప్పుడూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికు నమ్మకస్తులుగా ఉంటాం. పార్టీకి విధేయులుగా ఉంటాం. ముఖ్యమంత్రి జగన్ ఏ నిర్ణయం తీసుకున్నా పార్టీ శ్రేయస్సు కోసం కంకణబద్ధులై ఉంటాం. జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలి, అదే మాకు ముఖ్యం అన్నారు. అలానే దేవన్ రెడ్డి మాట్లాడుతూ నిన్న నేను నా వ్యక్తిగత పనులు మీద బయటకి వెళ్ళాను, వెళ్లేముందు మా ఇంచార్జి సుబ్బారెడ్డితో మాట్లాడి వెళ్ళాను. అక్కడ ఫోన్ సిగ్నల్స్ లేవు. నిన్న నేను మళ్ళీ సిటీకి వచ్చే లోపు నామీద చాలా పుకార్లు లేపారు. అయినా మా నాన్న ఎమ్మెల్యేగా ఉండగా నేనెందుకు పార్టీకి రాజీనామా చేస్తాను. నేను పార్టీతోనే వున్నాను అని చెప్పి మా పెద్దలు సుబ్బారెడ్డి వివరణ ఇచ్చేందుకే నేను, మా నాన్న వచ్చాము. మేము ఎప్పటికి ముఖ్యమంత్రి జగన్ మాటకి, పార్టీకి కట్టుబడి ఉంటాము. పార్టీ నిర్ణయాన్ని శిరసా వహిస్తామని తెలిపారు.



పాయకరావుపేటలో యువగళం పేరుతో అడుగుపెట్టిన టిడిపి జాతి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న బైరా ఫౌండేషన్ చైర్మన్ బైరా దిలీప్ చక్రవర్తి ఉన్న దృశ్యం (పాయకరావుపేట, నక్కపల్లి, ప్రభాతవార్త)




# జమ్మూకాశ్మీర్‌పై 370 ఆర్టికల్ తీర్పు దురదృష్టకరం

## - సిపిఐ జాతీయకార్యదర్శి డాక్టర్ నారాయణ

**తిరుపతి,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** జమ్మూకాశ్మీర్‌పై 370 ఆర్టికల్‌పై వచ్చిన తీర్పు దురదృష్టకరమని, న్యాయవ్యవస్థ ఒక పంజరంలో చిలుకలా మారిందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ వ్యాఖ్యానించారు. తెలంగాణాలో కెసిఆర్ వ్యవహరించిన తీరుతోనే ఎన్నికల్లో ఓటమికి కారణమని, ఆంధ్రప్రదేశ్‌లోనూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి, నియంతృత్వ ధోరణితో పరిపాలన సాగిస్తుండటం వల్ల ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం తిరుపతిలోని పార్టీ కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ మీడియాతో మాట్లాడారు. నియంతృత్వ ధోరణితో పరిపాలన సాగిస్తున్న జగన్‌కు సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. పరిపాలన దక్షత లేకుండా, ప్రజాస్వామ్య హక్కులను ,బాధ్యతలను విస్మరించి రాక్షసపాలన సాగించాడని విమర్శించారు. ఎమ్మెల్యే అభ్యర్థులను మార్చినంత మాత్రం జగన్‌కు ఏమీ ఒరగదని, తనపై ఉన్న వ్యతిరేకతను ఎమ్మెల్యేలపై చూపుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణా ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్‌లో పునరావృతం కాబోతున్నాయన్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో 60వేల ఎకరాల్లో పంటనష్టం జరిగిందని, ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలనలు జరపకుండా గాల్లోనే తిరుగుతూ చూడటం ఈ రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. రాష్ట్రంలో వైసిపి, కేంద్రంలో బిజెపి పాలనపై ప్రజలు విసిగిపోయారని అన్నారు. బైజూస్ సంస్థ ద్వారా ఆన్‌లైన్ తరగతులు బోధిస్తామని బజాజ్‌సంస్థకు అప్పగించి వేలాదిమంది విద్యార్థుల తల్లిదండ్రుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. బైజూస్, బజాజ్ కార్యాలయాలపై దాడులకు పూనుకుని బాధితులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 55వేలమంది అంగన్‌వాడీ కార్మికులు పనిచేస్తుంటే వారికి ప్రభుత్వం తరపున కనీస వేతనం మంజూరుచేయలేదని విరుచుకుపడ్డారు. జీతాలు పెంచితే పథకాలు ఆగిపోతాయని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మీడియాతో వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు. గ్రామసచివాలయాల ద్వారా సర్వేచేసి తుఫాన్‌కు నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేలరూపాయలు తక్షణ సాయం అందించాలన్నారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యుడు హరినాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శివారెడ్డి, తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.



# టిడ్కో గృహాలు త్వరగా పూర్తి చేయండి

## - రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 12, ప్రభాతవార్త :** టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ క్యాంపు కార్యాలయంలో అమలాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న గృహ సముదాయాల నిర్మాణాలపై మున్సిపల్ కమీషనర్, ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం మంత్రి సురేష్ సమీక్షించారు. పేదలందరికీ ఇళ్ళు విషయంలో రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా ్టత్మకంగా నిర్మాణాలు పూర్తి చేసు ్తందని అధికారులు ఆలసత్వం వీడాలని ఆయన అన్నారు. టిడ్కో గృహల నిర్మాణాలను త్వరగా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. అన్ని మౌళిక వసతులతో పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాల అమలు తీరు గురించి మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి విశ్వరూప్, కమీషనర్ నాయుడు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# స్వర్ణమ్మకు హారతులు



**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో శతాబ్దాల క్రితం నిర్వహించిన ' గంగా హారతుల్ని' శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి మూడేళ్ళ క్రితం పునరుద్ధరింపజేశారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,వారి సహచరులు,ఆలయ ఇఓ కె.యస్.రామారావు సారధ్యంలో గంగా హారతులను తప్పక నిర్వహించాలని ధృడ సంకల్పంతో చేపట్టారు. అయితే ఓ వైపు తుఫాను ప్రకటనలు మరో వైపు మూడు రోజుల పాటు కుండపోత వర్షం కురిసినా ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని ఉత్సవం ఆయనే జరిపించుకుంటారని ధృడ సంకల్పంతో గంగా హారతులను ఏర్పాటు చేసారు. సత్ సంకల్పంతో చేపట్టిన కార్యక్రమం మంగళవారం రాత్రి విజయవంతం అయ్యింది.శాసనసభ్యుని నిర్ణయం జనం మదిలో ప్రత్యేక స్థానం సాధించారు. మంగళవారం రాత్రి ఇక్కడి జీవనది స్వర్ణముఃఖ నదిలో గంగమ్మకు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు. కాశి, విజయవాడ, కృష్ణానదిలో నిర్వహించే పవిత్ర హారతుల్ని ఇక్కడ ప్రారంభింపజేశారు. పూర్వం రాయలసీమను రతనాల సీమగా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు తన విజయయాత్రలో భాగంగా శ్రీకాళహస్తికి వచ్చినపుడు కార్తీక మాసం. ఆ రోజుల్లో స్వర్ణముఃఖ నదిలో హారతులు నిర్వహించే వారని ఆ హారతుల్లో శ్రీకృష్ణదేవరాయాలు కుటుంబసమేతంగా పాల్గొన్నారని స్థానికులు చెబుతారు.అయితే తరువాత కాలంలో ఈ ఉత్సవం దేవస్థానం నిర్వహించేది లేదు.2019లో జరిగిన ఎన్నికల్లో వైకాపా నుంచి పోటీ చేసి గెలుపొందిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయంలో పురాతన కాలంలో నిర్వహించే పూజలు,సేవలకు సంబంధించి ఆరా తీశారు. క్షేత్ర పరిరక్షణ సమితిలోని వృద్ధులైన బ్రాహ్మణుల్ని విచారించారు.వారి సూచనలతో కార్తీక మాసం చివరి రోజు' స్వర్ణమ్మ హారతులు' ఇవ్వటానికి నిర్ణయించారు.

ధర్మకర్తల మండలి సారధ్యంలో . .

శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డు నుంచి స్వర్ణముఃఖ నది ప్రవహిస్తుంది.ఏడు కొండల్లో పుట్టి సముద్రంలో కలిసే జీవనది స్వర్ణముఃఖ శ్రీకాళహస్తి పట్టణాన్ని రెండుగా విభజిస్తుంది.ఈ నది ఒకప్పుడు బంగారు చాయ కల్గి ఉండేది. నేడు ఇసుకాసురులతో బక్క చిక్కింది. రాళ్ళు రప్పలతో నిండింది. ఇటు అటు ఆక్రమణలతో కుచించుకుపోయింది. మున్సిపల్ మురికి నీటితో నిండి' మురికి ముఃఖగా మారింది'ఈ దుస్థితిని గమనించి గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు' అమృతపథకంలో' రూ.26కోట్లు కేటాయించి టెండర్లు పిలిచి మురికి నీటిని తరలించుటకు ప్రణాళికలు రూపొందించారు. కానీ ప్రభుత్వం మారటంతో పనులు ఆగిపోయాయి.ఎన్నికల హామీల్లో స్థానిక శాసనసభ్యుడు స్వర్ణముఃఖ ప్రక్షాళణ చేస్తామంటూ ప్రకటించారు. వారం రోజుల నుంచి ప్రతి రోజూ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు దగ్గరుండి స్నాన ఘట్టాలు నదీ ఒడ్డును ఆకట్టుకునే రీతిలో లైటింగ్ వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా తాత్కాలిక షెడ్డులను నిర్మింపజేసారు. శ్రీకాళహస్తి ఏరియాలోని స్వర్ణముఃఖని చక్కగా శుభ్రం చేశారు. పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదల్ని తొలగించారు. నదికి పూర్వ వైభవం కాకున్నా చక్కటి రూపం కల్పించారు. చూపరుల్ని ఇట్టే ఆకట్టుకునే విధంగా తీర్చి దిద్దటానికి అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతగా వ్యవహారించారు. శ్రీకాళహస్తి దేవస్థానం తరఫున కార్తీక మాసం అమావాస్య పవిత్ర దినమైన మంగళవారం' స్వర్ణముఃఖ హారతులు' ఏర్పాటు చేశారు. గంగమ్మఅమ్మవారు, మరో వైపు సోమాస్కందమూర్తి అయిన శివయ్యలను అంగరంగ వైభవంగా ముస్తాబు చేసి జలవినాయక ఆలయం వద్ద ఏర్పాటు చేశారు.నభూతో అన్నట్లు హారతుల్ని నిర్వహించారు.శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి పునఃప్రారంభించిన ఉత్సవాలను మరింత పట్టుదలగా శ్రీనివాసులు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేశారు.స్వర్ణముఃఖ అందాల్ని హారతుల్ని తిలకించటానికి స్థానికులే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు, ప్రజలు తండోపతండాలుగా కదలి వచ్చారు.స్వర్ణముఃఖ తీరం భక్త జనులతో కిట కిట లాడింది.

స్వర్ణముఃఖ కరకట్ట వద్ద భక్తులు వీక్షించేలా బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో శివనామస్మరణతో దద్దరిలింది. హారతులతో పునీత మైంది.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఇఓ కె.యస్.రామారావు, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డిలు ఏర్పాట్లు పర్యవేక్షించగా అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## ఎపిలో నిరుద్యోగిత రేటు 24 శాతానికి పెరగటం దురదృష్టకరం: లోకేష్ ట్వీట్

**అమరావతి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చితే ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా నిరుద్యోగిత రేటు నమోదైందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన ట్వీట్‌లో పోస్ట్‌చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగిత రేటు 24 శాతానికి పెరగటం దురదృష్టకరమని, ఉద్యోగ-ఉపాధి అవకాశాలతో వర్ధిల్లిన రాష్ట్రాన్ని జగన్ నాశనం చేశారన్నారు. ఫలితంగా యువత నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. అన్ని అర్హతలు ఉన్న ఎపి యువత భవిత మెరుగుపడాలి ..అంటూ లోకేష్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

**అంగన్‌వాడీలను మోసం చేసిన సిఎం:**

అందరినీ మోసం చేసినట్టే, అంగన్‌వాడీ వర్కర్లను జగన్‌మోసం చేశారన్నారు. పనికితగ్గ వేతనం మాట తప్పారని, పక్క రాష్ట్రాల కంటే ఎక్కువ జీతం హామీపైనా మడమ తిప్పారన్నారు. విపరీతమైన పనిఒత్తిడి పెంచేశారన్నారు. గత్యంతరం లేని స్థితిలో వేతనాల పెంపు , గ్రాట్యూటీ డిమాండ్ల సాధనకు నిరసన బాట పట్టిన అంగన్‌వాడీల ఉద్యమానికి టిడిపి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని లోకేష్ పేర్కొన్నారు.

# రైతులు ఆందోళన పడొద్దు: ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది

## - క్యాంప్ కార్యాలయంలో సిఎం జగన్మోహనరెడ్డి

**జగ్గయ్యపేట, డిసెంబర్ 12, ప్రభాతవార్త** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటలకు సంబంధించిన రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా బాధిత రైతులను ఆదుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి హామీ ఇచ్చారని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను వెల్లడించారు. సిఎం జగన్మోహనరెడ్డితో సిఎం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం తుపానుతో దెబ్బతిన్న పంటలు, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై జరిగిన సమీక్షలో తనతోపాటు మంత్రి జోగి రమేష్, ఎంఎల్ఏలు కొడాలి నాని, పేర్ని నాని, సింహాద్రి రమేష్, వి వంశీ తదితర అధికారులు వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి హరికిరణ్, పౌరసరఫరాల శాఖ ఎండి వీరపాండ్యన్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనుణ్‌కుమార్, సిఎంఓ అధికారులు పాల్గొని చర్చించినట్లు ఉదయభాను తెలిపారు. రంగుమారిన, తడిసిన ప్రతి గింజను కొనుగోలుచేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇదే విషయాన్ని రైతు సోదరులందరికీ తెలియజేసి వారిలో భరోసా నింపాలని సిఎం ఆదేశించినట్లు చెప్పారు. కొన్ని నిబంధనలను సడలించైనా రైతులకు న్యాయం చెయ్యాలని, ధాన్యాన్ని కొనుగోలుచేసి మిల్లులకు పంపే బాధ్యతను పౌరసరఫరాల శాఖ అధికారులు తీసుకుంటారని, ఆర్బీకేల వారిగా ఈ కొనుగోళ్ళు జరుగుతాయని సిఎం చెప్పారన్నారు. అంతే కాకుండా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు ఇప్పటికే అన్ని రకాల చర్యలను ప్రభుత్వం తీసుకుంటోందని, పంటనష్టపోయిన వారికి వైఎస్ఆర్ ఉచిత బీమాకింద పరిహారం అందించేందుకు అనుసరించాల్సిన ప్రక్రియను సమర ్థవంతంగా చేపట్టి నష్టపోయిన ప్రతిరైతును ఆదుకునేలా అవసరమైన చర్యలు



సిఎం జగన్మోహనరెడ్డితో సిఎం క్యాంప్ కార్యాలయంలో తుపానుతో దెబ్బతిన్న పంటలు, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై జరిగిన సమీక్షలో పాల్గొన్న నేతలు

తీసుకోవాలని అధికారులు సిఎం ఆదేశించినట్లు వివరించారు.

కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తి

కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి తాను చేసిన కృషి ఫలించిందని, టెండర్ల ప్రక్రియ పూర్తికాగా త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని ప్రభుత్వవిప్ ఉదయభాను మంగళవారం తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని ముక్త్యాల వద్ద కృష్ణానదిపై పల్నాడు జిల్లా మాదిపాడు వరకు రెండు జిల్లాలను కలుపుతూ దాదాపు రూ.60 కోట్ల నిధులతో నిర్మించే బ్రిడ్జి వలన రెండు జిల్లాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని, ఎంతో కాలంగా కలలు కంటున్న ఈప్రాంత వాసుల కలలు సాకారం అవుతున్నాయని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ఈబ్రిడ్జి నిర్మాణం వలన 80 కిలోమీటర్ల దూరం పల్నాడు, గుంటూరు జిల్లాలకు చేరేవారికి తగ్గుతుందన్నారు. హైదరాబాద్ నుండి చిత్తూరు వంటి రాయలసీమ జిల్లాలకు కూడా దూరం తగ్గుతుందన్నారు.

ముస్లింలను రెచ్చగొడుతున్న మాజీ ఎంఎల్ఏ రాజగోపాల్

జగ్గయ్యపేట టిడిపి మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ ముస్లింలను రెచ్చగొడుతూ కాలం వెల్లదీస్తున్నారని, పట్టణంలో షాదీఖానా నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ స్థలంలో రూ.2 కోట్లతో 76 సెంట్ల స్థలంలో షాదీఖానా నిర్మిస్తానని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్న మాట వాస్తవమేనని, కొన్ని దుష్టశక్తులు కరపత్రాలు పంచి అడ్డుపడటంతో మున్సిపల్ స్థలంలో కౌన్సిల్ ఆమోదంతో శాంతినగర్‌లో రూ.70 లక్షలతో 29 సెంట్ల స్థలంలో షాదీఖానా నిర్మించటం జరుగుతుందని వారు వివరించారు. మంచిపని జరుగుతుంటే చూసి ఓర్వలేక కువిమర్శలకు దిగుతున్నారని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. సమావేశంలో జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి షేక్ జుబేర్, షాదీఖానా ప్రెసిడెంట్ ఎకై ్సడ్ బాషా, జామియ మజీద్ ప్రెసిడెంట్ షేక్ జలీల్, మైనార్టీ నాయకులు షేక్ సయ్యద్ అలీ, రహమతుల్లా, అల్లాభక్షు, షేక్ సైదా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# భోళాశంకరునికి అష్టోత్తర కలశాభిషేకం

## లక్షబిల్వార్చన, కుంకుమార్చనలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో 12 సంవత్సరాల తరువాతనిర్వహించిన స్వామి వారికి కోటి బిల్వార్చన,అమ్మవారికి కుంకుమార్చనలు సోమవారంతో ముగిసాయి.ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలోని గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఆలయ సంప్రదాయం మేరకు అష్టోత్తర శత శంఖాభిషేకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

పది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించిన' లక్ష బిల్వార్చన, కుంకుమార్చనలు' మంగళవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఆలయంలో భారీ ఎత్తున పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు డాక్టర్ స్వామినాధన్ గురకుల్ సారధ్యంలో హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదపండితుల వేద మంత్రాలతో ఆలయం దద్దరిల్లింది.ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఈ పూజలు నిర్వహించబడుతుందన్నారు. . భోళాశంకరునికి బిల్వాలంటే ఎంతో ఇష్టమని కాబట్టి దీర్ఘకాలం తరువాత సుమారు 120 మంది వేదపండితులతో 28రోజుల పాటు బిల్వార్చనలు, కుంకుమార్చనలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు దేవాదాయశాఖ రూ.50లక్షలు బడ్జెట్ కేటాయించింది. స్థానికంగా వేదపండితులు లేనందువల్ల బయటి ప్రాంతాల్లోని వేదపాఠశాలల్లో వేదం నేర్చుకుంటున్న వారిని రప్పించారు. కాగా నెల రోజుల పాటు పూజలతో పునీతమైన బిల్వాలు, కుంకుమ పది రోజుల పాటు ప్రతి ఏడాది నిర్వహించే లక్ష బిల్వార్చనలు, కుంకుమార్చనల కుంకుమ నిమజ్జనం జరిపారు. బిల్వాలు, కుంకుమలతో స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు అభిషేకించేందుకు ఈ పూజలు రూపకల్పన చేసినట్లు ఆలయార్చకులు తెలిపారు.అలాగే అమ్మవారికి కుంకుమంటే ఎంతో ఇష్టమని కాబట్టి అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహించిన్నట్లు తెలిపారు. కాకినాడకు చెందిన కుంకుమ దాతలు జోగి పోలయ్య కుటుంబసభ్యులు కుంకుమార్చనకు వారు 400 కిలోల మేలైన నాణ్యమైన కుంకుమను బహూకరించారు.

**శాస్త్రోక్తంగా శతశంఖాభిషేకం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే లక్ష బిల్వార్చన, కుంకుమార్చనల్లో భాగంగా మంగళవారం ముగింపు సందర్భంగా స్వామి గర్భగుడి ఎదురుగా స్వామి అమ్మవార్ల క లశాలను ఏర్పాటు చేశారు. అష్టోత్తర శత కలశాభిషేకంకు 108 కలశాలను ఏర్పాటు చేశారు. పూజలు నిర్వహించారు.పూర్ణాహుతి గావించారు. అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. ప్రధాన కలశాలను ప్రదక్షిణ జరిపారు. ఆ జలాలతో అభిషేకించారు.స్వామి అమ్మవార్ల గర్భగుడుల వద్ద కుంభం (తిరుప్పావడ) నిర్వహించారు. స్వామి అమ్మవార్లకు ధూప దీప నైవేద్యం హారతులు, మంత్రపుష్పం నిర్వహించారు.

పది రోజుల పాటు నిర్వహించిన లక్ష బిల్వార్చన, కుంకుమార్చనల లో వాడిన పత్రి కుంకుమలను భక్తి శ్రద్ధలతో సన్నిధి వీది గుండా ఊరేగింపుగా తీసుకెళ్ళి పవిత్ర జీవనది స్వర్ణముఃఖ నదిలో నిమజ్జనం జరిపారు.

సాయంత్రం ప్రదోష కాలంలో ప్రకారం లోపల ఉత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఈఓ కె.యస్ రామారావు దంపతులు వారి కుటుంబసభ్యులు పాల్గొని సంకల్పం చేశారు. ఏర్పాట్లను ఆలయ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య,, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదదర్శనం నాయుడు, హరియాదవ్, అనువంశిక ప్రధానార్చకులు డాక్టర్ స్వామి నాధన్ గురుకుల్ డాక్టర్ స్వామి నాధన్,అర్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, అచ్చితా గురుకకుల్, సురేష్ గురుకుల్, నిరంజన్ గురుకుల్ వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతలో వైఎస్సార్సీ ప్రభుత్వం విఫలం

## - టిడిపి మహిళా నేతల మండిపాటు

**అమరావతి, డిసెంబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో మహిళలకు భద్రత కల్పించటంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీమహిళా నేతలు విమర్శించారు. ఇటీవల వచ్చిన ఎన్సీ ఆర్బీ 2022కు సంబంధించిన వివరాలపై మంగళవారం మీడియాసమావేశంలో మాట్లాడారు. ఎపిలో మహిళలు ,పిల్లలపై నేరాలు పెరిగాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజాడేటాను సూచిస్తుందని తెలుగు మహిళలు పేర్కొన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ అసమర్థత కారణంగా రాష్ట్రంలో ఎంతోమందిమహిళలు ప్రాణాలు కోల్పోయారని మండిపడ్డారు. మహిళా కమిషనర్ మాజీ చైర్‌పర్సన్ నన్నపనేనిరాజకుమారి, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ, తెలుగు మహిళ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మేఘాల దేవి, తెలుగు మహిళా నరసాపురం పార్లమెంట్‌అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి, తెలుగు మహిళా అనకాపల్లిఅధ్యక్షురాలూడారి మంజు, తెలుగు మహిల కాకినాడ పార్లమెంట్‌అధ్యక్షురాలు సుంకర పావని, తెలుగు మహిళ అమలాపురం పార్లమెంట్‌అధ్యక్షురాలు పచ్చెట్టివిజయలక్ష్మి, తెలుగు మహిళ విజయనగరం పార్లమెంట్ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, తెలుగు మహిళ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, తెలుగు మహిళ కడప పార్లమెంట్ అధ్యక్షురాలు సుధ, తెలుగు మహిళ విజయవాడ పార్లమెంట్ అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి మీడియా సమావేశాల్లో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళల భద్రతపై తమ ఆందోళన వ్యక్తంచేశారు.రాష్ట్రంలో జగన్‌రెడ్డి అధికారంలోకివచ్చిన తర్వాతమహిళలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. ఎన్‌సిఆర్‌బి డేటా ప్రకారం లైంగికదాడి వ్యభిచారంకోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగాజరుగుతున్న రాష్ట్రాల జాబితాలో ఎపి మూడోస్థానంలో ఉందనిపేర్కొన్నారు. 2022లో మహిళలపై నేరాలకేసుల సంఖ్యలో 25,503కేసులను నమోదుతో దేశంలో ఆరవ స్థానంలో ఉందనిపేర్కొనాననరు. అంతేకాకుండా 2022లో 3,308 మంది పిల్లలపై నేరాలకేసులు నమోదయ్యాయని,

2021తో పోలిస్తే 24శాతంఎక్కువ పెరిగాయని నివేదికలు చెబుతున్నాయన్నారు. సైబర్ నేరాలకు సంబంధించి ఎపి ఐదో స్థానానికి తీసుకొచ్చిన ఘనత వైకాపా ప్రభుత్వానిదే అని మండిపడ్డారు. టిడిపి అధికారంలో ఉన్నపుడు మహిళలభద్రతకు పెట్టపీట వేసిందని నన్నపనేని రాజకుమారి గుర్తుచేశారు. మహిళల భద్రతకు భరోసా ఇవ్వటంలో వైకాపా ప్రభుత్వంవిఫలమైందన్నారు. సైకో సిఎంగా ఉంటే రాష్ట్రంలో శాంతిభద్రతలుఎలా ఉంటాయని అనటానికి జగన్‌రెడ్డిప్రభుత్వం మచ్చుతునక అన్నారు. జగన్‌పాలనలో మహిళలకు కనీస భద్రత కరువైందన్నారు. రాష్ట్రంలోని ప్రతిమహిళ తమ ఓటు హక్కుద్వారా వచ్చే ఎన్నికల్లోజగన్‌రెడ్డిని తరిమి కొట్టాలని రాజకుమారి పిలుపునిచ్చారు.

# అసైన్డ్ భూములపై సర్వహక్కులు కల్పించాలి


## తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**హైదరాబాద్, డిసెంబరు 12, ప్రభాతవార్త:** 1977 పిఓటి చట్టాన్ని రద్దుచేసి అసైన్డ్ యజమానులకు భూములపై సర్వహక్కులు కల్పించాలని తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శివయ్య ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించగా దీనికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి అసైన్డ్‌భూముల ఓనర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రభుత్వం దాదాపు 16లక్షల కుటుంబాలకు 24లక్షల అసైన్డ్ భూములను ఇవ్వడం జరిగిందన్నారు. ఈభూములపై యజమానులకు హక్కులు కల్పించాలని గత ప్రభుత్వానికి ఎన్నోసార్లు ఉద్యమాలు, వినతిపత్రాలు ద్వారా విన్నవించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా గత ప్రభుత్వం లాండ్ పుల్లింగ్ పేరుతో అసైన్డ్ భూములను తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతోమంది పేదలకు భూదానోద్యమం ద్వారా భూములకు కేటాయించి ఆదుకుం దన్నారు. కావున ప్రస్తుత ప్రభుత్వం ఈవిషయాన్ని దృష్టిలో పెట్టుకుని ల్యాండ్‌పుల్లింగ్ పేరుతో లాక్కున్న భూములను తిరిగి ఇప్పించడంతో పాటు హక్కులు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ అడ్వైజర్ సుదర్శన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రుద్రం శేఖర్, జనరల్ సెక్రటరీ బింగిరాములు, సర్దార్ శ్యాంపటేల్, మల్లారెడ్డి, నాగేశ్వర్‌రావు, మురళీధర్ దేశ్‌పాండే, స్కైలేష్‌బాబు, బి.క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లక్షమంది సంక్షేమం కోసం ఒకరిని తప్పిస్తే తప్పులేదు

## - తిరుమలలో మంత్రి అమర్‌నాథ్



**తిరుమల,డిసెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్నరేళ్ళలో ప్రజలకోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, అదే రీతిలో మరింతమందికి మంచిజరిగేలా వైసిపి చేపట్టిన కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా చూడాలనేది సిఎం ఆకాంక్ష అని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి అమరనాథ్ తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం చేపట్టిన గడపగడపకు కార్యక్రమంలో పనితీరు బాగోలేని నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పనితీరు సరిచేసుకోవాలని సిఎం జగన్ సూచించారన్నారు. అయినా వారిలో మార్పురాకపోవడంతోనే మార్చడం జరిగిందని సమర్ధించారు. రాష్ట్రానికి ఇదివరకు ఎన్నడూ చేపట్టని రీతిలో సంక్షేమపథకాలు అమలు చేయడం, అనేక కార్యక్రమాలు తీసుకురావడం ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయ వ్యవస్థ, ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో రాష్ట్రంలో క్రీడలను ప్రోత్స హించేలా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందన్నారు. త్వరలోనే రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు రానున్నాయని ,ఆ దిశగా ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్నామన్నారు. 2024 జనవరి నుండి ఫెన్షన్ 3వేలు రూపాయలు అందించనున్నామన్నారు. ఇదీ సామాన్యప్రజలకు సంతోషం కలిగిస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం మరింతమందిని మార్చకతప్పని పరిస్థితి అని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌ఛార్జిల మార్పు కొందరిలో అసంతృప్తి ఉందని, ఇదీ టీ కప్పులో తుఫాన్ లాంటిదని ,సమయం రాగానే సర్దుకుంటుందన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా మళ్ళీ జగన్‌ను చేయాలనే కృషి చేస్తామన్నారు. 15వతేదీ జరగనున్న రాష్ట్రమంత్రి వర్గసమావేశంలో ప్రజల సంక్షేమానికి సంబంధించి మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మంగళవారం ఉదయం అతిధిగృహం నుండి ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి అమరనాథ్ కుటుంబసభ్యులకు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసమేతంగా ఆలయంలోనికిచేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు.

13-12Pg 9cheli:Layout 1 1/1/02 5:59 AM Page 1



# ఉన్ని దుస్తులు ఇలా శుభ్రం చేద్దాం !

చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. కాబోర్డ్ నుంచి స్వెట్టర్లు, ఇతర ఉన్ని దుస్తులు బయటికి తీయాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ క్రమంలో ఉన్ని దుస్తులు ఉపయోగించేటప్పుడు వాటికి ఏ మాత్రం మరకలైనా లేదా మాసినట్లు కనిపించినా వెంటనే వాటిని ఉతికేస్తుంటాం... అయితే వాటిని అన్ని దుస్తులతో కలిపి కాకుండా విడిగా శుభ్రపరుచాల్సి ఉంటుంది. అలాగే ఉతికే విధానం కూడా వేరుగా ఉంటుంది. అదెలాగో తెలుసుకుందాం...



**ఎండలో వేయాలి...** మిగిలిన దుస్తులతో పోలిస్తే.. ఉన్ని దుస్తులను తరచూ శుభ్రం చేయాల్సిన అవసరం ఉండదు. కానీ ఎక్కువ రోజులు వాడకుండా పక్కన ఉంచడం వల్ల వాటి నుంచి అదో రకమైన వాసన వస్తుంటుంది. అయితే ఉన్ని దుస్తులను భద్రపరిచే ముందే ఉతుకుతాం కాబట్టి.. వాటిని ఒకసారి ఎండలో వేస్తే సరిపోతుంది. ఇలా చేయడం వల్ల వాటి నుంచి వచ్చే వాసన పోతుంది అలాగే వాటిలో ఏవైనా క్రిములు చేరినా అవి కూడా నశించే అవకాశం ఉంటుంది.

**విడిగా ఉతకాలి...** ఉన్ని దుస్తులను మిగిలిన వాటితో కలిపి ఉతకడం సరికాదు. ఎందుకంటే అవి ముదుచుకుపోయే అవకాశం ఉంటుంది. అందుకే వాటిని విడిగా శుభ్రం చేయాలి. దీనికోసం ఉన్ని దుస్తులను చన్నీళ్లలో పూర్తి మునిగేలా ఉంచాలి. కొంతమంది శుభ్రబడతాయనే ఉద్దేశంతో ఉన్ని దుస్తులను గంటల తరబడి డిటర్జెంట్ పౌడర్‌లో నానబెడుతూ ఉంటారు. కానీ ఇలా చేయడం వల్ల ఉన్ని త్వరగా పాడైపోతుంది. డిటర్జెంట్ పౌడర్ కలపని నీటిలో మాత్రమే వాటిని కొద్దిసేపు నాననివ్వాలి.



**ఎక్కువ రుద్దకూడదు...** ఉన్ని దుస్తులపై ఏవైనా మరకలు ఉన్నట్లైతే కొంతమంది వాటిని బలంగా రుద్దుతుంటారు. దీనివల్ల మరక పోవడం సంగతి పక్కన పెడితే దుస్తులు పాడైపోతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ఉన్ని దుస్తులు పూర్తిగా నానిన తర్వాత ఉప్పు, డిష్‌వాష్ లిక్విడ్, వెనిగర్.. మొదలైనవి. ఉపయోగించి రుద్దితే సరిపోతుంది. ఇలా రుద్దిన తర్వాత ఒకసారి నీటిలో ముంచి తీస్తే సరి.

**ఆ డిటర్జెంట్ వద్దు...** చాలామంది సాధారణ వస్త్రాలను ఉతకడానికి ఉపయోగించే డిటర్జెంట్‌నే ఉన్ని దుస్తులను ఉతకడానికి కూడ ఉపయోగిస్తారు. కానీ వాటిని శుభ్రం చేయడానికి ప్రత్యేకమైన ఉత్పత్తులు మార్కెట్లో లభిస్తున్నాయి. అవి ఉపయోగిస్తే.. ఉన్ని నాణ్యత తగ్గకుండా ఉంటుంది. ఒకవేళ అవి అందుబాటులో లేనట్లయితే బేబీ షాంపూని సైతం ఉపయోగించవచ్చు. చల్లటి నీటిలో కొద్దిగా బేబీ షాంపూ కలిపి వాటితో ఉన్ని దుస్తులు ఉతికితే అవి శుభ్రపడడంతో పాటు. వాటి నాణ్యతకూడా దెబ్బతినకుండా ఉంటుంది. ❑



# పోలి స్వర్గం

**కార్తీకమాసం చివరికి రాగానే గుర్తుకువచ్చే కథ 'పోలిస్వర్గం' ఇంతకీ ఎవరీ పోలి? ఆమె వెనుక ఉన్న కథ ఏంటి? దానిని తల్చు కుంటూ సాగే ఆచారం ఏమిటి? అంటే ఆసక్తికరమైన విషయాలు తెలుస్తాయి. పోలిస్వర్గం అచ్చం తెలుగింటి మహిళల కథ.**

కార్తీకంలో దీపం ప్రాధాన్యతనే కాదు, ఆ ఆచారాన్ని నిష్కల్మషంగా పాటించాల్సిన అవసరాన్నీ తెలియజేస్తుంది. పూర్వ కృష్ణా తీరంలోని ఓ గ్రామంలో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఆ కుటుంబంలో ఐదుగురు కోడళ్లు ఉండేవారంట. వారిలోని చిన్న కోడలే పోలి. ఆమెకు చిన్నతనం నుంచే పూజలు, దేవుడు అంటే ఎనలేని భక్తి, కానీ అదే భక్తి ఆమె అత్తగారికి కంటగింపుగా మారింది. తనలాంటి మహాభక్తురాలు వేరొకరు లేరని, ఆచారాలను పాటించే హక్కు ఆమెకే ఉందన్న అహంభావం. అందుకే కార్తీక మాసం రాగానే చిన్న కోడలిని కాదని మిగతా కోడళ్లను వెంటబెట్టుకుని నదికి వెళ్లి స్నానం చేసి దీపాలను వెలిగించి తిరిగొచ్చేది. ఈలోగా కోడలు ఎక్కడ దీపం పెడుతుందోనన్న అనుమానంతో అవసరమైన సరంజామ ఇంట్లో అందుబాటులో లేకుండా జాగ్రత్తపడి వెళ్లేదు. అయితే, పోలిదీపం పెట్టకుండా అత్తగారు చేసిన ప్రయత్నాలు సాగలేదు. పెరట్లోని పత్తి చెట్టునుంచి కాసింత పత్తిని తీసుకుని దానితో వత్తి చేసి, కవ్వానికి ఉన్న వెన్నను దానికి రాసి దీపాన్ని వెలిగించేంది. ఆ దీపం కూడా ఎవరికంటా పడకుండా దానిపై మేదరబుట్టను బోర్లించేంది. ఇలా కార్తీక మాసమంతా నిర్విఘ్నంగా దీపాలను వెలిగించింది పోలి. చివరికి మార్గశిర అమావాస్య రోజురానే వచ్చింది. కార్తీకం చివరి రోజు కాబట్టి ఆనాడు కూడా నదీస్నానం చేసి ఘనంగా దీపాలను వదదిలేందుకు అత్తగారు బయల్దేరింది. వెళుతూ వెళుతూ పోలికి ఆ రోజు కూడా దీపాలను వెలిగించే తీరిక లేకుండా పనులన్నీ అప్పగించింది. కానీ, పోలి ఎప్పటిలాగే ఇంటిపనులు చకచకా ముగించి, కార్తీక దీపాన్ని వెలిగించింది. ఎన్ని అవాంతరాలు ఎదురై, ఎంత కష్టమైనా కూడా ధర్మాచరణ చేసిన పోలిని చూసి దేవదూతలు ముచ్చట పడ్డారు. వెంటనే ఆమెను బొందితో స్వర్గానికి తీసుకు వెళ్లేందుకు పుష్ప విమనం దిగి వచ్చింది. అప్పుడే ఇంటికి చేరుకుంటున్న అత్తగారూ, ఆమె మిగతా కోడళ్లూ.. ఆ విమానాన్ని చూసి,



దీపం వెలిగించి నీటిలో వదిలితే.. ఆ మాసమంతా దీపారాధన చేసిన పుణ్యం వస్తుంది. వీలైతే ఈ రోజున బ్రహ్మణులకు దీపాన్ని లేదా స్వయం పాకాన్ని దానం చేస్తారు.



అది తమ కోసమే వచ్చిందని మురిసి పోయారు. కానీ అందులో పోలి ఉండే సరికి నిర్ఘాంత పోయ్యారు. ఎలాగైనా ఆమెతోపాటు తాము కూడా స్వర్గానికి వెళ్లాలనుకునే ఆత్రంలో పోలి కాళ్లు పట్టుకుని వేలాడేప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. విమానంలోని దేవ దూతలు, పోలికి మాత్రమే స్వర్గానికి చేరుకునేంతటి నిష్కల్మషమైన మనసుందని చెబుతూ వారిని కిందకి దింపారు. ఈ నేపథ్యంలో తెలుగునాట మహిళలంతా పోలిని తల్చుకుంటూ అమావాస్య రోజు ఉదయాన్నే అరటిదొప్పలలో వత్తులను వెలిగించి నీటిలో వదులుతారు. ఇలా వదిలిన అరటిదీపాలను చూస్తూ పోలిని తల్చుకుంటారు. కార్తీక మాసంలో ఏ రోజు దీపాన్ని వెలుగించలేక పోయినా ఈ రోజున 30వత్తులతో

తెలుగు వారు ఇటు పోలిని, అటు దీపాన్నీ కూడా శ్రీమహాలక్ష్మీ రూపంగా భావిస్తుంటారు. కాబట్టి చాలా మంది ఈ పోలి దీపాలను అమా వాస్య రోజున వెలిగిస్తే పోలి అమావాస్య కాకుండా, మర్నాడు పాడ్యమి రోజున వెలుగించుకుంటారు. అందుకే దీన్ని పోలి పాడ్యమి అంటారు. కార్తీకంలో దీపాలను వెలిగిస్తే బొందితో స్వర్గానికి చేరు కుంటామా లేదా అన్న మాట అటుంచితే, ఆచారాన్ని పాటించాలన్న మనసు ఉన్నప్పుడు, మార్గం దానంతట అదే కనిపిస్తుందని చెప్పడం ఈ కథలోని ఆంత్యం. భగవంతుని కొలవడానికి కావల్సిందే శ్రద్ధే కానీ ఆడంబరం కాదు. అన్నింటికీ మంచి ఆహంకారంతో సాగే పూజలు ఎందుకూ కొరగానివని ఈ కథ హెచ్చరిస్తుంది. అత్తాకోడళ్ల మధ్య సఖ్యత ఉండాలన్న నీతినీ బోధిస్తోంది. అందుకే కార్తీకమాసంలో ప్రతి తెలుగు ఇంట్లో పోలి స్వర్గం కథ వినిపిస్తూనే ఉంటుంది. ❑

## చెలి చిట్కా

లెదర్ బ్యాగు లను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి.



# క్యాల్షియం అందించే ద్రాక్ష..

సీజన్‌తో సంబంధం లేకుండా దొరికే పండ్లలో ద్రాక్ష ఒకటి! పండైనా, ఎండినదైనా ఇది మనకు అందించే పోషకాలెన్నో! శారీరకంగానే కాదు.. మానసికంగానూ ఆరోగ్య ప్రయోజనాలు అందించే దీని గురించి తెలుసుకుందాం..

- 30 దాటాక కొందరు మహిళల్లో ఎముక బలం తగ్గుతుంది. ద్రాక్షను తరచూ తీసుకోండి. దీనిలో క్యాల్షియం పొటాషియం, మెగ్నీసియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉండి, ఎముకలను దృఢంగా చేయడంలో సాయపడతాయి. పాలిఫినాల్ రక్తంలోని చెడుకొవ్వులను కరిగించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.
- ద్రాక్షలోని మెలటోనిన్ ప్రశాంతమైన నిద్రను అందిస్తుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. దీనిలోని పోషకాలు అల్జీమర్స్‌నీ దరి చేరనీయవు.
- యాంటీఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్, ఎండవల్ల జరిగే నష్టం నుంచి కాపాడతాయి. విటమిన్ సి చర్మం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా



తయారయ్యేలా చేయడమే కాదు. రోగనిరోధకతనూ అందిస్తుంది.

- కెలోరీలు తక్కువ, నీటి శాతం ఎక్కువ. అధికమోతాదులో ఉండే ఫైబర్ బరువు తగ్గించటంలో సాయపడుతుంది. లుటిన్ కళ్ల ఆరోగ్యాన్ని సంరక్షిస్తుంది. ❑

# పిల్లలకూ సవాళ్లుంటాయ్ !

నిల్య జీవితంలో సవాళ్లు పెద్దవాళ్లకే కాదు.. పిల్లలకూ ఉంటాయి. వాటిని తల్లిదండ్రులుగా మనం గుర్తించకపోతే వాళ్లు అనేక శారీరక, మానసిక అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది. అవేంటంటే..

హేళనకు గురవుతున్నారా .. పిల్లల్లో కనిపించే భావోద్వేగాలకు.. కొన్నిసార్లు తోటి విద్యార్థుల ప్రవర్తన కూడా కారణమవొవ్వచ్చు. తమ రంగునో, ఎత్తునో.. మరే ఇతర లోపాన్నో ఎత్తి చూపించి హేళన చేస్తుంటే మీ బిడ్డ ఆత్మన్యూనతకు గురవ్వొచ్చు. ఈ ప్రభావం వారు పెద్దయ్యాక కూడా కనిపించొచ్చు. అందుకే ఇంటికొచ్చాక వారిని గమనించాలి. ముభావంగా ఉన్నా, ఏం చేయాలన్నా భయపడుతున్నా.. దగ్గరకు తీసుకుని మాట్లాడండి. కారణం తెలుసుకోండి. సమస్యలేమైనా ఉంటే నేనున్నాననే భరోసా ఇచ్చి పరిష్కరించండి.

**ఎక్కువసేపు చూస్తున్నారా? ...** కొంత సేపేచూస్తా అంటూ చేతికందించుకున్న ఫోనులూ, ట్యాబ్‌లను ఓ పట్టాన వదిలిపెట్టరు చిన్నారులు. వీడియోలు చూస్తూ, గేమ్‌లు ఆడేస్తూ, సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతూ గడిపేస్తుంటారు. వారినలా వదిలేయకండి. ఎందుకంటే ఈ అలవాటు నలుగురిలో కలిసే చొరవనూ, సమాజిక నైపుణ్యాలనూ అలవరుచుకోవడంలో వెనుకబడేలా చేస్తాయి. నిద్రలేమి సమస్యకు కారణమై చురుకుదనాన్ని తగ్గిస్తాయి. దాంతో అన్నింట్లో వెనుకబడి.. చిన్న విషయానికే చిర్రుబుర్రులాడతారు. మరి ఈ అలవాటుని తప్పించాలంటే.. మీరు కాస్త కఠినంగా వ్యవహరించాల్సిందే. మనసు గ్యాడ్జెట్స్ మీదకు మళ్లకుండా వారు వివిధ రకాల అభిరుచుల్ని అలవరుచుకునేలా ప్రోత్సహించండి.

**పోషకాహార లోపం..** పిల్లలు ఒక్కోసారి చిరాకుగా, నీరసంగా ఉండి, చదువుపై దృష్టి నిలపలేరు. దీనికి పోషకాహారలోపం కారణం కావొచ్చు.



సమతులాహారం తీసుకోకపోతే పిల్లలు శారీరకంగా బలహీనపడటమే కాదు కాగ్నిటివ్ నైపుణ్యాలు తగ్గుతాయి. పోషకాహారం అందితే పిల్లల్లో మానసిక సమస్యలూ రావు. జీర్ణ సమస్యలు పొట్టకు సంబంధించిన వ్యాధుల వల్ల కూడా శరీరం పోషకాలను శోషించుకోలేదు. ఇలాంటి సమస్యలుంటే గుర్తించి మంచి ఆహారాన్ని అందించండి.

**చదువుల్లో ఒత్తిడి..** పిల్లలు చదువుల్లో ముందుండాలని కోరుకోని తల్లిదండ్రులు ఉండరు. అంతమాత్రాన పిల్లలపై అదే పనిగా ఒత్తిడి తీసుకురాకూడదు. సరిగా చదువుపై శ్రద్ధ చూపించలేక మరింత వెనుకబడే అవకాశం ఉంది. కాబట్టి వారిలో సహజంగా ఉండే ప్రతిభ ఏంటో తెలుసుకుని ఆ దిశగా ప్రోత్సహించండి.

# థైరాయిడ్‌కు చెక్

**చాలామంది మహిళలను వేధిస్తున్న సమస్యల్లో థైరాయిడ్ ఒకటి. ఈ గ్రంథిలో అపసమృతలు ఇతర అనారోగ్యాలకూ దారితీస్తున్నాయి. అందుకే నివారణోపాయంగా పూర్ణ భుజంగాసనం వేసి చూడండి.**

బోర్లా పడుకుని రెండు కాళ్లూ దగ్గరగా ఉంచాలి. రెండు



చేతులూ ఛాతీ పక్కన ఉంచి అరచేతులను నేలమీద ఆనించాలి. చేతుల మీద బరువు వేస్తూ భుజాలను పైకి లేపాలి. తలను వీలైనంత వెనక్కి వంచాలి. రెండు కాళ్లనూ మడిచి పాదాలు తలను తాకేలా పైకి తీసుకు రావాలి. కాళ్లు వంచ లేకపోతే వచ్చినంత వరకే తీసుకెళ్లండి. మొదట్లో తలకూ, పాదాలకూ మధ్య దూరం ఎక్కువున్నా క్రమంగా తగ్గి అనించగలుగుతారు.

**ప్రయోజనాలు...**

- థైరాయిడ్ సమస్య నుంచి ఉపశమనం కలుగుతుంది. వెన్నెముక బలపడుతుంది. స్పాండిలైటిస్, ఆర్థరైటిస్‌లను తగ్గిస్తుంది.
- . మెడ, ఉదరభాగం, ఊపిరితిత్తులు, భుజాలు, పొత్తికడుపు వద్ద ఒత్తిడి తగిలి ఆ భాగాలు చురుగ్గా పనిచేస్తాయి. కండరాలు ఉత్తేజితమవుతాయి.
- బరువు తగ్గుతుంది. నెలసరి ఇబ్బందులు నుంచి ఉపశమనం పొందవచ్చు. విసుగు, కోపం ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి.
- రక్తసరఫరా సాఫీగా ఉంటుంది. జీర్ణ ప్రక్రియ బాగుంటుంది. గుండె, ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుంది. నడుము, వెన్ను నొప్పులకు స్వస్తి చెప్పొచ్చు.
- ఉబ్బసానికి చికిత్సలాపని చేస్తుంది. ❑

# మలై లడ్డూ



**కావల సిన పదా ర్థాలు :** పనీరు-500 గ్రాములు, మిల్క్ మెయిడ్- 200 గ్రాములు, ఎల్లో ఫుడ్ కలర్-పది చుక్కలు, యాలకుల పొడి-పావు స్పూను.

**తయారుచేసే విధానం :** ముందుగా పనీరును మిక్సీలో తిప్పి ముద్దలా చేయాలి. పాన్‌లో పనీరు, మిల్క్ మెయిడ్‌ను కలిపి సన్నని సెగ మీద ఉడికిం చాలి. మధ్య మధ్య లో గరిటెతో తిప్పుతూ ఉం డాలి. మిశ్రమం అంతా దగ్గరగా వచ్చాక పొయ్యి కట్టేసి యాలకుల పొడి, రంగునూ చేర్చి కలపాలి. దీన్నంతా ఓ ప్లేట్‌లోకి వేయాలి. చల్లారాక లడ్డూ కడితే సరి.❑

# ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.



**మా చిరునామా:**

ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com

# వీటిని కలిపి కాకర తినకండి..



కాకరకాయలను తినడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయి. ఇందులో ఉండే పోషకాలు శరీరంలోని అనారోగ్య సమస్యలకు ఉపశమనం కలిగిస్తాయి. ముఖ్యంగా మధుమేహులకు ఇవి దివ్యౌషధంలాంటివి. అయితే చాలామంది కాకరను తినకూడని వాటితో కలిపి తింటున్నారు. ఇలా తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఏయే ఆహార పదార్థాల్లో కాకరను కలిపి తీసుకోకూడదో తెలుసుకుందాం.

**పాలు....** కాకరకాయతో తయారు చేసిన ఆహార పదార్థాలు తిన్న వెంటనే పాలు తాగకూడదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ఇలా రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి.

**పెరుగుతో....** కాకరకాయలను తిన్న తర్వాత పెరుగన్నం తినడం శరీరానికి హానకరమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్, కాకరలో ఉండే పోషకాలు కలవడం వల్ల చర్మ సమస్యల వచ్చే అవకాశాలు ఉన్నాయి.



**మామిడితో,...** వేసవి కాలంలో అందరూ మామిడిని ఎంతో ఇష్టపడి తింటూ ఉంటారు. అయితే కాకరతో తయారు చేసిన ఆహారాల్లో మామిడిని వినియోగించి తీసుకోవ ం తీవ్ర ఉదర సమస్యలకు దారి తీయవచ్చని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. దీనివల్లవాంతులు, మట, వికార, ఎసిడిటీ వంటి సమస్యలు వస్తాయి. కొందరిలో జీర్ణ సంబంధ సమస్యలు కూడా వచ్చే అవకాశాలున్నాయి.

**ముల్లంగితో...** కాకరకాయ, ముల్లంగిని కలిపి తీసుకోవడం వల్ల కూడా తీవ అనారోగ్య సమస్యల రావచ్చని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. దీని కారణంగా కొంతమందిలో ఎసిడిటీ, కఫం వంటి సమస్యలు వస్తాయి. కాబట్టి వీటిని కలిపి తీసుకోవడం మానుకోవాల్సి ఉంటుంది. ❑



## మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు వితరణ



శృంగవరపుకోట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవరలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నివాసంలో మంగళవారం మాస్టర్స్ అథెటిక్స్ క్రీడాకారులకు ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి, ఎస్.కోట వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ నెల 24,25 తేదీల్లో ప్రకాశం జిల్లాలో జరగబోవు రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలలో విజయనగరం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న 30 మంది క్రీడాకారులకు 25 వేల రూపాయలు విలువ చేసే క్రీడా దుస్తులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా సుధారాజు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమలో పెద్దలు బి.సూర్యనారాయణరాజు, బాడ్మంటన్ చీఫ్ కోచ్ డాక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమ్మెకు లబ్ధిదారుల మద్దతు



రామభద్రాపురం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

డిసెంబర్ 12 నుంచి అంగన్వాడీల సమ్మెకు మీ రామభద్రపురం మండలం ఆరికతోట ప్రజలను మద్దతు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు బలస శ్రీనివాసరావు కోరారు. అంగన్వాడీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగా పిల్లల అభివృద్ధి పథకానికి (ఐసిడిఎస్) తగిన నిధులు కేటాయించనందున మనదేశంలో ఇంకా పోషకాహారం లోపం కొనసాగుతుంది. ఆకలిగొన్న వారి సంఖ్య పెరిగిపోయి మన దేశ స్థానం ప్రపంచంలో దిగజారింది. రకరకాల పథకాల పేర్లతో మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలు నాణ్యమైన సరుకులను సరఫరా చేయడం లేదు. గర్భిణీలు, బాలింతల ముఖాలను ఫోన్లో గుర్తించిన తరువాత పోషకాహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ కారణంగా మహిళలు అంగన్వాడీ ఉద్యోగులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదు. ఈ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుంచి జరిగే సమ్మెకు మద్దతు ఇవ్వాలని రామభద్రపురం మండలం ఆరికతోట లబ్దిదారులకు విజ్ఞప్తి చేశారు. మీ సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తామని బి.హేమ, అరుణ, రాధా, రమణి, ఎం.శ్రావణి, ఎం.చిన్నమ్మ, కె.గౌరి, కె.రాధి, యూనియన్ లీడర్ సత్యవతమ్మ, శాంతి, హంస, వేణి లబ్దిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగాన్ని పరిశీలన



బాడంగి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మండల వ్యవసాయాధికారి కె.శిరిష లక్ష్మీపురం గ్రామంలో పంటకోత ప్రయోగాన్ని పరిశీలించారు. టంకురు అప్పలనాయుడు పొలంలో 5.5 చదరపు మీటర్ల పంట కోత ప్రయోగం నిర వ్హహించగా కార్యక్రమంలో ఎఈఓ పుష్పలత, విఎఎ మురళి కృష్ణ పాల్గొన్నారు.

## అంగన్వాడీల నిరసన

గజపతినగరం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ సమస్యల పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో భాగంగా గజపతినగరంలో ఐసిడిఎస్ ఆఫీస్ వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా చంపావతి బ్రిడ్జి వరకు ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా అంగన్వాడీల జిల్లా గౌరవాధ్యక్షుడు వి.లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెన్షనతో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరాఉ. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సుభాషిని, పి.జ్యోతి, సెక్టారు నాయకులు నాగమణి, సన్యాసమ్మ, రమణమ్మ, నారాయణమ్మ, వాణి, పద్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ సిరిసహస్ర



విజయనగరం అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

బారతదేశంలో అన్ని కులాలు, మతాలు బడుగు బలహీన వర్గాలు ప్రజల అభ్యున్నతిని కోరి స్వేచ్ఛ జీవితాన్ని సమానహక్కులను కలుగుజేస్తూ, అద్భుతమైన రాజ్యాంగాన్ని రూపొందించడంలో రాజ్యాంగ కర్తగా డాక్టర్ అంబేద్కర్ చేసిన కృషి ఎప్పటికీ మరులేనిదని చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థ అధ్యక్షురాలు సిరిసహస్ర అన్నారు. మంగళవారం దర్మపురి ఎస్.సి కాలనీలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. అంబేద్కర్ ఆశయాల అమలు తమ లక్ష్యమని పేర్కొన్నారు. మంచి కార్యక్రమాలకు సహాయం చేసే పెద్ద మనస్సున్న జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తెగా నిరంతరం కృషి చేస్తున్నానని చెప్పారు. ఈ కాలనీవాసులు అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కోసం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు తెలియజేయడంతో చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలుగా తమకి బాధ్యతలు అప్పగించారన్నారు. అంబేద్కర్ ఆశయాలను ఆరాదించే సిరిసహస్ర అతితక్కువ సమయంలో కాలనీలో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నాళ్ళుగా అనుకున్న విగ్రహా ఏర్పాటు కల నేరవేడంతో కాలనీ వాసులు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి మంగళహారతులు ఇచ్చి భజభజంత్రీలతో సిరిసహస్రను తమ కాలనీకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చిన్నశ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, ప్రధాన కార్యదర్శి జాకేర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి : ఎఐటియుసి నాయకత్వం

విజయనగరం అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మున్సిపల్, పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని ఎఐటియుసి నాయకుడు రంగరాజు, కామేష్ ఆరోపించారు. మంగళవారం మున్సిపల్ ప్రజారోగ్య అధికారికి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యల సాధన కోసం కార్మికులంతా ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి సమ్మెకు వెళ్ళాలని నిర్ణయించామని, తెలిపారు. కమిషనర్‌కు సమ్మె నోటీసును అందజేసేందుకు వెళ్ళగా ఆయన లేకపోవడంతో హెల్త్ఆఫీసర్‌కు అందజేశామన్నారు. గత ఆరేళ్ళుగా మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. వారి డిమాండ్లను పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ప్రస్తుత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, అధ్యక్షురాలు రంగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలు, పంచాయతీలో పని చేస్తున్న కార్మికులు, డ్రైవర్లు డిమాండ్ల సాధనకై ఈ నెల 27 నుంచి సమ్మెల్లోకి వెళ్ళడానికి నిర్ణయించామన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఎఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె తప్పదని హెచ్చరించారు. అందుకు బాధ్యత ఈ ప్రభుత్వనిదేనని కార్యదర్శి జలగడుగుల కామేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జలగడుగుల కామేష్ పాల్గొన్నారు.



## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### జనసేననేత గురాన అయ్యలు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తుఫాన్ వల్ల పంటలను నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే వారిని ఆదుకోవాలని జనసేన నేత గురాన అయ్యలు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా రైతులు ఆపదలో ఉంటే ఆదుకుందాం రా అనడం హాస్యస్పదంగా ఉందన్నారు. తుఫాన్ కారణంగా నష్ట పోయిన రైతులకు పంట నష్టపరిహారంతో పాటు, సబ్సిడీ, పురుగు మందులను పంపిణీ చేయాలన్నారు. పంటపొలాల్లో నీరు, వాటితో పాటు రైతుకంట కన్నీరు కారుతున్నాయని కనీసం ఈ ప్రభుత్వానికి చీమకుట్టి నట్లయినా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం మూడువారాలుగా హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే రైతులు తీవ్ర నష్ట పోయారన్నారు. ప్రభుత్వం ఇంతవరకు పంట నష్టాలను తెలుసుకోకపోవడం విడ్డూ రంగా ఉందన్నారు. ఇప్పటికైనా పంట నష్టం అంచనాలు వేయాలన్నారు. తక్షణమే పంటనష్టం పరిహారాన్ని చెల్లించాలన్నారు. తుఫాన్‌తో రైతులు తీవ్రంగా నష్టపోయారని ధాన్యం మద్దతు ధర అదనంగా రూ.500 ఇవ్వాలని అన్నారు. వరిరైతులకు ఎకరాకు 30 వేలు, వాణిజ్య పంటలకు 50వేలు పరిహారం చెల్లించాలన్నారు.

## అరుణాచల స్వామీజీచే ప్రవచనాలు



బొబ్బిలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

బొబ్బిలి పట్టణపరిదిలో కళాభారతి ఆడిటోరియంలో మంగళవారం అరుణా చల రుద్రాక్ష స్వామీజీ వారిచే నిర్వహించబడిన ప్రవచనాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. పూలమాలవేసి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు బొబ్బిలి క్యాతిని చాటి చెప్పే బొబ్బిలి వీణను అందజేసారు. ఈసందర్భంగా గురువుగారు చెప్పినట్లుప్రతీ ఒక్కరు ఆద్యాత్మక చింతన కలిగి ఉండాలని అన్నారు. ఇలాంటి చింతన వలన ప్రజలలో ఆద్యాత్మక చింతన అవర్చుడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు, వారి సోదరులు శంబంగి వేణుగోనపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృషారావు, పట్టణపార్టీఅద్యక్షులు చోడిగంజి రమేష్‌నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలి



విజయనగరం అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ అందించాలని ముఖ్యంగా విద్యాధికారులు దీనికి కృషి చేయాలని పిఐపి అదనపు డైరెక్టర జనరల్ డాక్టర్ దిరాజ్‌కాకడియా కోరారు. 2047 నాటికి మన దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా ఆయన స్పష్టం చేశారు. గంట్యాడ మండలం తాటిపూడి వద్ద వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు సంపూర్ణ అందించి వాటిని ప్రజలకు చేరువ చేయడమే వికసిత్ భారత్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రధానమంత్రి అవాజ్‌యోజన్, కిసాన్ సమ్మాన్ యోజన, పోషన్ అబియాన్, ప్రధాని మాతృవందన యోజన, ఆయుస్మన్ తదితర పథకాలను వివిధ వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తమ గ్రామంలో అర్హులకు వీటిని అందేలా కృషి చేయాలన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ అందించాలన్నారు. పౌరులు తమ హక్కులను గుర్తెరగాలన్నారు. పథకాలపై ప్రత్యేక క్యాలెండర్ రూపొదించడం జరిగిందనాఉ. 2047నాటికి అభివృద్ధి దేశంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.రాజ్‌కుమార్, వైఎస్సార్ సిపి నాయకులు పీరుబండి జైహింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యువగళం కమిటీల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, డిసెంబర్ 12, ప్రభాతవార్త

విశాఖలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ నియోకజవర్గ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర టీడీపీ పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెంనాయుడు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన యువగళం ముగింపు సభ ఏర్పాటుపై కమిటీల సమావేశంలో ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి పాల్గొన్నారు. టీడీపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర మూడు వేల కిలోమీటర్ల పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 20వ తేదీన జిల్లాలోని భోగాపురం మండల పోలిపల్లి గ్రామంలో భూమాత లేఅవుట్ వద్ద నిర్వహించనున్న యువగళం ముగింపు సభను విజయవంతం చేసేందుకు నిర్వహించాల్సిన కార్యక్రమాలపైన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర, విశాఖ టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో ఉన్న మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్వరాజ్య స్థాపనే లక్ష్యం : స్పీకర్ కోలగట్ల



విజయనగరం అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

గ్రామస్వరాజ్యం స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. మంగళవారం చెల్లూరిలోని రైతుభరోసా కేంద్రాన్ని, సచివాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటైన సమావేశంలో డిప్యూటీ స్పీకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తారన్నారు. అందులో భాగంగానే వెల్నస్ కేంద్రాలు, రైతుభరోసా కేంద్రాలు, సచివాలయ భవనాలను ప్రారంభిస్తున్నామన్నారు. 70 లక్షల రూపాయలతో మంగళవారం నూతనంగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిన నేరుగా సంక్షేమ పథకాలను, నిధులను అందిస్తున్నట్లు తెలిపారు. నవరత్నాలు రూపంలో ఇచ్చిన వాగ్దానాలు శతశాతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒకటో తేదీ కల్లా వృద్దాప్య పింఛన్లు అందజేస్తూ వారికి బాసటగా వైసిసి ప్రభుత్వం నిలిచిందన్నారు. రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు అందజేస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో వృదా చేసిందన్నారు. ఈ ప్రభుత్వం అలా చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు, జడ్పీటీసీ కెల్ల శ్రీనివాసరావు, ఎ.ఎం.సి చైర్మన్ శశిబార్గవి, పిఎసిఎస్ అధ్యక్షులు కెల్ల త్రినాధరావు, చెల్లూరు వైఎస్సార్ పార్టీ నాయకులు బి.అప్పలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి : వన్‌టౌన్ సిఐ



విజయనగరం అర్బన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

పట్టణంలోని నాలగెస్సల డిగ్రీకళాశాలలో విద్యార్థులతో వన్‌టౌన్ పోలీసులు మంగళవారం మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికీ విద్యార్థి దశ చాలా కీలకమైందన్నారు. ఎవరైతే ఇంటర్, డిగ్రీ చదివే సమయాల్లో క్రమశిక్షణతో వ్యవహరించి, చదువుపట్ల శ్రద్ధ చూపి, లక్ష్యసాధనకు కృషి చేస్తారో వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. ఈ సమయంలో మన వ్యక్తిగత జీవితాలను మనతో ఉండే స్నేహాలు చాలా ప్రభావాన్ని చూపుతాయన్నారు. అందువల్ల ప్రతీ ఒక్కరూ శ్రద్ధగా చదవాలని, ఉన్నత స్థానాలకు చేరుకుని, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తేవాలన్నారు. ప్రస్తుతం అందరికీ అందుబాటులో ఉన్న సాంకేతికత (ఇంటర్‌నెట్) సద్వినియోగం చేసుకుని మంచిని గ్రహించేందుకు ప్రయత్నించాలని అన్నారు. మహిళల రక్షణకు పోలీస్‌శాఖ ప్రవేశ పెట్టిన దిశ యాప్‌ను తప్పనిసరిగా మొబైల్‌లో అమర్చుకుని అపద సమయంలో యాప్‌ను ఉపయోగించి పోలీసుల సహాయాన్ని పొందాలన్నారు. అదేవిధంగా సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులు హితవు పలికారు. ఈ కార క్రమంలో వన్‌టౌన్ ఎస్.ఐ రామ గణేష్, కళాశాల అధ్యాపకులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బంది ఆందోళనకు జనసేన, టీడీపీ మద్దతు



గరివిడి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ అంగన్వాడీ సిబ్బంది చేపట్టిన ఆందోళనకు జనసేన, టీడీపీ మద్దతు తెలిపింది. చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లి మండల తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో మంగళవారం అంగన్వాడీ సిబ్బంది దర్నా నిర్వహించారు. దర్నాకు చీపురుపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త విసినిగిరి శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి జిల్లా టిడిపి రైతు సంఘం అధ్యక్షుడు పైల బలరాం, సంఘీభావం తెలిపారు. దర్నాలో పాల్గొని నిరసన తెలిపిన శ్రీనివాసరావు, బలరాం ఆందోళన కారులతో గొంతు కలిపి నినదించారు నిరసన కారుల చేసిన ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణం మార్మోగింది. ఆందోళనలో పలువురు దేశీయులు, జనసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు నిరవధిక సమ్మె

కురుపాం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



అంగన్వాడీల హక్కులు సాధించే వరకు నిరవధిక సమ్మెను సాగిస్తామని సిఐటియు జిల్లా నాయకులు వి.ఇందిరా అన్నారు. మంగళవారం నియోజకవర్గం కేంద్రమైన కురుపాం పెట్రోల్‌బంక్ సమీపంలో కురుపాం, జియ్యమ్మవలస మండలాల అంగన్వాడీ వర్కర్లు చేపట్టే నిరవధిక సమ్మె కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ లెక్కు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతామన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతలుగా మారయని రాష్ట్రంలో అంగన్వాడీల అందరికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ అయదు లక్షలు ఇచ్చి వేనంతలో సంగం పెన్షన ఇవ్వాలని మినీ సెంటర్ అండ్ మెయిన్ సెంట్రల్‌గా మార్చి వర్కులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, హెల్పర్లకు ప్రమోషన్ వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని, సరీవసులో ఉండి చనిపోయే క ఉటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి బీమా అందజేయాలని తదితర డిమాండ్లతో సమ్మెకు వెళుతున్నామని అంగన్వాడీల డిమాండ్లన్నీ ప్రభుత్వం హామీల ఇచ్చేంతవరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పి.సరళాకుమారి, జిల్లా కార్యదర్శి జి.సరోజ, రెండు మండలాల అంగన్వాఈలు సెక్టారు లీడర్లు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్ నిర్లక్ష్యం వల్లే అంగన్వాడీ సమ్మె

సాలూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త



అంగన్వాడీల శ్రమకు తగిన ఫలితాన్ని ఇవ్వకుండా ప్రభుత్వం అనేక రకాల యాప్‌లతో ఇబ్బందులకు గురి చేస్తుందని అంగన్వాఈ సమస్యలను పరిష్కరించే వరకు ఈ ఉద్యమం ఆగదని అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు బలగ రాధ అన్నారు. మంగళవారం ఉదయం అగన్వాడీల యూనియన్ పిలుపు మేరకు పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదురుగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్‌వైనాయుడు, బలగరాధ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్కలు, హెల్పర్లు నిరవధిక సమ్మె చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే అంగన్వాడీల హక్కు కోసం సమెమ్మ చేయకపోవడం అదనంగా బారాలు మోపడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ లీడర్స్ నారాయణమ్మ, వరలక్ష్మి, శశికళ, శ్యామల, పార్వతి, గౌరి, విజయ, తిరుపతమ్మ గదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

25 Glorious years

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మక్కువ, డిసెంబర్ 12, ప్రభాతవార్త



కాశీపట్నం రైతుభరోసా కేంద్రంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు, వైఎస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు మంగళవారం ప్రారంభించారు. మండలంలో గల రైతులు అందరి దగ్గర ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంది కనుక రైతులు ఎవరు కూడా దళారీలను నమ్ముకోవద్దన్నారు. నాణ్యత ప్రమాణాలు సరిగా చూసి ట్రక్ షిట్ జనరేరట్ అయిన తరువాత ధాన్యం కేంద్రానికి తీసుకురావాల్సి ఉదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు, తహశీల్దార్ ఆవాల సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలపై నేరాల్లో ఏపి ముందంజ సిగ్గుచేటు

### మహిళల భద్రత, రక్షణలో వైసీపీ ప్రభుత్వం విఫలం

### -టీడీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి విమర్శ

నెల్లిమర్ల, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రధమ స్తానంలో ఉండడం సిగ్గుచేటని, రాష్ట్రంలో వైసిపి పాలనా తీరుకుఇదే నిదర్శనమని టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి విమర్శించారు. నెల్లిమర్లలో మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. మహిళల రక్షణ, భద్రతల పట్ల వైసిపి ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదో తాజాగా విడుదల అయిన ఎన్‌సిఆర్‌బి నివేదిక స్పష్టంచేసిందని ఆమె వివరించారు. అధిక జనాభా కలిగిన మహారాష్ట్రలో కన్నా ఆంధ్రప్రదేశ్‌లో మహిళలపై ఎక్కువ నేరాలు జరుగుతుండడం విచారకరమని ఆమె పేర్కొన్నారు. ఐపిసి 509 సెక్షన్ పరిధిలోనికి వచ్చే కేసుల్లో 35 కేసులు మన రాష్ట్రంలోనే నమోదవుతున్నాయని ఆమె ఆరోపించారు. జాతీయ స్థాయిలో ఈ నేరాల రేటు 1.3 శాతం ఉండగా, ఏపిలో ఏకంగా 11.9 శాతం నమోదవుతున్నాయని ఆమె వివరించారు. మహిళలపై ఆర్థిక సైబర్ నేరాలతోపాటు అత్యాచారాలు, హత్యాచారాలు, అపమరణలు తదితర నేరాల రేటు జాతీయ స్థాయిలో 66 శాతం ఉండగా, ఏపిలో 96.2 శాతంగా ఉందని వనజాక్షి వివరించారు. మానవ అక్రమ రవాణా కేసుల్లో ఎపి దేశంలోనే నాలుగో స్థానంలో ఉందని అన్నారు మహిళలపై నేరాల్లో గత ఏడాదితో పోలిస్తే 2022లో 43 శాతం కేసులు పెరిగాయని ఆమె విమర్శించారు. వ్యభిచారం కోసం మహిళల అక్రమ రవాణా అత్యధికంగా జరుగుతున్న రాష్ట్రాల్లో ఎపి మూడో స్థానంలో ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళల రక్షణకు, భద్రతకు తెలుగుదేశం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇవ్వగా,ప్రస్తుత వైసిపి ప్రభుత్వం ఈ అంశంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆమె ఆరోపించారు. మహిళల జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించి విచారణను వేగవంతంచేసేందుకు ఏర్పాటయిన ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో 36 ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 16 మాత్రమే నడుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. విచారణ కూడా అంతంత మాత్రంగానేఉందని నివేదికల ద్వారా తేటతెల్లం అయినట్లు వివరించారు. తమిళనాడులో సైబర్ నేరాలపై విచారణకు 46 పోలిస్ స్టేషన్‌లు ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 3 పోలిస్ స్టేషన్‌లను మాత్రమే ఏర్పాటు చేశారని ఆమె వివరించారు. మహిళలపై దాడులకు సంబంధించి రాష్ట్రంలో అధికార వైసిపి కి చెందిన ఐదుగురు ఎంఎల్‌ఎలు, ముగ్గురు ఎంపీలపైన కేసులునమోదు అవడం వైసిపి ప్రజాప్రతినిధుల వ్యవహార శైలిని స్పష్టం చేస్తున్నదని వనజాక్షి పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలు పార్టీలకు, వర్గాలకు అతీ తంగా ఈ వాస్తవాలను తెలుసుకుని రానున్న ఎన్నికల్లో వైసిపి పాలనకు తెరదించాలని, లేదంటే మహిళల పరిస్థితి భవిష్యత్తులో మరింత దయనీయంగా మారుతుందని వనజాక్షి మహిళలు పిలుపునిచ్చారు.

## ఇంటర్ యూనివర్శిటీ వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో 8 మందికి పతకాలు

నెల్లిమర్ల, డిసెంబర్ 12, ప్రభాతవార్త




రాజమండ్రి ఆదికవి నన్నయ్య యూని వర్శిటీలో గత మూడు రోజుల పాటు జరిగిన సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్‌యూనివర్శిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన 8 మంది క్రీడాకారులు పతకాలు సాధించారని జిల్లా వెయిట్ లిఫ్టి ంగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు బి.లక్ష్మి, కార్యదర్శి చల్లా రాము, కోచ్ శ్రీనివాస్ వెల్లడించారు. వారు కొండవెలగాడలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. విజేతల వివరాలను వెల్లడించారు. 45 కిలోల విభాగంలో బయిరెడ్డి రాజేశ్వరి, 64 కిలోల విభాగంలో శనపతి పల్లవి, 81 కిలోల విభాగంలో సిహెచ్.లక్ష్మి, 87+ విభాగంలో ఆర్.గాయత్రి బంగారు పతకాలు సాధించారని వారు వెల్లడించారు. అలాగే 71 కిలోల విభాగంలో బి.నాని వెండిపతకం సాధించాడని తెలిపారు. అలాగే 49కిలోల విభాగంలో బి.చంద్రిక, 87 కిలోల విభాగంలో వై.చైతన్యకుమారి, 81 కిలోల విభాగంలో కె.వి.శ్రీరామ్ లకు కాంస్య పతకాలు లభించాయని లక్ష్మి, రాము, శ్రీనివాస్ వివరించారు. పతకాలు సాధించిన వారిని వారు ముగ్గురు అభినందించారు. భవిష్యత్తులో మరింత కృషి చేసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని వారు సూచించారు.

## మహిళా పొదుపు సంఘాలు 'ఎ' గ్రేడ్‌లో ఉండాలి



### డిఆర్‌డిఎ వెలుగు పిడి కళ్యాణ్ చక్రవర్తి

నెల్లిమర్ల, డిసెంబర్ 12, ప్రభాతవార్త

మహిళా పొదుపు సంఘాలన్ని ఎ గ్రేడ్‌లో ఉండేలా విఓఎలు చర్యలు చేపట్టాలని డిఆర్‌డిఎ ,వెలుగు జిల్లా ప్రోజెక్టు డైరెక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి సూచించారు. నెల్లిమర్ల,గుర్ల మండలాలకు చెందిన విఓఎలకు స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశానికి ప్రోజెక్టు డైరెక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. వెలుగు ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన రుణాలను తిరిగి శత శాతం వాపసు సాధించేలా లబ్దిదారులకు అవగాహన కల్పించాలని, ఈ అంశంలో విఓఎలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. 15 రోజుల్లో రుణాల సొమ్ము రికవరీ చేసేలా లక్ష్యం పెట్టుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని ఆదేశించారు. పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలతో జీవనోపాధి పొందాలని, ఆర్థిక పరిపుష్టి సాధించడమే లక్ష్యంగా మహిళలు ముందుకు వెళ్లాలని ఈ విషయాన్ని వెలుగు విఓఎలు, గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, వెలుగు సిబ్బంది తెలుసుకోవాలని కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. ఈ సమావేశంలో ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మతో పాటు ఎపిడి సావిత్రి,డిపిఎం (లైవ్‌లీ హుడ్)ఎం.జయశ్రీ, డిపిఎం (ఫైనాన్స్) జె.లక్ష్మునాయుడు,డిపిఎం (లైవ్ స్టాక్) డి.వి.వి.ఎస్.ఎన్ మూర్తి,ఎజిఎం (స్త్రీ నిధి) ఉమామహేశ్వరరావు,ఎపిఎం (హెచ్‌డి) కె.గీత,ఎపిఎం (ఉన్నతి) సిహెచ్.వెంకటరమణ, ఎపిఎం (ఎస్‌విఇపి) పద్మావతి,ఎపిఎం (ఎస్‌ఎన్) ఎర్నాయుడు, నెల్లిమర్ల ఎపిఎంలు లోపింటి సత్యనారాయణ, గురుమూర్తి, ఎల్‌సిసిసి, రెండు మండలాల వెలుగు సమాఖ్య అధ్యక్షురాళ్ళ,సిసిలు, విఓఎలు హాజరయ్యారు.


**టెండర్ ప్రకటన**

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం కార్యాలయమునకు అవసరమైన ప్రింటింగ్ మరియు స్టేషనరీ ఐటమ్స్ సరఫరా చేయుటకు Shield Tender లు తేది. 13-12-2023 నుండి 16-12-2023 మధ్యాహ్నం 1.00 వరకు స్వీకరించబడును. తేది. 16-12-2023 సాయంత్రం 4గంటలకు హాజరైన టెండర్‌దారుల సమక్షములో Shield Tender లు తెరవబడును. టెండర్‌ను రద్దు పరుచుటకు గాని లేదా Re - Tender ను పిలుచుటకు గాని కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది. వివరాల కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం కార్యాలయము ఆఫీస్ పనివేళలయందు సంప్రదించగలరు

సం/- కార్యదర్శి (పు.ఆ.బా)
వ్యవసాయ మార్కెట్ కమిటీ, కురుపాం

**టెండర్ ప్రకటన**

వ్యవసాయ మార్కెట్ కమిటీ, కొత్తవలస కార్యాలయమునకు అవసరమైన ప్రింటింగ్ మరియు స్టేషనరీ ఐటమ్స్ సరఫరా చేయుటకు Shield Tender లు తేది. 13-12-2023 నుండి 16-12-2023 మధ్యాహ్నం 1.00 వరకు స్వీకరించబడును. తేది. 16-12-2023 సాయంత్రం 4గంటలకు హాజరైన టెండర్‌దారుల సమక్షములో Shield Tender లు తెరవబడును. టెండర్‌ను రద్దు పరుచుటకు గాని లేదా Re - Tender ను పిలుచుటకు గాని కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదని తెలియజేయడమైనది. వివరాల కొరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ, కొత్తవలస కార్యాలయము ఆఫీస్ పనివేళలయందు సంప్రదించగలరు

సం/- కార్యదర్శి (పు.ఆ.బా)
వ్యవసాయ మార్కెట్ కమిటీ, కొత్తవలస

# విరుష్క జోడీ వివాహ వార్షికోత్సవం

టీమిండియా స్టార్ విరాట్‌కోహ్లీ,బాలీవుడ్‌స్టార్ భామ అనుష్కశర్మ వివాహం జరిగి ఆరేళ్ల పూర్తవుతోంది. ఈ తరుణంలో తాజాగా ఈజంట తమ వివాహవార్షికోత్స వాన్ని స్నేహితులు ,బంధుమిత్రులసమక్షంలో జరుపుకున్నారు. దీనికిసంబంధించిన ఫొటోలు, వీడియోలు వైరల్





అవుతున్నాయి. డిసెంబర్ 11న ఈజంట వివాహ వార్షికోత్స వం నేపథ్యంలో వీరికి సోషల్ మీడియా లో శుభాకాంక్షలు తెలియ జేస్తూ పోస్టింగ్‌లు పెడతున్నారు. ఇదిలా ఉంటే బాలీవుడ్ ప్రముఖులతోపాటు, ప్రముఖ క్రీడాకారులు కూడ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈజంట వామిక అనే పాపకు జన్మనిచ్చిన సంగతి విదితమే.

# గ్యారెంటీగా భయపడతారు...

ప్రముఖ హీరో శ్రీరామ్ , ఖుషీ రవిజంటగా నటించిన చిత్రం పిండం.. ఈసినిమాతో సాయి కిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మించారు.. డిసెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈనేపథ్యంలో మంగళవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. శ్రీరామ్ మాట్లాడుతూ, పిండం సినిమా ఏంటి అనేది మీకు డిసెంబర్ 15న తెలుస్తుందన్నారు. ఈసినిమాను థియేటర్‌లో చూడటానికి నేను కూడ ఎంతగానో ఎదురుచూస్తున్నానని అన్నారు. ఈచిత్రంమీకు కచ్చితంగా నచ్చుతుందన్నారు. మీరం



రూ మా సినిమాను చూసి ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. ఖుషి రవి మాట్లా డుతూ, నేను ఎపుడూ మంచినటులు ,మంచి దర్శకులు, మంచి నిర్మాణ సంస్థ ,మంచి సాంకేతిక నిపు ణులతో కలిసి పనిచేయాలని కోరకుంటానని అన్నారు. ఈసినిమాతో ఆకోరిక నెరవేరిందన్నారు. నాపై నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు థాంక్స్ అనిఅన్నారు. దర్శకుడు మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో యదార్ధ సంఘటనను తీసుకుని దానిచుట్టూకల్పితకథ అల్లుకుని తీసిన చిత్రమన్నారు. కార్యక్రమంలో నిర్మాత యశ్వంత్ దగ్గుమాటి ,సంగీత దర్శకుడు కృష్ణసౌరభ్, రచయిత కవి సిద్ధార్ధ, డిఒపిసతీష్ మనోహర్ తదితరులు మాట్లాడార.

# అడివి శేష్, శ్రుతిహాసన్ కాంబినేషన్‌లో..

ఈసీజన్‌లో బిగ్గెస్ట్‌మూవీ అనౌన్స్ మెంట్‌ఇపుడే రావటంతో క్రిస్మస్ ముందుగానే వచ్చింది.. సూపర్‌స్టార్స్ అడివి శేష్, శ్రుతిహాసన్ మెగా పాన్‌ఇండియా యాక్షన్ డ్రామాలో నటించబోతు న్నారని మేకర్స్ మంగళవారం ప్రకటించారు. అడివిశేష్ 2022లో చేసిన మేజర్ సందీప్ ఉన్ని





కృష్ణన్ బయోపిక్ మేజర్ బ్లాక్‌బస్టర్ విజయంతో మంచి ప్రశంసలు అందుకున్నారు. ఇపుడు చేస్తున్న ఇంకా టైటిల్ రివీల్‌చేయని ఈ ప్రాజెక్టు ఆయనకు రెండో స్ట్రయిట్ హిందీ మూవీ కానుంది. ప్రేక్ష కులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈప్రాజెక్టు వివరాలు, క్యారెక్టర్‌పోస్టర్లు, టైటిల్‌తో సహా సినిమా కు సంబంధించిన కీలకమైన విషయాలను రాబోయే రోజుల్లో అందించటానికి మేకర్స్ ప్లాన్‌చేస్తున్నారు. ఈప్రాజెక్టును అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. యునైటెడ్ స్టేట్స్‌లో పుట్టి పెరిగిన షానెల్‌డియో దర్శకత్వం వహిస్తున్నారు.




# గూగుల్‌లో నెంబర్ 1 భామ

ఈఏడాది కూడ గూగుల్‌లో అత్యధికంగా వెతకబడ్డ విషయాలు, నటీనటులు, రాజకీయ నాయకులకు సంబంధించి జాబితాను తాజాగా ప్రకటించారు.. ఇండియన్స్ గూగుల్ ద్వారా కొత్త విషయాలను తెలుసుకునేందుకు ఎంతో ఆసక్తి చూపుతారన్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ హీరో యిన్ కియారా అద్వానా గురించి గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్‌చేశారని సమాచారం. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్‌భామలున్నప్పటికీ ప్రత్యేకించి కియారా ఆద్వానీ గురించే ఎక్కువగా సెర్చ్ చేయటానికి ఇండియన్స్ ఎక్కువగా ఆసక్తిచూపారు.. కియారాకు పెళ్లి అయిన నేపథ్యంలో ఆమె పెళ్లిఫొటోలకోసం ఎక్కువ మంది సెర్చ్‌చేశారు. అందుకే కియారా అద్వానీఈ ఏడాది గూగుల్‌లో ఎక్కువగా సెర్చ్ చేయబడిన హీరోయిన్స్ జాబితాలో నెం1స్థానంలో నిలిచింది .ప్రస్తుతం ఈ భామ రామ్‌చరణ్‌కు జోడీగా 'గేమ్ ఛేంజర్' చిత్రంలో నటిస్తోంది. ఈచిత్రానికి ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా విడుదల కానున్న ఈచిత్రాన్ని దిల్‌రాజు భారీవ్యయంతో నిర్మిస్తు న్నారు.

# అసలు సిసలైన హారర్ మూవీ

**శ్రీరామ్, ఖుషీ రవి జోడీగా నటించిన తాజా చిత్రం పిండం... ఈచిత్రం డిసెంబర్ 15న విడుదల కానుంది.ఈనేపథ్యంలో హీరో శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు.**

**'ఒకరికొకరు' సినిమావచ్చి 20 ఏళ్లు అయినా. ఇప్పటికీ అలాగే ఉన్నారు. ఆరోగ్య రహస్యం ఏంటి?**

ఆహారం విషయంలో శ్రద్ధ తీసుకుంటాను.. ఎక్కువగా ఇంటి భోజనం తింటుంటాను.. బయటకు వెళ్లినా ఎక్కువగాపళ్లు, సాంబారు వంటి ఆహారమే తీసుకుంటాను. అలాగే ఉన్నదాంతో సంతృప్తి చెంది ఆనందంగా ఉంటాను.

**పిండం సినిమా గురించి చెప్పండి?**

హారర్ సినిమాల విషయంలో నాకో భయం ఉంటుంది.. అందేంటంటే పేరుకి హారర్ సినిమా అంటారు.. కానీఅందులో అవసరమైన కామెడీ, రొమాన్స్, సాంగ్స్‌ను ఇరికిస్తుంటారు.. హారర్ జానర్ అంటే హారర్ ఉండాలి..



థియేటర్‌లో మనం చూసేటపుడు ఉలిక్కిపడేలా ఉండాలి... సాయికిరణ్ పిండం కథ చెప్పగానే నచ్చింది.. కొత్త దర్శకుడు అయినప్పటికీ ఆయనకు ఎంతో క్లారిటీ ఉంది.. సాయికిరణ్ తీసిన స్మోక్ అనే షార్ట్‌ఫిల్మ్ చూసి ఆయన ప్రతిభపై నమ్మకం కలిగింది. నిర్మాత యశ్వంత్ కథను నమ్మి సినిమా చేశారు. ఆ తర్వాత సినిమాను చూపించి బిజినెస్ చేసుకోగలిగారు.

**హారర్ సినిమా కదా..ప్రత్యేకమైన హోంవర్క్ చేశారా?**

ఏ సన్నివేశం చేసే ముందైనా మనం ముందుగా దాన్ని ఊహించుకోవాలి అని నమ్ముతాను.. సంభాషణలను బట్టీకొట్టినటించటం నాకు ఇష్టంఉండదు. సన్నివేశాన్ని అర్థం చేసుకుని అపుడు నటిస్తాను. దానివల్ల నటన సహజంగా ఉండి, సన్నివేశం పండుతుంది. నేను దర్శకుల నటుడిని..ఆ సన్నివేశంలో దర్శకుడు ఏంకోరుకుంటున్నారో అది ఇవ్వటానికి ప్రయత్నిస్తాను.

**గతంలోహారర్ సినిమాలు చేశారు..ఈసినిమా ప్రత్యేకత ఏంటి?**

పిండం వైవిధ్యంగా ఉంటుంది. ఇదికొన్ని కుటుంబాల ప్రయాణం. ఇదికేవలం హారర్ మాత్రమే కాదు..ఇదొక ఎమోషనల్ డ్రామా.. ప్రతి పాత్రకి ప్రాధాన్యత ఉంటుంది.

**తదుపరి చిత్రాలు?**

నేను జీవి ప్రకాష్ కలిసి తమిళ్‌లో బ్లాక్ మెయిల్ అనే మూవీ చేస్తున్నాం. అలాగే సంభవం అనే ఇంకో సినిమా చేస్తున్నాను. ప్రస్తుతం ఆరు ప్రాజెక్టులు చేతిలో ఉన్నాయి.

# నా మాట తీసుకోండి ..రాసుకోండి: నందమూరి కళ్యాణ్‌రామ్

టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ నటించిన తాజా పీరియాడిక్ స్పై థ్రిల్లర్ డెవిల్.. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక,నిర్మాతగా రూపొందించారు. ఈచిత్రం డిసెంబర్ 29న వరల్డ్‌వైడ్‌గా విడుదల చేస్తున్నారు. ఈనేపథ్యంలో మంగళవారంట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం నందమూరి కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ, డిఫనెట్‌గా డెవిల్‌మంచి కథ అన్నారు. విజువల్స్ ఎలా ఉంటాయనేదిట్రైలర్‌లో చూశారని, కథను తయారు చేసుకున్న శ్రీకాంత్ ,అద్భుత మైన విజువల్స్ అందించిన సౌందర్‌రాజన్, అలాగే వెంకట్‌మాస్టర్,రామకృష్ణమాస్టర్ అందరూ చాలాబాగాచేశారనిఅన్నారు. ఈసినిమా కోసం కొత్త ప్రపంచాన్ని తయారు చేసిన గాంధీగారికి



థాంక్స్ అన్నారు. ఖర్చుకు వెనుకాడకుండా అభిషేక్ నామా గారు రూపొందించారన్నారు. ఇలా అందరూ వెనుక ఉండి మమ్మల్ని నడిపించారన్నారు. డిసెంబర్ 29న డెవిల్ అందరి ముందుకు వస్తుందనాననరు. బింబిసార 2 వచ్చే ఏడాది ఏప్రిల్‌లేదా మే నుంచిస్టార్ట్ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైటర్ శ్రీకాంత్ విస్సా, సినిమాటోగ్రాఫర్ సౌందర్ రాజన్, సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్, ఎడిటర్ తమ్మిరాజు, చిత్ర దర్శక,నిర్మాత అభిషేక్ నామా, మాళవిక మోహనన్, సంయుక్తా మీనన్ తదితరులు మాట్లాడారు.

# పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో చేగువేరా బయోపిక్

9వ తరగతిలో ప్రపంచ విప్లవానికి ఐకాన్‌గా నిలిచిన చేగువేరా గురించి తెలుసుకున్నాను. అప్పటి నుంచి ఆయన బయోపిక్ తీయాలని కల ఉండేదని రచయిత ,దర్శకుడు బిఆర్ సభావత్‌నాయక్ అన్నారు.20 ఏళ్ల కల ఫలించిందని, ఆయన గౌరవం ఏమాత్రం తగ్గకుండా బయోపిక్ 'చే' సినిమా తీశానని తెలిపారు. సినిమా ప్రచార చిత్రాలను చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరాస్వయంగా విడుదల చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. డిసెంబర్15న థియేటర్లలో చేగువేరా బయోపిక్ 'చే'ను విడుదల చేస్తున్నామని తెలిపారు. క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారం




గా తెరకెక్కిందన్నారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకురాలు రాయపాటి అరుణ, సీనియర్ జర్నలిస్టు ప్రభు, భరద్వాజ్, నటుడు ,ఈసి మెంబర్ మాణిక్, వివారెడ్డి,'ప్రత్యర్థి' మూవీ దర్శకుడు శంకర్ తదితరులు మాట్లాడారు. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బిఆర్ సభావత్ నాయక్ టైటిల్ పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించారు. సూర్య, బాబు,దేవేంద్ర సంయుక్తంగా నిర్మించారు.. లావణ్య సమీరా, పూల సిద్ధేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమామహేశ్వరి నటించారు.. రవి శంకర్ సంగీతం అందించారు. వీరాంజనేయ పిక్చర్స్ ద్వారా 100కుపైగా థియేటర్లలో ఈచిత్రం విడుదలకానుంది.

# 'హను-మాన్' ట్రైలర్ రిలీజ్ డేట్

హను-మాన్ .. ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ..అలాగే ఇది ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ ఫస్ట్ ఇన్స్టాల్‌మెంట్. అన్ని మాధ్యమాల్లో వైరల్‌గా మారిన టీజర్‌తో సినిమాకు నేషనల్ లెవల్ క్రేజ్ వచ్చింది.. మేకర్స్ ఇప్పటివరకు విడుదలచేసిన మూడు పాటలకు మంచి స్పందన వచ్చింది. ఆల్బమ్‌లో డిఫరెంట్‌స్టయిల్ పాటలు ఉన్నాయి. తేజ సజ్జ నటించిన ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీ ట్రైలర్‌కు సంబంధించిన అప్‌డేట్స్‌ను మేకర్స్ అందించారు.. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ కె.నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్రీమతి చైతన్య సమర్పిస్తు న్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గాఅస్రిన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు.. లైన్‌ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్ జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గౌరి హరి, అనుదీప్‌దేవ్, కృష్ణ సౌరభ్ త్రయం సంగీతం అందిం చారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినయ్ రాయ్ విలన్‌గా కన్పించనున్నారు. వరలక్ష్మిశరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం జనవరి 12న తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ, కన్నడ, మలయాళ, ఇంగ్లీషు, స్పానిష్,కొరియన్, చైనీస్, జపనీస్ సహా పలు భారతీయ భాషల్లో పాన్‌వరల్డ్ విడుదల కానుంది.



# 'జోరుగా హుషారుగా' ప్రీరిలీజ్ వేడుక

విరాజ్ అశ్విన్‌హీరోగా నటిస్తున్న చిత్రం జోరుగా హుషారుగా.. పూజిత పొన్నాడ హీరోయిన్.. అను ప్రసాద్ దర్శకుడు..శిఖర అండ్ అక్షర ఆర్ట్స్ ఎల్‌ఎల్‌పిపతాకంపై నిరీష్ తిరువీధుల నిర్మిస్తున్నారు.ఈచిత్రం డిసెంబర్ 15న విడుదల కానుంది.ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిఆ దర్శకుడు మల్లిడి వశిష్టమాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, బెక్కం వేణుగోపాల్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ , విరాజ్, సాయికుమార్, సోహైల్, తిరువీర్, సుడిగాలి సుధీర్, పూజిత పొన్నాడ, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, చిత్రదర్శకుడు అను ప్రసాద్, నిర్మాత నిరీష్ తదితరులు మాట్లాడారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years



## ముఖ్యమంత్రికి ఘనంగా స్వాగతం పలకాలి

### మంత్రి డా.సీదిరి పిలుపు



కాశీబుగ్గ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 14 గురువారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేయడం కొరకు పలాస నియోజకవర్గం వస్తున్న సందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు మంగళవారం మందస, నువ్వలరేవులో సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మనందరం ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలకాలని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గృహసారధులు, బూత్ కన్వీనర్లు, వైసీపీ అభిమానులను ఆహ్వానించడం జరిగింది.

## నారాలోకేష్‌ను కలిసిన ఎంజీఆర్



పాతపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

తెలుగుదశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఉత్తరాంధ్రలో పాయికరావుపేట నియోజకవర్గంలో స్వాగతం పలుకుతూ యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుతో పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయి...

పాతపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త



బాల్య వివాహాలు చేయడం నేరమని, వివాహం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం మండలం లోని మేజర్‌పంచాయతీ పరిధిలో ఉన్న అమరజ్యోతి హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎం.సోమేశ్వరరావు అధ్యక్షత న ఏపీ మోడల్ స్కూల్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్/వైస్ ఛాన్సలర్ ప్రసాదరావు అధ్యక్షతన, విక్టరీ హైస్కూల్ ప్రిన్సిపాల్ శంకర్ అధ్యక్షతన మండలంలోని ఈ మూడు పాఠశాలల్లో బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో బాల్య వివాహాలు నిషేధిత చట్టం 2006 ప్రాప్తికి 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం చేయడం నేరమని ఏప్రిల్ నెలలో ప్రభుత్వం బాల్య వివాహాల నిషేధిత చట్టం కొత్త జీఓను అమలులోకి తెచ్చింది. బాల్య వివాహాల వల్ల బాలల హక్కులు కోల్పోతున్నారని, బాలల స్వేచ్ఛను వారి హక్కులను కాపాడాలని కోరుతూ బాలల హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు ప్రభుత్వమే విధిస్తుందని అన్నారు. ఈ బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు గూర్చి వివరించారు. ఇలాంటి అవగాహ కార్యక్రమాలకు ప్రభుత్వ మరియు ప్రభుత్వయేతర విద్యా సంస్థలు, ఇతర సంస్థల సహకారం అవసరమని అన్నారు. అనంతరం బాలలచే బాల్య వివాహాల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

## బస్సుయాత్ర కారణంగా ట్రాఫిక్‌పై ఆంక్షలు

### ప్రజలు సహకరించాలి : సిఐ ఎం.వినోద్‌బాబు

పాతపట్నం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నియోజకవర్గంలో బుధవారం ప్రభుత్వం నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సుయాత్ర కారణంగా ట్రాఫిక్‌ను వేరే మార్గంలోకి మళ్లించడం జరిగిందని, ప్రధాన రహదారిపై బుధవారం బస్సుయాత్ర ముగిసే వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని పాతపట్నం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.వినోద్ బాబు అన్నారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు. బస్సుయాత్రకి వచ్చే వాహనాలకు మార్కెట్‌యార్డు ఎదురుగా ఇటుకబట్టీ, మహేంద్ర డిగ్రీ కాలేజ్, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల ఖాళీస్థలాల్లో పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. పర్లాకిమిడి నుంచి శ్రీకాకుళం వెళ్లేవారు అంతరాబ కూడలి వద్ద డైవర్షన్ తీసుకుని అక్కడ నుంచి దశరథపురం మీదుగా పాతపట్నం ఆల్ ఆంధ్ర రోడ్డులో గల ఇందిరమ్మ కాలనీ గుండా కొత్త తహశీల్దార్ కార్యాలయం, కోదూరురోడ్డు మీదుగా 326 ఎ (కిమిడి కళింగ రహదారి)ని చేరుకోవాలని సూచించారు. అలాగే మెళియాపుట్టి నుంచి వచ్చేవారు శ్రీకాకుళం నుంచి పర్లాఖిమిడి వెళ్లే వారు కూడా ఇదే రహదారిని ఉపయోగించుకోవాలని కోరారు.

## ఆత్మ విశ్వాసానికి వైకల్యం అడ్డురాదు...

బూర్జ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఆత్మ విశ్వాసం ఉంటే వైకల్యం అడ్డు రాదని అనేక మంది దివ్యాంగులు నిరూపించుకుంటున్నారని మండల విద్యాశాఖాధికారులు శ్యాంసుందర్, జగన్నాథం అన్నారు. మండలంలోని మదనాపురం భవిత కేంద్రం వద్ద అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని దివ్యాంగుల్లో మానసిక వేదనను మర్చిపోయే విధంగా నిర్వహించారు. వారికి ఆటల పోటీలు, ప్రతిభా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల ఉంటే అసాధ్యం కానిది సాధించవచ్చునని అన్నారు. వీరికి అండగా ప్రభుత్వం ఉంటుందని తద్వారా వారి భవిష్యత్తును ముందుకు సాగించుకోవాలని వారు కోరారు. దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఫిజియో థెరపి డాక్టర్ హెచ్ఎం అన్నారు. నలుగురు దివ్యాంగులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఐఈఆడి టీచర్లు సూర్యనారాయణ, ముత్యాలరావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఎమ్మార్సీ సిబ్బంది ఉన్నారు.

## గిరిజన గ్రామాల్లో ఆకస్మిక పర్యటన చేపట్టిన ఐటిడిఏ పిఓ



కొత్తూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త

కొత్తూరు మండలంలోని పొలంగూడ, పెద్దగూడ, కొండూరుముతా గ్రామాలను సీతంపేట ఐటిడిఎ పీఓ కల్పనాకుమారి మంగళవారం ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె పలువురు గ్రామస్తులతో మాట్లాడి వారి ఆరోగ్య ఆదాయ మౌళిక సదుపాయాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వన్‌ధన్ వికాస కేంద్రం ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె గ్రామస్తులకు తెలియజేసినట్లు తెలిసింది. అదే విధంగా గ్రామానికి రోడ్డు త్రాగునీటి సదుపాయం కల్పిస్తామని అన్నారు. దీంతో పాటు గ్రామంలోని సమస్యలను పరిష్కరించుటకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. అనంతరం కొండూరుగూడ జీపీఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలో బోధనపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో జరుగుతున్న బోధన పట్ల ఆమె సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. అదేమాదిరిగా విద్యా ప్రమాణాలు బాగున్నాయని ఆమె కితాబిచ్చారు. కార్యక్రమంలో ఐటిడిఎ పీఓ వెంట సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

## వ్యవసాయరంగంలో ఉపాధి అవకాశాలు



### నైర వ్యవసాయ కళాశాల సందర్శన

ఆముదాలవలస, డిసెంబర్ 12, ప్రభాతవార్త

వృత్తి విద్యను అభ్యసించే విద్యార్థులకు వ్యవసాయ రంగం ప్రత్యక్షంగాను,పరోక్షంగాను అనేక ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డాక్టర్ బి.రాజేంద్రకుమార్ అన్నారు. ఆన్ ది జాబ్ ట్రైనింగ్‌లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల నరసన్నపేట ఒకేషనల్ విద్యార్థులకు ఆగ్రోనమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేంద్ర కుమార్ ప్రత్యేక అవగాహన కల్పించారు. వ్యవసాయ పంటలకు అనుబంధంగా పిచికారీ మందుల పరిశ్రమ, అగ్రికెమ్, మార్కెటింగ్ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వావిలపల్లి నారాయణస్వామి సూచనలతో ఒకేషనల్ విద్యార్థులకు నైర వ్యవసాయ కళాశాలలో ఒకరోజు ఓజేటి కార్యక్రమం నిర్వహించామని అధ్యాపకులు దుగ్గివలస రాంప్రసాద్, కొర్రాయి రవి పేర్కొన్నారు. అనంతరం హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.లక్ష్మీ దుర్గ ఉద్యానవన పంటలు ద్వారా చిన్న కమతాలలో ఎలా లాభాలు ఆర్జించవచ్చో అవగాహన కల్పించారు. సీజన్‌కు అనుగుణంగా ఒక ప్రణాళిక ప్రకారం బంతిపూలు, చామంతి, క్యాబేజీ, మామిడి, జామ పంటలను పండించడం ద్వారా అనూహ్య ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. సూర్యరశ్మిని నియంత్రించేందుకు ప్రత్యేక నిర్మాణాలు చేపట్టి, క్షేత్రస్థాయిలో పరిశోధనలు చేస్తున్నట్లు విద్యార్థులకు వివరించారు. తమకున్న పొలాల్లో అధిక దిగుబడి సాధించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సబ్సిడీలు, వ్యవసాయ ప్రోత్సహకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి సందర్శనకు అనుమతినిచ్చిన నైర కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాస్‌కు విద్యార్థులు, అధ్యాపకులు రాంప్రసాద్, రవి కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్య వివాహాల రహిత భారతదేశం ప్రతి ఒక్కరి బాధ్యత

కొత్తూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త



బాల్య వివాహాల రహిత భారతదేశం ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బ్రెడ్స్ కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ గువ్వాడ జగన్నాథం అన్నారు. మండలంలోని కురిగాం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంకు పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ జగన్నాథం మాట్లాడుతూ 2006లో బాల్య వివాహాల నిషేధిత చట్టం గురించి అవగాహన పరుస్తూ చట్టంలోని పలు అంశాల గురించి వివరించారు. ప్రధానంగా 18 ఏళ్లు నిండని బాలిక అలాగే 21 ఏళ్లు నిండని బాలుడు చట్టపరంగా వివాహానికి అనర్హులని తెలిపారు. అటువంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చర్యలకు గురికాక తప్పదన్నారు. బాల్య వివాహాల వలన జరిగే అనర్థాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. పోక్సో చట్టం 2012 ప్రకారం బాల్యంలో ఉన్న బాలికకు వివాహం జరిపితే దానిని చైల్డ్ సెక్సువల్ అబ్యూస్‌గా పరిగణించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం చిన్నారావు, కురిగాం వైద్య సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన గాలి ఎంత అవసరమో నీరు అంతే అవసరం

### జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి : ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, డిసెంబర్ 12, ప్రభాతవార్త

స్వచ్ఛమైన గాలి ఎంత ముఖ్యమో స్వచ్ఛమైన నీరు అంతే అవసరమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆముదాలవలస మండల పరిధిలోని కొరపాం పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శంకుస్థాపనలు చేశారు. సుమారు కోటి 20లక్షల నిధులతో కొరపాం పంచాయతీ పరిధిలోని సేపెనపేట, బుడితిపేట, సూరపునాయుడుపేట గ్రామాల్లో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. కొరపాం గ్రామంలో 13.50 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గడపగడపకు జలజీవన్ మిషన్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నేల, గాలి, నీరు అనేవి జీవజాతి మనుగడకు అత్యంత ఆవశ్యకమైనవన్నారు. భూమి అంతర్భాగంలో ఉన్న నీటి వనరులను ప్రాధాన్యత క్రమంలో రక్షించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సేపెన కృష్ణారావు, సేపేన జనార్ధనరావు, కలికట్టు మల్లేశ్వరరావు, సేపేన శ్రీరాములు, బుడితి అప్పారావు, తమ్మిన లక్ష్మినారాయణ, సేపేన తిరుపతిరావు, ముదడ్ల శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు మానుకొండ వెంకటరమణ, సోమరాజు జగన్నాథం, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, సోమరాజు తేజ, ఎన్ని రామచంద్రయ్య, మెట్ట ఆనందరావు, నక్క కన్నబాబు, బగ్గు కుమార్, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మా బాధలు గాధలు వినండి... అంగన్వాడీ టీచర్ల ఆవేదన



బూర్జ, డిసెంబర్ 12, ప్రభాతవార్త

అనేక సమస్యలతో సతమతమవుతున్న మా బాధలు గాధలు వినాలని అంగన్వాడీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన బూర్జలో అంగన్వాడీ కార్యకర్తలు అందరూ కలిసి ఎప్పటి నుంచో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం గూర్చి ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ర్యాలీ నిర్వహించారు. అనంతరం అనేక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ సనపల రమణారావుకు అందించారు. కొన్ని దశాబ్దాల కాలం నుంచి పని చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని వారు వాపోయారు. వెట్టి చాకిరి చేస్తూ జీవనం సాగిస్తున్నామని కనీస వేతనం కూడా చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ కరువవుతుందని వారు గగ్గోలు పెట్టారు. కనీస వేతనం రూ.2600లకు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ వర్కర్లకు ప్రమోషన్ వంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సత్యన్నారాయణ, రాజు, బూర్జ, సరుబుజ్జిలి మండలం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంతకీ మా రేషన్ బియ్యం ఎక్కడ?

### రెండు నెలలుగా బియ్యం అందక ఇక్కట్లు -రోడ్డు ఎక్కిన మర్రివీధి ప్రజలు



వీరఘట్టం, డిసెంబర్ 12, ప్రభాతవార్త

రెండు నెలలుగా రేషన్ బియ్యం అందక నానా అగచాట్లు పడుతున్నామని, ఇంతకీ మా బియ్యం ఎక్కడ అంటూ రోడ్డెక్కారు. మండల కేంద్రంలోని 9వ రేషన్ డిపో పరిధి లోని మర్రివీధికి చెందిన మహిళలు, ప్రజలు నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం గాని పప్పు, పంచదార గాని తమకు ఇవ్వకుండా తిప్పుతున్నారంటూ మంగళవారం ఆ వీధి మహిళలు రోడ్డెక్కారు. అంతే కాకుండా ఆ వీధి పెద్ద వీరఘట్టం పట్టణ తెలుగుదేశం నాయకులు బల్ల హరిబాబు వద్ద కూడా వారు తమ గోడును వెల్లబుచ్చారు. తాను పేదల పక్షానే ఉంటానని మీతోనే నేను కూడా ప్రతిఘటిస్తానని వెల్లడించడంతో వారంతా మా బియ్యం మాకు ఇప్పించండి అంటూ రోడ్డు పైనే నినాదాలు చేశారు. ప్రతినెల సవ్యంగా రేషన్ సరుకులు ఇవ్వవల్సి ఉన్నప్పటికీ అదేమీ పట్టించుకోకుండా ముఖం చాటేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డు ఎక్కాల్సి వచ్చిందని మహిళలంతా ముక్తకంఠంతో చెబుతున్నారు. తమకు ప్రభుత్వం అందించే బియ్యం, ఇతర సరుకులు తమకు ఇవ్వకుండా తమకు అన్యాయం చేస్తున్నారని నిరుపేద కుటుంబాలకు చెందిన తామంతా ఈ రేషన్ బియ్యం మీదే ఆధారపడి ఉన్నామని వారు చెబుతున్నారు. అయితే పేదలకు ఇవ్వవల్సిన ఈ రేషన్ బియ్యం ఎందుకు ఇవ్వలేదని ఎక్కడి వెళ్తున్నాయని వారు నిలదీస్తున్నారు. గతంలో కూడా ఇదే విధంగా బియ్యం ఇవ్వకుండా చేయడంతో అప్పట్లో అధికారుల వద్ద విన్నవించడంతో అప్పట్లో తాత్కాలికంగా సద్దుమణిగిందని వారు గుర్తు చేశారు. అలాగే మళ్లీ అదే విధంగా జరగడంతో తాము ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి అంటూ వారంతా లబోదిబోమంటున్నారు. అయితే ఇంత జరుగుతున్నప్పటికీ పర్యవేక్షించాల్సిన పౌరసరఫరాల అధికారులు, రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఇటువంటి తప్పిదాలు జరిగి తమలాంటి నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారంతా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు రేషన్ బియ్యం ఇప్పించడమే కాకుండా, ఇందుకు కారకులైన వారిపై చర్యలు కూడా తీసుకోవాలని వారందరూ కోరుతున్నారు. ఇదే విషయాన్ని తహశీల్దార్ చందక సత్యన్నారాయణకు విలేకర్లు వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందని, సమస్యను పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉద్దానం ప్రాంతానికి మినరల్ వాటర్



### 138 గ్రామాలకు మినరల్ వాటర్ పంపిణీ

కంచిలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

కంచిలి మండలం మకరాంపురం గ్రామం వద్ద జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా వైఎస్సార్ సుజల మంచినీటి పథకంను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభిస్తున్నారు. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ రోగులు అధికంగా ఉండడం చేత ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు కిడ్నీ రోగాల బారిన పడి మరణిస్తున్నారు. ప్రపంచ నలుమూలల నుంచి ఎంతో మంది శాస్త్రవేత్తలు కిడ్నీ వ్యాధి మూలకారణం తెలుసుకునేందుకు ఎన్నో ప్రయోగాలు చేశారు. అయితే కొంత మంది శాస్త్రవేత్తలు ఈ ప్రాంతంలో నీరు ప్రభావంతో కిడ్నీ వ్యాధి బారిన పడుతున్నారని సూచించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా కిడ్నీ వ్యాధి అరికట్టడానికి మంచినీరు పంపిణీ కోసం 800 కోట్లుతో భారీ ప్రాజెక్టు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లా హిరమండలం వద్ద భారీగా బోరులు తవ్వారు. అక్కడ నుంచి ఉద్దానం ప్రాంతానికి నీరు పంపిణీ చేసేందుకు భారీ ట్యాంకులు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మకరాంపురం సంత వద్ద 20లక్షల లీటర్ల మంచినీటి ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. ఏడు మండలాలు సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు, పలాస, మందస 807 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుందని ఉద్దానం ప్రాజెక్ట్ డీఈ అబ్దుల్ రజాక్ తెలిపారు. పెద్దనీలావతి వద్ద లక్ష లీటర్లు, జలంత్రకోట గ్రామం వద్ద 30వేల లీటర్లు, బలియాపుట్టుగ వద్ద 60లీటర్ల సామర్థ్యంతో ట్యాంకులు నిర్మించారు. కంచిలి మండలంలో 138 గ్రామాలకు మంచినీటి సరఫరా పథకం ద్వారా నీరు అందిస్తారని అన్నారు. ఇప్పటికే జల్ జీవన్ మిషన్ ద్వారా 95 గ్రామాలకు నీరు అందిస్తారని అన్నారు. 25 గ్రామాలకు సంబంధించి పనులు పూర్తయ్యాయని 69 గ్రామాలకు పనులు జరుగుతున్నట్లు చెప్పారు. ఈ మంచినీరు పథకం ద్వారా 42 ట్యాంకులు నిర్మితమయ్యాయని తెలిపారు. పూర్తి స్థాయిలో ఈ పథకం ద్వారా నీరు పంపిణీ జరిపేందుకు త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని అన్నారు.

## బాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ



కంచిలి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రంలో చంద్రబాబుతోనే భవిష్యత్తు గ్యారెంటీ అని శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు అన్నారు. మంగళవారం కంచిలి మండలం శ్రీరాంపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికలో మరలా చంద్రబాబు అధికారం చేపట్టి ప్రజలకు సేవలందిస్తారని చెప్పారు.

## బిఎస్‌ఎఫ్ జవాన్ రామారావుకు కన్నీటి వీడ్కోలు

కోటబొమ్మాళి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిఎస్‌ఎఫ్ జవాన్ దుబ్బ రామారావు అనారోగ్య కారణంగా రాజస్థాన్‌లోని ఉదయపూర్ జిబిహెచ్ జనరల్ ఆసుపత్రిలో ఆదివారం మృతి చెందారు. మృతదేహం తన స్వగ్రామం సోమవారం రాత్రికి చేరుకోగా మంగళవారం ఉదయం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. బిఎస్‌ఎఫ్ అధికారులు, జవాన్‌లు, స్థానిక పోలీసులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బిఎస్‌ఎఫ్ సాంప్రదాయం ప్రకారం జవాన్లు అక్కడ కార్యక్రమం నిర్వహించారు. మృతుని స్వగ్రామంతో పాటు పరిసర గ్రామాలైన దంత, మదనాపురం, రామకృష్ణాపురం, సరియాపల్లి తదితర గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు అంతిమ యాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. 36 సంవత్సరాల వయస్సులో ఇలా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ కడసారి యాత్రలో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కొత్తపల్లి ఎంపీటీసీ ప్రతినిధి పంకు రాము, సర్పంచ్ ప్రతినిధి బి.రాము, వివిధ గ్రామాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, ప్రజలు బంధువులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాక ముందు ఇచ్చిన హామీలను అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు పరిష్కరించాలని న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకురాలు డి.సుధ కోరారు. నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న వేతనాల కంటే అధికంగా పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీని రాష్ట్రంలో అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్న మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని, మినీ వర్కర్లకు పదోన్నతులు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే రిటైర్‌మెంట్ బెనిఫిట్‌లు 5లక్షలకు పెంచాలని ఆఖరి వేతనంలో 50శాతం పింఛను ఇవ్వాలని హెల్పర్లుకు పదోన్నతులు, నిబంధనలు రూపొందించాలని ఆమె కోరారు. రాజకీయ జోక్యాలను అరికట్టాలని, ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలని, సర్వీసులో చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, భీమా అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి రిటైర్‌మెంట్ వయస్సు 62కు పెంచాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని తదితర సౌకర్యాలు కల్పించాలని ఆమె ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



గ్రామస్థాయిలో పోస్టల్ మరియు ఆర్థిక సేవలు ప్రభుత్వ పథకాలు అందిస్తున్న జీడిఎస్ ఉద్యోగులకు తక్షణం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ స్థానిక తంతితపాలా కార్యాలయం వద్ద మంగళవారం బిఎంలు, ఎబిఎంలు, డాక్ సేవకులు నిరవధిక సమ్మె చేపట్టారు. దేశ వ్యాప్త జాతీయ, గ్రామీణ ఉద్యోగుల ప్రధాన డిమాండ్ కొరకు ఈ సమ్మె నిర్వహించారు. పని కాలం తక్షణం 8 గంటల వరకు పెంచి సివిల్ సర్వెంట్ హోదాను కల్పించాలని ప్రభుత్వ హోదాలో అన్ని రకాల అలవెన్స్‌లు, గ్రాడ్యుటీ పెంపు, మెడికల్ సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ తపలా వ్యవస్థకు సంపూర్ణ ప్రభుత్వ హోదా కల్పించాలని, ఉద్యోగ సర్వీసులకు అనుగుణంగా జీడిఎస్‌కు తక్షణమే పదోన్నతులు కల్పించాలని వారంతా డిమాండ్ చేశారు.

## సంక్షేమ పథకాలు గురించి వివరించాలి

కోటబొమ్మాళి, డిసెంబర్ 12, ప్రభాతవార్త



వైసీపీ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గురించి, అభివృద్ధి కార్యక్రమాలు గురించి గృహ సారధులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటా వివరించాలని ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు కోరారు. మండలం రేగులపాడు గ్రామంలో మానమ్మకం నువ్వే జగన్, ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే, పల్లెనిద్ర కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా పలు అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఇంటింటికి ఎంత లబ్ధి చేకూరింది అన్న విషయాన్ని వీరంతా వివరించాలన్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న కరపత్రాలు చదివి వారికి వినిపించి కుటుంబం యొక్క ఆమోదం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వెలమ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దుంగ సిమ్మన్న, పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, కోతి చిన్నారావు, ఎంఎల్‌ఓ తారక్, ఎంపీడీఓ కె.ఫణీంద్రకుమార్, ఈఓపిఆర్‌డి బి.రామారావు, ఎంజిఎన్‌ఆర్ ఈజిఎస్ జెఇ జి.హరిప్రసాద్, ఈసీ రాంబాబు, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదాం...

కొత్తూరు, డిసెంబర్ 12, ప్రభాతవార్త



అంగన్వాడీ సమస్యలు పరిష్కారం కోసం అంతా కలిసి ఐక్యంగా పోరాడుదామని యూనియన్ నాయకులు రజనీ, లక్ష్మీ, హేమలత, బోడమ్మలు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తూరు ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన సమ్మె సందర్భంగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు సిర్ల ప్రసాద్ అంగన్వాడీ నాయకులు రజనీ లక్ష్మీ, హేమలత, బోడమ్మలు సంయుక్తంగా మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న తీరును వీరంతా తప్పుబట్టారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక, ఉద్యోగ, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలభిస్తున్నాయని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలను గద్దె దించాల్సిన అవసరం ఉందని అన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్నా ఇంత వరకు వేతనాలు అంగన్వాడీలకు పెంచకపోవడం దుర్మార్గమని అన్నారు. అంగన్వాడీలకు మీరు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. అలాగే మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ గురించి ఇంకా వారు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి ఈ నెల వారు కూడా సమ్మెబాట పెట్టారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన డిమాండ్ చేశారు. ఈ నెల 12వ తేదీ నుంచి జరుగు అంగన్వాడీల సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, ఆయా, మినీ వర్కర్స్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్దకు చేరుకుని అంగన్వాడీ సమ్మెలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వం దిగి వచ్చి పెరిగిన ధరలకు అనుగుణంగా తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచేంత వరకు సమ్మె జరుగుతుందని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు సిర్ల ప్రసాద్, సుదీప్త రోహిణి, లక్ష్మీ మధుబాల, కామేశ్వరి, అనురాధ, శ్రీలక్ష్మి, ధనలక్ష్మి, భవానీ తదితరులు పాల్గొన్నారు.


### పురపరిపాలన శాఖ
### పలాస - కాశీబుగ్గ పురపాలక సంఘం
### టెండరు నోటీసు

రేఖా నం.38/2023/E1 తే 13/12/2023 దీ

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లో DMF, SAC మరియు పురపాలక సంఘ సాధారణ నిధులతో చేపట్టు పనులకు ఇ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

పనుల సంఖ్య: 2 BOQ No's 921 (DMF), 922 (SAC) (1st Call) అంచనా విలువ సుమారు రూ.51.00 లక్షలు

| | | |
|---|---|---|
| Bid Document Down load start Date & Time- | 13.12.2023 | 11.00 AM |
| Bid Document Down load End Date & Time- | 20.12.2023 | 03.00 PM |
| Bid Submission Closing Date & Time- | 20.12.2023 | 03.30 PM |
| Bid Document Open Date & Time- | 20.12.2023 | 04.30 PM |

పనుల సంఖ్య: 2 BOQ No's 923-924 (MGF) (1st Call) అంచనా విలువ సుమారు రూ.2.38 లక్షలు

| | | |
|---|---|---|
| Bid Document Down load start Date & Time- | 13.12.2023 | 11.00 AM |
| Bid Document Down load End Date & Time- | 27.12.2023 | 03.00 PM |
| Bid Submission Closing Date & Time- | 27.12.2023 | 03.30 PM |
| Bid Document Open Date & Time- | 27.12.2023 | 04.30 PM |

మిగతా వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవచ్చును మరియు అంతర్జాలములో https://tender.apeprocurement.gov.in

సం/- నాగేంద్రకుమార్.టి, కమీషనరు,
పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.